# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 90 | ఆదివారం 30-03-2025 | పేజీలు : 12 | వెల-6






# ఆవిర్భావ సంబరం

**జిల్లా అంతటా ఘనంగా టీడీపీ వ్యవస్థాపక దినోత్సవం**
**ఉత్సాహంగా పాల్గొన్న తెలుగు తమ్ముళ్లు**
**ముఖ్య నాయకులు హాజరు**
**జెండా ఆవిష్కరణలు, కేక్ కటింగ్‌లు**
**పలుచోట్ల అన్నదానాలు**
**మహానేత ఎన్టీఆర్‌కు నివాళులు**
**పేదరిక నిర్మూలనే లక్ష్యంగా కూటమి పాలన సాగుతుందన్న నేతలు**

జిల్లావ్యాప్తంగా శనివారం పసుపు జెండాలు రెపరెపలాడాయి. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిరావే దినోత్సవాన్ని ఆపార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఊరూవాడా వేడుకలు జరిగాయి. ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు టీడీపీ ముఖ్యనాయకులు హాజరయ్యారు. కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ జెండా ఆవిష్కరణలు, కేక్ కటింగ్‌లు చేశారు. సభలు, సమావేశాలు నిర్వహించి పార్టీ ఘనకీర్తిని, ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

2లో




## ఉగాది వేళ 'కళో'దయం!









# ఎన్నికల హామీలన్నీ నెరవేరుస్తాం

టీడీపీ స్థాపనకు ముందు రాజకీయాలంటే పెత్తందారీ వ్యవస్థ అన్నట్టు నడిచేవని, అప్పటి వరకూ పాలనకే ప్రభుత్వాలు పరిమితం కాగా, ఎన్టీఆర్ వచ్చాక సంక్షేమానికి శ్రీకారం చుట్టారని ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దేశానికి సంక్షేమ పథకాలను పరిచయం చేసిందేటీడీపీయేనన్నారు. తెలుగు వారు ఉన్నంత వరకూ పార్టీ ఉంటుందని తెలిపారు. టీడీపీ 43 వసంతాలు పూర్తి చేసుకున్న సందరరేగా మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి వ్యవస్థాపకులు ఎన్టీఆర్‌కు చంద్రబాబు ఘన నివాళులు అర్పించారు. అనంతరం జెండా ఎగురవేసి కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. అనం తరం చంద్రబాబు మాట్లాడారు. నాయకులు, కార్యకర్తలూ అందరం పార్టీకి వారసులమేగానీ పెత్తందారులం కాదన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. "ఎవరైనా చరిత్ర రాస్తే టీడీపీ ఆవిరావేనికి ముందు తర్వాత అని రాయాల్సిందే. భావితరాల భవిష్యత్తు గురించి ఆలోచించి వారికి అండగా నిలిచిన పార్టీ ఇది. టీడీపీ వచ్చాకే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, మహిళలకు రాజకీయ అధికారం వచ్చింది.

**సంక్షేమానికి మారుపేరు టీడీపీ**
**రాజకీయ కక్షలకు నేను దూరం**
**తప్పు చేసిన వారి తాట తీస్తా**
**టీడీపీ ప్రాంతీయ పార్టీ కాదు**
**జాతీయభావాలున్న దేశభక్తి పార్టీ**
**పార్టీకి వారసులం.. పెత్తందారులం కాదు**
**కార్యకర్తల త్యాగం గుర్తుపెట్టుకుంటాం**
**రాష్ట్రంలో సంపద పెంపుపై దృష్టి పెట్టాం**
**టీడీపీ 43వ ఆవిరావే దినోత్సవంలో చంద్రబాబు వ్యాఖ్యలు**

2లో




# మినరల్ పేరిట మోసం

**ప్యాకెట్లు.. బాటిళ్లతో సరఫరా**
**పుట్టగొడుగుల్లా ప్లాంట్‌లు**
**ఉమ్మడి జిల్లాలో 3 వేలు పైనే**
**కనీస నిబంధనలూ కరువే**
**ఐఎస్ఐ ప్రమాణాలు గాలికి**
**జనం ఆరోగ్యంతో జలగాటం**
**కన్నెత్తి చూడని అధికారులు**
**మామూళ్ల మత్తు.**

**వాటర్ ప్లాంట్లపై 'నంది పత్రిక' ప్రత్యేక కథనం.**

2లో

నంద్యాల రూరల్, మార్చి 29 పల్లె వెలుగు: మినరల్ వాటరే.. తాగండి పరవాలేదు.. ఇదీ ప్రస్తుతం ఎక్కడికి వెళ్లినా గ్లాసుతో నీళ్లిచ్చి ముందుగా చెప్పే మాట.. చాలామంది ద ృష్టిలో బయట నుంచి కొని టిన్నులతో తెచ్చుకుంది మినరల్ వాటర్ కింద లెక్క.. ఆ నీరు ఎంత వరకూ సురక్షితమంటే కాస్త ఆలోచించాల్సిందే మరి.. ప్లాంట్ నీళ్లు తెచ్చుకున్నంత మాత్రాన సురక్షితం కాదు సుమా..! ఏదో మినరల్ వాటర్ తాగుతున్నామని పైకి చెప్పుకోవడం తప్ప.. బోరు వాటర్ కంటే అధ్వానమే మరి.. ఒకసారి మీరు మంచినీళ్లు తెచ్చుకునే ప్లాంట్‌కు అని అనుమతులు ఉన్నాయో లేదో చూస్కోండి.. లేదంటే మీ ఆరోగ్యం గోవిందా!?మినరల్ వాటర్ అనుకుంటూ లీటరు రూ.20 పెట్టికొంటున్నాం. మినరల్స్ మాట దేవుడెరుగు.. అసలు అవి సురక్షిత తాగునీరేనా? అంటే ఆలో చించాల్సిందే. కలుషిత నీటి వల్ల వివిధ రోగాల బారిన పడే ప్రమాదం ఉన్నా యంత్రాంగం ఉదాశీనంగా వ్యవహరిస్తోంది. దీంతో వాటర్ ప్లాంట్లు పుట్ట గొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. సరైన పర్యవేక్షణ.. నియంత్రణ లేక మామూలు నీటిని నింపేసి నీళ్లలా డబ్బును దోచేస్తున్నారు. ప్యాకెజ్డ్, ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ రంగం వేల కోట్ల రూపాయల వ్యాపారమైపోయింది.

**మనమే పరీక్షించుకోవచ్చు..?**

మనం తాగేనీటిలో మెగ్నీషియం, కాల్షియం, సోడియం, పొటాషియం, ఇనుము, రాగి, జింక్ వంటివి కలిసిపోయి ఉంటాయి. వీటన్నింటినీ కలిపి మొత్తం కలిగి ఉన్న లవణాలు లేదా టోటల్ పుట్టగొడుగుల్లా.. తాగునీరు ఇండియన్ స్టాండర్డ్స్ (ఐఎస్) ప్రమాణాల ప్రకారం ఉండాల్సిందే. కానీ వాటర్ ప్లాంట్ల విషయంలో అది అమలుకావడం లేదు. వాటర్ ప్లాంటు పెట్టాలంటే బోరుకు వాల్టా చట్ట ప్రకారం స్థానిక సంస్థలు తదితర అనుమతు లు ఉండాలి. నీరు శుద్ధి చేసిన తర్వాత ప్యాకె ట్లు, బాటిళ్లలో ప్యాక్ చేసి విక్రయించాలంటే కచ్చితంగా ఐఎస్ఐ ఉండాలి. ప్రభుత్వ అధికా రులు వచ్చి ల్యాబ్‌తో సహా ఉన్నాయా లేదా అనే ది పూర్తిగా తనిఖీలు చేస్తారు. నమూనాలను మైక్రో బయాలజీ ల్యాబ్‌లకు పంపించి పరిశీలి స్తారు. ఇది తీసుకున్న తర్వాత ఫుడ్ సేఫ్టీ అధి కారులు ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) సర్టిఫికెట్ ఇస్తారు. ఇవి ఉంటేగానీ ప్యాక్ చేసి

# ఆవిర్భావ సంబరం

తెలుగుదేశం పార్టీ ఆవిరావే వేడుకలు జిల్లావ్యాప్తంగా ఘనంగా జరిగాయి. నాలుగు దశాబ్దాలకుపైగా ఉమ్మడి రాష్ట్రంలో, విభజిత రాష్ట్రంతోపాటు జాతీయ రాజకీయాలలో తెలుగుదేశం పార్టీ పాత్రను ఈ సందరరేగా ఆయా ప్రాంతాల్లో జరిగిన సభలు, సమావేశాల్లో పార్టీ నేతలు శ్లాఘించారు. అలాగే రాష్ట్రంలో.. ప్రత్యేకించి జిల్లాలో ప్రజల సంక్షే మం, అభివ ృద్ధికి టీడీపీ ప్రభుత్వ కాలంలో జరిగిన కార్యక్రమాలను వివరిం చారు. సాగు, తాగునీటి రంగాలతోపాటు విద్య, వైద్యం, గ్రామీణ ప్రాంతాలలో మౌలిక రంగాలలో ప్రగతి టీడీపీ కాలంలోనే జరిగిందని గుర్తుచేశారు. పేదరిక నిర్మూలనే అంతిమ లక్ష్యంగా రాష్ట్రంలో టీడీపీ చేపడుతున్న ప్రణాళికాబద్ధ కార్యక్రమాలను వివరించారు. అవినీతి, అక్రమాలకు, దౌర్జన్యాలకు నిలయంగా గత వైసీపీ పాలన సాగిందన్నారు. దాని నుంచి విముక్తి కల్పించేందుకు ప్రజల పక్షాన టీడీపీ నిలిచి విజయం సాధించిందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో వైసీపీ వంటి పార్టీకి, జగన్‌లాంటి నాయకులకు స్థానం లేకుండా చేయాలని నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు.

**వేడుకల్లో పాల్గొన్న మంత్రి** జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో జరిగిన టీడీపీ ఆవిరావే దినోత్సవ కార్యక్ర మాల్లో మంత్రి నుంచి సాధారణ కార్యకర్త వరకూ ఉత్సాహంగా పాల్గొన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డీవీస్‌బీవీ స్వామి తన స్వగ్రామమైన తూర్పునాయుడుపాలెంలో జెండా ఆవిష్కరణతోపాటు ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాలలు వేశారు. అనంతరం నియోజకవర్గంలోని మండల కేంద్రాలైన పొన్నలూరు, మర్రిపూడిలో ఏర్పాటు చేసిన జరిగిన పాల్గొన్నారు. అదే నియోజకవర్గానికి చెందిన మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ తొలుత మంత్రి స్వామితోపాటు స్వగ్రామమైన తూర్పునాయుడుపాలెంలో కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం కొండపి, సింగరాయకొండ, టంగుటూరులో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు.

**ఒంగోలులో ఎంపీ మాగుంట** ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి ఒంగోలులో టీడీపీ ఆవిరావే వేడుకల్లో పాల్గొన్నారు. ఆయన తొలుత భాగ్యనగర్ మూడో లైనులోని టీడీపీ పార్లమెంట్ పార్టీ కార్యాలయంలో పార్లమెంట్ అధ్యక్షుడు, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీతో కలిసి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం గుంటూరు రోడ్డులోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేశారు. టీడీపీ నగర అధ్యక్షుడు కొఠారి నాగేశ్వరరావు, మునిసిపల్ మాజీ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు ఇతర ముఖ్యనేతలు పాల్గొన్నారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ మద్దిపాడులో జరిగిన కార్యక్రమంలో టీడీపీ జెండాను ఆవిష్కరించారు. అంతకు ముందు ఒంగోలు కార్పొరేషన్ పరిధిలో ఉన్న 39వ డివిజన్‌లో జెండా ఆవిష్కరణతోపాటు టీడీపీ మహిళా నాయకురాలు ఆరికట్ల సుమతి ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు.

**ఎమ్మెల్యేలు, ముఖ్యనేతల హాజరు** కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆ నియోజకవర్గంలోని వెలిగండ్ల, సీఎస్‌పురం, పీసీపల్లిల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొనగా గిద్దలూరు ఎమ్మెల్యే ఎం.అశోక్‌రెడ్డి పట్టణంలోని అన్న క్యాంటీన్ వద్ద టీడీపీ జెండాను ఆవిష్కరించారు. దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, పార్టీ నేత లలిత్‌సాగర్‌లు దర్శి, ముండ్లమూరు, దొనకొండలలో ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొన్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గుడూరి ఎరిక్షన్‌బాబు వైపాలెంలో జెండాను ఆవిష్కరించి ఎన్టీఆర్‌కు నివాళులర్పించారు. అలాగే జడ్పీ మాజీ వైస్‌చైర్మన్ డాక్టర్ మన్నె రవీంద్ర వైపాలెంలో ఎన్టీఆర్‌కు నివాళు లర్పించారు. మార్కాపురం పట్టణంలోని దోర్నాల బస్టాండు సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ ముఖ్య నాయకులు పూలమాలలు వేసి పార్టీ ఆవిరావే వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే పలు ఇతర మండల కేంద్రాలు, పట్టణాలతోపాటు అనేక గ్రామాల్లో తెలుగు తమ్ముళ్లు ఉత్సాహంగా పార్టీ ఆవిరావే వేడుకలు నిర్వహించారు.

## సుజలం సురక్షితంమెనా...!!!

### మినరల్ పేరిట మోసం

అమ్మడానికి వీల్లేదు. ఐఎస్‌ఐ లైసెన్స్‌కి ఏడాదికి రూ.1.25 లక్ష లు చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుతం చాలా మంది వాటర్ ప్లాంట్ల యజమానులు నిబంధన లకు నీళ్లొదిలేశారు. లూజ్ వాటర్ పేరుతో ప్లా స్టిక్ వాటర్ బాటిళ్లు, నాసిరకం వాటర్ ప్యా కెట్లలో నీటిని నింపి విక్రయిస్తున్నారు. నిబంధ నల ప్రకారం లూజ్ వాటర్‌కి ఐఎస్‌ఐ10500 ప్రకారం నాణ్యతా ప్రమాణాలు ఉండాలి. వాటర్ ప్యాకెట్లు, బాటిళ్లప్లాస్టిక్‌లో నాణ్యతా ప్రమాణా లూ పాటించడం లేదు. చాలా ప్యాకెట్లలో నీరు ప్లాస్టిక్ వాసన వస్తుంటుంది. ఐఎస్‌ఐ కలిగిన బ్రాండెడ్ కంపెనీల లీటరు వాటరు బాటిల్ రూ.12-14 ఉంటే, నాసిరకం రూ.7-8కే దొరుకు తుంది. లాభం ఎక్కువగా వస్తుందనే కక్కుర్తితో నాసిరకం నీటినే అధికశాతం అమ్మకాలు సా గిస్తున్నారు..అసలు ఎన్ని వాటర్ ప్లాంట్లు ఎక్కడెక్కడ ఉన్నాయనే లెక్క యంత్రాంగం వద్ద లేకపోవడం గమనార్హం. డిసాల్వ్డు సాలిడ్స్ (టీడీఎస్) అంటా రు. టీడీఎస్‌తోపాటు పీహెచ్ స్థాయిలను బట్టి ఆ నీళ్లు మనం తాగొచ్చా లేదా అనేది నిర్ధారి స్తారు. టీడీఎస్ ఎక్కువగా ఉన్నా, పీహెచ్ స్థాయి 6 కంటే తక్కువగా 8.5 కంటే ఎక్కువగా ఉంటే రోగాల బారిన పడడం ఖాయం. టీడీఎస్, పీహెచ్ మీటర్లు బయట మార్కెట్లో దొరుకుతా యి. వాటితో మనం తాగేనీరు పరీక్షించవచ్చు.

**తాగునీటి ప్రమాణాలివే..** తాగునీరు కచ్చితంగా ఐఎస్‌ఐ ప్రమాణాలకు లోబడి ఉండాల్సిందే.ప్యాకెజ్డ్ తాగునీరు ఐఎస్‌ఐ 14543 ప్రమాణాలు పాటించాలి. టీడీఎస్ సున్నా నుంచి 500 వరకూ ఉండాలి. మినరల్ వాటర్ ఐఎస్‌ఐ 13428 ప్రమాణాలతో టీడీఎస్ 150- 500 ఉండాలి. నాచురల్ డ్రింకింగ్ వాటర్ ఐఎస్‌ఐ10500 ప్రమాణాలు కలిగి టీడీఎస్ 0-2 వేలు వరకూ ఉండొచ్చు. ఏదైనా పీహెచ్ మా త్రం 6 కంటే తక్కువ 8.5 కంటే ఎక్కువ ఉండ రాదు. టీడీఎస్ అనేది ప్రాంతాలను బట్టి మా రుతుంటుంది. గోదావరి నీటిలో 150 ఉంటే, కృషా? నీటిలో 350 వరకూ ఉంటుంది. వర్షం నీటిలో అసలు టీడీఎస్ ఉండదు. ఆమ్ల గుణం ఉంటుంది. బోరు నీటిలో టీడీఎస్ 10 నుంచి 15 వేల వరకూ ఉంటుంది. రివర్స్ ఓస్మాసిస్ ప్రక్రి య అనేది టీడీఎస్ తగ్గించడానికి చేస్తారు. దీని వల్ల 50్న నీరు వ ృథా కావడంతోపాటు అవ సరమైన లవణాలు పోతాయి. దాంతో లవ ణాలు కలిపి మినరల్ వాటర్‌గా అమ్ముతారు. అల్ట్రా వయోలెట్, అల్ట్రా ఫిల్టరేషన్ ప్రక్రియ ద్వారా బ్యాక్టీరియా మాత్రమే నశిస్తుంది.

**నీళ్లు తాగితే.. రోగాలే?**

నిర్ధారిత ప్రమాణాల ప్రకారం లేని నీటిని తాగితే రోగాల బారిన పడక తప్పదు. తాగు నీటిలో బ్యాక్టీరియా, వైరస్‌లు ఉండకూడదు. పీహెచ్ 6 కంటే తక్కువ 8.5 కంటే ఎక్కువ ఉండొద్దు. టీడీఎస్ కూడా అత్యధికంగా 2 వేలకు మించరాదు. అలా లేకపోతే అల్సర్లు, ఎసిడిటీ, అజీర్తి, ఉదర సంబంధిత వ్యాధులు, గ్యాస్ట్రిక్, మోకాళ్ల నొప్పులు వంటివి వస్తాయి.

**కేసులు.. జరిమానాలు** మిస్ బ్రాండింగ్ అంటే లేబుల్‌పై ప్రచురించిన ప్రకారం ఉండకపోతే రూ.3 లక్షల వరకూ జరిమానా విధిస్తారు. పీహెచ్ విలువ నిర్ధారించిన దానికంటే తక్కువగా ఉంటే రూ. 5 లక్షల వరకూ జరిమానా వేస్తారు. అన్‌సేఫ్.. అంటే ప్రజల ఆరోగ్యానికి హానికరం అని తేలితే కోర్టులో కేసు వేస్తారు. విచారణలో నేరం రుజువైతే రూ.5 లక్షల వరకూ జరిమానా లేదా 6 నెలల జైలు లేదా రెండూ విధించే అవకాశం ఉంది.

# ఎన్నికల హామీలన్నీ నెరవేరుస్తాం

వెనుకబడిన వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా మరింత పైకి తేవడమే నా లక్ష్యం. మొన్నటి ఎన్నికల్లో అన్ని వర్గాలు, అన్ని కులాలను రాజ్యాధికారంలో బాగస్వాములను చేస్తూ సీట్లు ఇచ్చాం. ఎస్సీ వర్గీకరణపై మాట నిలబెట్టుకున్నాం" అని చంద్రబాబు తెలిపారు. ఇంకా ఆయన ఏమన్నారంటే..

**జాతీయస్థాయిలో మనదే కీలక పాత్ర** "టీడీపీ ప్రాంతీయ పార్టీ మాత్రమే కాదు, జాతీయభావాలు ఉండే దేశభక్తి కలిగిన పార్టీ. నేషనల్ ఫ్రంట్ ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వ్యక్తి ఎన్టీఆర్. మనం యునైటెడ్ ఫ్రంట్ ఏర్పాటు చేశాం. ఎన్టీయే 1, ఎన్డీయే 2, అలాగే ప్రస్తుతం కేంద్రంలో టీడీపీదే కీలకపాత్ర. దేశంలో మరే పార్టీకీ దక్కని విధంగా పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్షంగా పనిచేశాం. టీడీపీ ముందుచూపుతోనే సంపద సృష్టి సాధ్యమైంది. ఆనాడు టీడీపీ ప్రారంభించిన పనుల వల్ల దేశంలోనే ఎక్కువ తలసరి ఆదాయం వచ్చే రాష్ట్రంగా ఈనాడు తెలంగాణ నిలిచింది."

**ఏపీ పునర్నిర్మాణం కోసమే కూటమి ఏర్పాటు** "దగాపడిన రాష్ట్రాన్ని నిలబెట్టి, ఏపీని పునర్నిర్మించాలని టీడీపీ, బీజేపీ, జనసేన కలిశాయి. మనపై ప్రజలు, పార్టీ కార్యకర్తలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అప్పులు చేసి సంక్షేమం ఇస్తే కొన్నాళ్లకు ఆగిపోతాయి. అందుకే సంపద పెంపుపై దృష్టి పెట్టాం. ఓవైపు సంక్షేమం, అభివ ృద్ధి చేస్తూనే రాష్ట్రానికి పెట్టుబడులు తెస్తున్నాం. గత పాలకులు రూ.9.94 లక్షల కోట్ల అప్పులు మిగిల్చారు. అభివ ృద్ధి ఆగిపోయే పరిస్థితి వచ్చింది. రాష్ట్రాన్ని అభివ ృద్ధి చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. రూ.200 పింఛన్‌ను రూ.2వేలకు పెంచాం. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో ఏడాదికి రూ.250 చొప్పున రూ.1000 పెంచడానికి ఐదేళ్లు సమయం తీసుకుంది. మనం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.3వేలు నుంచి రూ.నాలుగు వేలు చేశాం. దివ్యాంగుల పింఛను రూ.ఆరువేలకు పెంచాం. పింఛన్లకు ఏడాదికి రూ.33 వేల కోట్లు వెచ్చిస్తున్నాం. అన్నా క్యాంటీన్లు పెట్టాం. దీపం-2 కింద ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం.

ఏప్రిల్, మే నెలలో అన్నదాత సుఖీభవ, తల్లికి వందం అందిస్తాం. మత్స్యకారులకు రూ.20వేలు ఆర్థికసాయం చేస్తాం. గత ఐదేళ్లలో నిలిపేసిన అమరావతి, పోలవరం పనులు తిరిగి ప్రారంభిస్తాం. పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయి. ఎంతో మంది రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నారు." అని చంద్రబాబు తెలిపారు.

**కార్యకర్త ఫస్ట్.. ఆ తర్వాతే నాయకుడు** "తెలుగుదేశం కార్యకర్తలు నాకు ప్రాణసమానం. ఇన్నేళ్ల ప్రయాణంలో కార్యకర్తల అండదండలతోనే ఎన్నో సవాళ్లు అధిగమించాం. పార్టీయే ప్రాణంగా బతికే పసుపు సైనికులందరికీ మనసూర్తిగా పాదాభివందనం చేస్తున్నాను. కార్యకర్తల బాధలు చూసి నిద్రపోని రోజులు ఉన్నాయి. కార్యకర్తల త్యాగాలు చూశా ను. 'టీడీపీని వీడితే నీ ప్రాణాలు తీయకుండా వదిలేస్తా'మన్నా టీడీపీ జెండా వదలనంటూ ప్రాణాలు పోగొట్టుకున్న చంద్రయ్యలను చూశాను.గత పాలకులు విష సంస్క ృతి తెచ్చారు. కానీ రాజకీయ కక్షలకు టీడీపీ దూరం. అదే సమయంలో మంచికి మం చి.. చెడుకు చెడు. ఎవరైనా చెడు చేసి తప్పించుకోవాలంటే తాట తీస్తాను. కార్యకర్తలు హుషారుగా ఉంటే టీడీపీకి ఓటమి లేదు. వారిలో జోష్ తగ్గితే విపక్షాలకు కొమ్ములు వస్తాయి. కార్యకర్త ఫస్ట్.. ఆ తర్వాతే నాయకుడు. నాయకులు వస్తుంటారు... పోతుంటారు. కానీ కార్యకర్తలు శాశ్వతంగా ఉంటారు. 83 రోజుల్లో కోటి సభ్యత్వాలు చేసిన ఏకైక పార్టీ టీడీపీ.' "టీడీపీని లేకుండా చేస్తామని విర్రవీగినవారు కాలగరరేలో కలిసిపోయారు. పార్టీని స్థాపించిన ముహూర్త బలం, సంకల్పం చాలా గొప్పవి. తెలుగుదేశం ఓ స్వర?యుగం అని చరిత్రలో చెప్పుకొనే రోజులు వస్తాయి. 43 ఏళ్లుగా పార్టీకి ఎన్నో సంక్షోభాలు ఎదురయ్యాయి. ప్రతి సంక్షోభాన్నీ అవకాశంగా మలుచుకున్నాం."

# మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు



### మహిళా సంఘాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది
### మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం
### మంత్రి ధనసరి అనసూయ సీతక్క

ములుగు జిల్లా బ్యూరో: ,మార్చి 29( పల్లె వెలుగు: రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం లో భాగంగా మహిళా సంఘాలకు ప్రోత్సాహకాలు అందిస్తూ అండగా నిలబడుతుందనీ రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ఏటూరునాగరం ఐటీడీఏ కార్యాలయ ఆవరణం లో ఇందిర మహిళల శక్తి క్యాంటీన్ ను రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా, ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో కలసి ప్రారంభించారు. ఈ సందరరేగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి క్యాంట్లను మహిళా సంఘాల వారు ఏర్పాటు చేయడం కోసం రుణాలు మంజూరు చేసి ప్రారంభించడం జరిగిందని, ప్రతి ఒక్క మహిళ వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోవాలని మన ప్రాంతంలో ఎలాంటి బిజినెస్ పెడితే అందరికీ ఉపయోగపడుతుందో అలాంటి



వాటిని ఎంచుకోవాలని సూచించారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలననే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతున్నదని, ప్రభుత్వ కల్పిస్తున్న అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, తహసిల్దార్, ఎం పి డి ఓ, ఐటి డి ఏ అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం

అమరాపురం పల్లె వెలుగు మండల కేంద్రమైన ఎన్టీఆర్ కూడలి నందు అలానే ఆలదపల్లి లో నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మంజు తారక్ శనివారం శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు మండల కన్వీనర్ గణేష్ మరియు టిడిపి నాయకుల ఆధ్వర్యంలో 43 వసంతాలు పూర్తి చేసుకున్న టిడిపి పార్టీ ఆవిరావే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ 1982 సంవత్సరం మార్చి 29న టిడిపి పార్టీ స్థాపించి 43 సంవత్సరాలు, తెలుగు వారి ఆత్మ గౌరవానికి ప్రత్యేకంగా నిలిచిన రోజు అన్నారు. పేదలు, బడుగులు బలహీన వర్గాల, సంక్షేమానికి ఎన్నో అమూల్యమైన సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించి పేదల దశమార్చిన అరుదైన పాలకుడు నాయకుడు నందమూరి తారకరామారావు అన్నారు. నేడు అన్ని రాజకీయ పార్టీలు ఆయన అమలు చేసిన పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కే నరసింహమూర్తి, కే నరసింహమూర్తి కుమారుడు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు శివకుమార్, వ్యాపారవేత్త, తెదేపా సీనియర్ నాయకుడు మారుతి ప్రసాద్, మాజీ ఎంపీపీ క ృష?మూర్తి, మాజీ కన్వీనర్ శివ రుద్రప్ప, మాజీ సర్పంచ్ మంజునాథ్ గౌడ్, నిరంజన్, జయ కుమార్, తదితరులు పాల్గొన్నారు. అలానే ఆలదపల్లి గ్రామం నుంచి జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, మాజీ సర్పంచ్ చంద్రప్ప, మాజీ సర్పంచ్ పాండురంగప్ప, పంచాయతీ కన్వీనర్ హెంజీరప్ప, బూత్ కన్వీనర్ సురేష్, డీలర్ దేవరాజు, డీలర్ తిప్పేస్వామి, రామక ృష?, లెజెండ్ నాగరాజు, టిడిపి బెంగళూరు యూత్ టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.





# సి ఎస్ ఆర్ నిధులతో గ్రామాల అభివృద్ధి

## కార్పొరేట్ సంస్థల చొరవ ప్రశంసనీయం
## మంత్రి ధనసరి అనసూయ సీతక్క.





ములుగు జిల్లా బ్యూరో: మార్చి29( పల్లె వెలుగు ): పట్టణ ప్రాంతాలలోని కార్పొరేట్ సంస్థల యజమానులు తమ సి ఎస్ ఆర్ నిధులతో గ్రామీణ ప్రాంతాలను అభివ ృద్ధి చేయడానికి ముందుకు రావడం శుభ పరిణామమని, ఆయా కంపెనీల అధికారులు మొదటి అడుగు వేశారని రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ములుగు మండలం లోని జగ్గన్నపేట గ్రామంలో నిర్మాణ్ ఆర్గనైజేషన్, ఓపెన్ టెక్స్ట్ కార్పొరేట్ సంస్థ వారి నిధుల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావులతో కలిసి ప్రారంభించారు. ఈ సందరరేగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థల అధికారులు మారుమూల గిరిజన గ్రామాలను దత్తత తీసుకోవడం హర్షించదగ్గ విషయమని, జిల్లాలోని ఏడు గ్రామాలను నాలుగు నెలల క్రితం దత్తత తీసుకొని గ్రామ సభలలో ప్రజలు నిర?యించిన పనులను పూర్తి చేయడం చెప్పుకోదగ్గ విషయమై అన్నారు. జగ్గన్నపేట గ్రామంలో విద్యార్థినీ విద్యార్థులకు మరుగుదొడ్లు నిర్మించడంతో పాటు ఆట వస్తువులను అందజేశారని, సోలార్ లైట్లు ఏర్పాటు చేయడం ఆర్ ఓ ఆర్ ద్వారా మంచినీటిని అందించనున్నారని అన్నారు. ఇదే తరహాలో ఎల్బీనగర్ గ్రామ ప్రజలు కోరిక మేరకు ఆటో, సైకిళ్లు గేదెలను అందించారని వివరించారు. కార్పొరేట్ సంస్థల యజమానులు గ్రామీణ ప్రాంతాలను మరో మూడు సంవత్సరాలు దత్తత తీసుకున్న పక్షంలో గ్రామీణ ప్రాంతాలు పట్టణ ప్రాంతాలుగా మారిపోయే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. సి ఎస్ ఆర్ నిధులు గ్రామీణ ప్రాంతాల అభివ ృద్ధికి ఎంతగానో దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. జగ్గన్నపేట గ్రామం ఆశ్రమ పాఠశాలలో 6 కొత్త టాయిలెట్ల నిర్మాణం, వంటగది కోసం కొత్త పైకప్పు, ప్రిన్సిపాల్/ అడ్మినిస్ట్రేషన్ రూమ్ ఫ్లోరింగ్, 10 మంది మల్లయోధుల కోసం రెజ్లింగ్ పరికరాలు %ಡ% న్యూట్రిషన్ కిట్‌లు, సౌర కాంతి వ్యవస్థ, పైప్‌లైన్ తో కూడిన బోర్‌వెల్, పులిగుండంలో కొత్త ఆర్ వో యూనిట్ ఇన్‌స్టాలేషన్, పాఠశాల భవనం మరమ్మత్తు,

టాయిలెట్ మరమ్మత్తు,

చిన్న గుంటూరు పల్లిలో

ఆర్వో యూనిట్ మరమ్మత్తు,ఎల్ బి నగర్లో

జీవనోపాధి కిట్లు - పాల డబ్బాలతో 10 గేదెలు, 2 ఆటోలు, 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు 10 సైకిళ్లు, 80 మంది మహిళలకు పోషకాహార కిట్లు, పైప్‌లైన్‌తో కూడిన బోర్‌వెల్ చంద్రు తండాలో అంగన్‌వాడీ భవనం, వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేయడానికి షెడ్/గోడౌన్, జీవనోపాధి కిట్లు - పాల డబ్బాలతో గేదెలు, 95 మంది మహిళలకు పోషకాహార కిట్లు, కొడిశలకుంటలో పాఠశాల మరమ్మతు %ಡ% కాంపౌండ్ గోడ, జుటార్ తుగ్మయౌ, 62 మంది మహిళలకు పోషకాహార కిట్లు, అనంతరం ములుగు మండలంలోని ఇంచెంచెరువు పల్లె లో సర్వీస్ నౌ సంస్థ ద్వారా 25 లక్షల 50 వేలతో గిరిజన గ్రామ దత్తత అభివ ృద్ధి కార్యక్రమ పనులను మంత్రి ధనసరి అనసూయ సీతక్క, నిర్మాణ్ ఆర్గనైజేషన్, మయూర్ పట్నాల,

సర్వీస్ నౌ సంస్థ ప్రతినిధులు

విద్యానంద,స్నేహ లత, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి,

సంపత్ రావు లతో కలసి ప్రారంభించారు.

సాధారణ జోక్యం, బోర్‌వెల్, వాటర్ ట్యాంక్,

15 సోలార్ వీధి దీపాలు,జీవనోపాధి మద్దతు,9 జీవనోపాధి కిట్లు (గేదెలు), పాల డబ్బాలు, గ్రామ పంచాయితీ నిర్వహించే వ్యవసాయ సాధనాలు,

వీటితో సహా స్ప్రేయింగ్ పంపులు

విత్తనాలు చేతి కలుపు తీసేవారు,టార్పాలిన్ షీట్లు అత్యవసర ఛార్జింగ్ లైట్లు పురుగుమందుల కోసం తైవాన్ స్ప్రేయర్లు

న్యూట్రిషన్ సపోర్ట్ 139 మంది మహిళలకు పోషకాహార కిట్లు, ఇలా మొత్తం కోటి 25 లక్షల నిధులతో 5 గ్రామాల్లో ఓపెన్ టెక్స్ట్ కార్పొరేట్ సంస్థ వారి నిధుల ద్వారా చేపట్టిన అభివ ృద్ధి పనులు చేపట్టారు.

ఈ కార్యక్రమంలో ఓపెన్ టెక్స్ట్ ఇండియా వైస్ ప్రెసిడెంట్- ఇంజనీరింగ్, సైట్ లీడర్, సైట్ సంగీత యనమంద్ర, వ్యవస్థాపకులు %ಡ% గ్లోబల్ సీఈవ్, నిర్మాణ్ ఆర్గనైజేషన్, మయూర్ పట్నాల, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన డైరెక్టర్ మరియు మోటివేషన్ స్పీకర్ ప్రకాష్

పల్లె వెలుగు / జహీరాబాద్ :తెలంగాణ రాష్ట్ర ప్రజలకు రితిన్స్ అకాడమీ తరుపున రితిన్స్ అకాడమీ డైరెక్టర్ మరియు మోటివేషన్ స్పీకర్ ప్రకాష్ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.వసంతకాలంలో జరుపుకునే ఈ నూతన సంవత్సర పండుగ దేశంలోనే సాంస ృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తుందని డైరెక్టర్ ప్రకాష్ తెలిపారు. ఈ పర్వదినం సందరరేగా ప్రజలంతా సామరస్యం , సమగ్రతను చాటి దేశ గౌరవాన్ని,రాష్ట్ర గౌరవాన్ని మరింత ఎత్తుకు తీసుకెళ్లాలని డైరెక్టర్ కోరారు.ఉగాది వివిధ పేర్లతో దేశంలోని పలు రాష్ట్రాలు జరుపుకుంటాయి.



# మాతృత్వం.. మానవత్వం మేళవించిన ముత్తులక్ష్మి

**-మదర్ను చేసిన థెరిస్సా సూర్తీ. ఆమె సంకల్పానికి కావాలి సహకారం.**

మంత్రాలయం మార్చి29 (పల్లె వెలుగు ప్రతినిధి) మానవమ ృగాల దాష్టికానికి సజీవసాక్ష్యమై అమ్మానాన్నల అనురాగాలకు దూరమైన అనాథలకు అమె అమ్మలోని కమ్మదనం చూపింది. వైవాహిక జీవితానికి స్వస్తి చెప్పిన ఆమెలో అనాథలతోనే అమ్మతనం అంకురించింది. పేగుబంధంతో ప్రాణం పోయక పోయినా ప్రేమను పంచి పసి హ ృదయాలతో తన అనుబంధాన్ని పెనవేసుకొంది. అనాథ పిల్లల జీవితాలలో ఆనందపు వెలుగులు నింపే మాత ృత్వం ఆమెది. అభాగ్యులను ఆదరించి ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచి ఆపన్న అమ ృత హస్తాలు అందించే మానవత్వం ఆమెకే సొంతం. మాత ృత్వం, మానవత్వం మేళవించిన మహనీయ చరితం. ముత్తులక్ష్మి జీవితం. ఏడు పదుల వయస్సు దాటినా ఆ అమ్మ ప్రేమ అనల్పం..అది సేవా సంకల్పం. మంత్రాలయం మండల పరిధిలోని మంత్రాలయం రోడ్డు, రైల్వే స్టేషన్ సమీపంలో తుంగభద్ర నదీతీరంలో జ్యోతి అనాథాశ్రమాన్ని నెలకొల్పింది ముత్తులక్ష్మి ఈ అసాదారణ మహిళ. ఆమె మంత్రాలయం మండల పరిధిలోని ఖగ్గల్ గ్రామానికి చెందినది. 1949లో జన్మించిన ముత్తులక్ష్మి చిన్నతనం నుండి ముంబాయిలో పెరిగింది. అక్కడ ఆంధ్ర ఎడ్యుకేషన్ స్కూల్లో 8వ తరగతి వరకు చదువుకొంది. ఆసమయంలో తను చదువుతున్న పాఠశాలకు విశ్వమాత, నోబెల్ బహుమతి గ్రహీత మథర్ తెరిస్సా రావడం జరిగింది. అక్కడ ఉన్న విద్యార్థులు అందరితో ఆమె కరచాలనం చేసిన మథర్ తెరిస్సా ముత్తులక్ష్మిని మాత్రం చిరునవ్వుతో పలకరించింది. మథర్ తెరిస్సా కరచాలనం చేయనందుకు లోలోపల ముత్తులక్ష్మి మదనపడినా ఆమె సేవాసూర్తికి స్పందించింది. తన జీవితం కూడా పరుల కోసం అంకితం కావాలని నిర?యించుకుంది. ఈ నేపథ్యంలో నెలలు నిండని ఓ పసికందును తన అన్న ఇంటి ముందు ఎవ్వరో వదలి వెళ్ళిన సంఘటనను కళ్ళారా చూసిన ముత్తులక్ష్మి హ ృదయం చలించింది. ఆ పసిపాపను అక్కున చేర్చుకొంది. ఆ సమయంలోనే ఆమె అనాథసేవకు అంకితం అయ్యింది. అమ్మతనం చూపింది. ముంబాయి నుంచి తుంగభద్రకు రైల్లో ప్రయాణిస్తున్న ముత్తులక్ష్మిని మరో సంఘటన ప్రభావితం చేసింది. తాను ప్రయాణిస్తున్న రైల్లో ప్రసవవేధనకు గురైన ఓ మహిళకు సేవ చేసి సహకరించింది. నునులేత వయసులోనే మానవత్వాన్ని పరిమళింపజేసింది. అనాథలను ఆదరించడం, అభాగ్యులకు సేవచేయడమే ముత్తులక్ష్మి జీవితానికి అర్థం.. పరమార్థంగా మారాయి. 30 ఏళ్ళ వయస్సులో ముత్తులక్ష్మి 1979లో కగ్గల్ గ్రామంలో ఓ పూరిగుడిసెలో జ్యోతి అనాథాశ్రమాన్ని ప్రారంభించింది. ఇక అప్పటి నుండి వెనుదిరుగక అనాథసేవకే అంకితమైంది. మానవత్వంలేని మనుషులకు అక్కరకు రాని అనాథ పిల్లలను చేరదీసి కన్నబిడ్డల్లా ప్రయోజకులను చేసేందుకు సంకల్పించుకొంది. ముత్తులక్ష్మి తనకున్న రెండున్నర ఎకరాల భూమిని కౌలుకు ఇచ్చి వచ్చే ఆదాయంతోనే పిల్లల పోషణ భారం చేపట్టింది. అనాథ ఆశ్రమంలో పిల్లల సంఖ్య పెరగటం. వచ్చిచేరే అభాగ్యులు ఎక్కువ అవుతుండటంతో నిర్వహణ ఆమెకు కష్టసాధ్యమైంది. కొన్ని సందరాల్లో పిల్లలతోపాటు తానూ పస్తులున్న సంఘటనలెన్నో చోటు చేసుకొన్నట్లు ఆమె మాటల ద్వారానే వ్యక్తమయ్యాయి. అదే విధంగా తుంగభద్ర రైల్వే స్టేషన్లో, ఇతర ప్రాంతాల్లో అభాగ్యులుగా కాలం వెళ్ళదీసే వ ృద్ధులను, క్షతగాత్రులను చేరదీసి సేవలందించడం ఆమె మానవత్వానికి మచ్చు తునకలయ్యాయి. నేడు 60 మందికి పైగా అనాథ అభాగ్యులు ఆలనలో సేదతీరుతున్నారు. సుమారు 11 మంది జ్యోతి అనాథాశ్రమం పిల్లలకు వివాహాలు చేసింది. వారు జీవితాల్లో స్థిరపడి ఆశ్రమానికి తమ వంతు ఉడతాభక్తి సాయాన్ని అందజేస్తున్నారు. పలువురు విద్యావంతులై స్వయం ఉపాధివైపు అడుగులు వేస్తున్నారు. ముత్తులక్ష్మి సేవలో తరిస్తున్న అభాగ్యులు తమ పుట్టుక గురించి, అందుకు



కారణమైన వారిగురించి ఆలోచించే యోచన లేకుండా ఆమె ప్రేమను పంచుకుంటున్నారు. ఆశ్రమానికి సొంతభవనం ఏర్పాటు:- ముత్తులక్ష్మి తనకున్న రెండున్నర ఎకరాల పొలంలో ముత్తులక్ష్మి జ్యోతి అనాథాశ్రమానికి సొంతభవనం ఏర్పాటు చేసేందుకు దాతలు సహకరించారు. ఆశ్రమ భవన నిర్మాణం పూర్తి చేయబడింది. అనాథ పిల్లలు మాత్రం ఎండావాన బెడద లేకుండా అదో దేవాలయంలా రక్షణ కల్పిస్తోంది. ప్రభుత్వం స్పందించి ప్రత్యామ్నాయ పాఠశాల గుర్తింపు ఇచ్చి మధ్యాహ్న భోజన పథకం అమలు పరుస్తోంది. దయార్థ్ర హ ృదయంతో స్పందించే దాతలకోసం, అనాథలకు తోడ్పడే ఆపన్న హస్తాలవైపు ముత్తులక్ష్మి ఎదురు చూస్తోంది. మనసున్న మనుసులు ఎంతమంది స్పందిస్తారో వేచి చూడాలి మరి.

# షడ్రుచుల సమ్మేళనం 'ఉగాది' పురాణాల ప్రకారం పండుగ విశిష్టత.

## ఉగాది పచ్చడి, పండుగ విశిష్టత మీ కోసం!



మంత్రాలయం మార్చి29 (పల్లె వెలుగు ప్రతినిధి)

తెలుగువారికి ఎంతో ఇష్టమైన ఉగాది పండుగకు ఆ పేరెలా వచ్చిందో తెలుసా? ఉగాది పండుగ జరుపుకోవడం వెనుక ఉన్న పురాణ కథను ఎప్పుడైనా విన్నారా? ఉగాది రోజు మాత్రమే చేసే ఉగాది పచ్చడి, పంచాంగ శ్రవణం విశిష్టతను గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.

**'యుగానికి ఆది' ఉగాది** ఉగాది అంటే యుగానికి ఆది అని అర్థం. అందుకే ఈ పండుగకు యుగంఆది యుగాది లేదా ఉగాది అని పేరు వచ్చింది. తెలుగు పంచాంగం ప్రకారం వచ్చే చైత్రశుద్ధ పాడ్యమినాడు క ృత యుగం ప్రారంభమైంది కాబట్టి ఆనాటి నుంచి చైత్రశుద్ధ పాడ్యమి రోజున మనం ఉగాదిగా జరుపుకుంటాం. కాలక్రమేణా అదే ఉగాది పండుగ అయింది. ఉగాది పండుగ వెనుక ఉన్న పురాణ గాథ. శ్రీమహావిష?వు వేదాలను అపహరించిన సోమకుని వధించి ఆవేదాలను బ్రహ్మ దేవునికి అప్పగించిన శుభ తరుణాన్ని పురస్కరించుకొని విష?వు ప్రీత్యర్థం 'ఉగాది' పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వచ్చిందని పురాణప్రతీతి. స ృష్టికి ఆది ఉగాది అలాగే చైత్ర శుక్ల పాడ్యమి నాడు ఈ విశాల విశ్వాన్ని బ్రహ్మ దేవుడు స ృష్టించాడు కాబట్టి బ్రహ్మ స ృష్టి ఆరంభించిన సంకేతంగా ఉగాది జరుపబడుతుందని కూడా పెద్దలు అంటారు. ప్రక ృతి పండుగ ఉగాది పండుగ.వసంత ఎళీళీతువు ప్రారంభంలో వచ్చే ఈఉగాది పండుగ ప్రధానంగా ప్రక ృతి పండుగ. శిశిరంలో ఆకులు రాలిపోయి మోడుగా మారిన చెట్లన్నీ వసంతం రాగానే కొత్త చిగుళ్లు తొడిగి ప్రపంచమంతా పచ్చగా మారి ప్రక ృతి కాంత పరవశించే సమయంలో జరుపుకునే పండుగ ఉగాది.

**ఉగాది పండుగ శోభ** ఉగాది పండుగ రోజు వేకువనే నిద్ర లేచి అభ్యంగన స్నానం చేసి నూతన వస్త్రాలు ధరించాలి.మామిడితోరణాలు, పూలమాలలతో ఇంటి గుమ్మాలను అలంకరించాలి. పూజామందిరాన్ని శుభ్రం చేసుకుని గణపతి, లక్ష్మీదేవిని, ఇష్టదైవాన్ని, కుల దైవాన్ని ప్రతిషి'ంచుకోవాలి. దీపారాధన చేసి అష్టోత్తర శతనామాలతో ఇష్టదైవాన్ని పూజించాలి. ఈసారి ఉగాది ఆదివారం వచ్చింది కాబట్టి ఈ రోజు సూర్యునికి అర్యం ఇవ్వడం, ఆదిత్య హ ృదయం పారాయణ చేయడం వలన మంచి ఆరోగ్యం చేకూరు తుందని విశ్వాసం. షడ్రుచుల ఉగాది పచ్చడిలో అంతరార్థం ఉగాది పండుగలో ప్రధానమైనది ఉగాది పచ్చడి. తీపి, కారం, చేదు, పులుపు, వగరు, ఉప్పు వంటి షడ్రుచుల సమ్మేళనమే ఈఉగాది పచ్చడి. ఇందులో తీపి కోసం బెల్లం, వగరు కోసం అప్పుడే వస్తున్న లేత మామిడి పిందెలు, పులుపు కోసం చింతపండు, రుచి కోసం ఉప్పు, చేదు కోసం లేత వేప పువ్వులు, కారం కోసం పచ్చి మిరపకాయలు వేసి ఈఉగాది పచ్చడిని తయారు చేస్తారు. ఇలా పచ్చడి చేసుకోవడం వెనుక గల అంతరార్థం ఏమిటంటే ఈసంవత్సరమంతా మన జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలను సమానంగా స్వీకరించగల స్థితప్రజ్ఞతను సాధించడమే! ఉగాది పచ్చడిని దేవుని వద్ద ఉంచి పూజ చేసి, పిండివంటలు, మహానైవేద్యం సమర్పించాలి. అనంతరం కుటుంబ సభ్యులంతా మొదటగా ఉగాది పచ్చడి స్వీకరించాలి. అనంతరం బంధుమిత్రులతో కలిసి ఆనందాన్ని పంచుకోవాలి.

# మహాభారతంలో శిఖండి ఒక విచిత్రమయిన పాత్ర.

మంత్రాలయం మార్చి29 (పల్లె వెలుగు ప్రతినిధి) ద్రుపదమహరాజుకు కూతురుగా, శిఖండినిగా జన్మించి తరువాత మహారథుడయిన కొడుకుగా మారిన విచిత్ర కథ ఇది. ద్రుపద మహారాజు తనకు కలిగిన కుమార్తెను లోకానికి కొడుకుగా పరిచయం చేసి పెళ్లి కూడా చేసేస్తాడు. అతడి భార్య తాను పెళ్లి చేసుకున్నది స్త్రీ అని గ్రహించి తన తండ్రికి తెలియబరిస్తే, ఆరాజు మహా కోపంతో యుద్ధానికి తరలి వస్తాడు. ఈలోగా అవమానంతో శిఖండి ఆత్మత్యాగానికి సిద్ధమయి అడవికి వెళితే ఒక గంధర్వుడు ఆమె మీద జాలిపడి తాత్కాలికంగా తన పురుషత్వాన్ని ఆమెకిచ్చి తన స్త్రీత్వాన్ని స్వీకరిస్తాడు. యుద్ధానికి వచ్చిన రాజు గారు తన మనుషులను పంపి తన అల్లుడు మగవాడేనని గ్రహించి క్షమాపణ కోరుకుని మరలి వెళ్తాడు.శిఖండి ఇలా పబ్బం గడుపుకుని, గండం గట్టెక్కించుకుని అన్న ప్రకారం గంధర్వుడి దగ్గరకు వెళ్తాడు. ఈలోగా గంధర్వుడిని చూడడానికి వచ్చిన దేవేంద్రుడు ఆతను చేసిన పనిని తప్పుబట్టి , అదే స్త్రీ రూపంలో ఉండమని శపించి పోతాడు. యధా ప్రకారం తమ ఆకారాలు మార్చుకునే అవకాశం లేనందున శిఖండి మళ్ళీ స్త్రీ గా మారదు. శిఖండి 'అంగనా పూర్వుడు' గా పిలువబడతాడు. ఇంతకీ ఈశిఖండి ఎవరంటే , పూర్వ జన్మలలో, భీష్ముడి ద్వారా ఎత్తుకు రాబడి , ఆ కారణం వల్ల తాను ప్రేమించిన సాళ్వభూపతి చేత తిరస్కరించబడి, భీష్ముడు కూడా నిరాకరించడంతో నొచ్చుకుని , పరశురాముడి సహాయం కూడా విఫలం అవ్వడంతో అన్ని విధాలా భంగపడిన అంబ. తన తపోబలంతో భీష్ముడి చావుకి కారణం అయ్యేలా వరం పొంది ద్రుపదుడుకి సంతానమయ్యిన శిఖండి, మహాభారత యుద్ధంలో భీష్ముడికి ఎదురు నిలుస్తాడు. అర్జునిడితో కలిసి బాణాలు వేస్తూ భీష్ముడిని గాయపరిచి అతని స్వర్గ యానానికి దారి కల్పిస్తాడు.



## మహారాణా ప్రతాప్ గుర్రం చేతక్ బలిదానం

మంత్రాలయం మార్చి 29 (పల్లె వెలుగు ప్రతినిధి) 1576 సంవత్సరంలో మహారాణా ప్రతాప్ మరియు అక్బర్ చక్రవర్తి మధ్య హల్దిఘాట్ యుద్ధం ప్రారంభమైంది. సంవత్సరాల క్రితం (క్రీ.శ. 1567) జరిగిన మూడవ చిత్తోర్ యుద్ధాన్ని ఢిల్లీ చక్రవర్తి అక్బర్ మరచి పోలేదు. ఆయుద్ధంలో మేవార్ కమాండర్ జైమల్ రాథోడ్ 8000 మంది సైనికులతో కూడిన రాజ్‌పుత్ సైన్యం తన 60000 మంది సైనికులలో 40000 మందిని హతమార్చింది. దీని నుండి నేర్చుకున్న అక్బర్, మేవార్ యొక్క 20,000 మంది రాజపుత్ర వీరులతో పోరాడటానికి 1,00,000 మంది సైనికులతో కూడిన భారీ మొఘల్ సైన్యాన్ని మోహరించాడు. యుద్ధం మొదలైంది. మేవార్ భవిష్యత్తు ఇప్పుడు ఈవీరుల చేతుల్లో ఉంది. మహారాణా ప్రతాప్ తనకు ఇష్టమైన చేతక్ అనే గుర్రాన్ని స్వారీ చేస్తున్నాడు. మొదటి రోజు యుద్ధం అక్బర్ సైన్యాధిపతి బహ్లోల్ ఖాన్ మరణంతో ముగిసింది. మహారాణా ప్రతాప్ దాడిలో బహ్లోల్ ఖాన్ గుర్రం రెండు ముక్కలుగా నరికివేయబడింది.మహారాణా ప్రతాప్ గుర్రం చేతక్, మహారాణా 207 కిలోల ఆయుధాలను మరియు మహారాణా సొంత ఆయుధాలు 110 కిలోల బరువును మోసుకెళ్లి



యుద్ధంలోకి ప్రవేశించేది, మొత్తం 317 కిలోలు. తన యజమానికి విధేయుడిగా ఉండటమే కాకుండా, అతను బలవంతుడు కూడా. యుద్ధ సమయంలో, తనను తాను ఏనుగులతో సమానంగా భావించి పోరాడగలిగేలా గుర్రం నోటి ముందు ఇనుప ఏనుగు తొండం ఉంచారు. హల్దిఘాటి యుద్ధంలో,చేతక్ ఒకసారి మొఘల్ సైన్యాధిపతి ఏనుగుపై రెండు కాళ్ళు ముందుకు పెట్టి ఎక్కింది, అక్కడ మొఘల్ సైన్యాధిపతి రాణా దాడి నుండి తనను తాను రక్షించుకోవడానికి ఏనుగుపై నిర్మించిన గుడిసెలో దాక్కుంటాడు. రాణా ఈటెతో అతని మావటి చంపబడ్డాడు. కిందకు దిగుతుండగా, కత్తి తగిలి చేతక్ కాలు తెగిపోతుంది. అయినప్పటికీ చేతక్ యుద్ధం చేస్తూనే ఉన్నది, తన కళ్ళ నుండి కన్నీళ్లు కారుతూ ఉన్నాయి., అప్పుడు మొఘలులు గ్రహించారు, మహారాణా ప్రతాప్ గుర్రం చేతక్ బతికి ఉన్నంత వరకు, మహారాణా ప్రతాప్ నీ ఎవరూ ఆపలేరని. ఇంతలో, మొఘల్ కమాండర్ ప్రతాప్ మరియు అతని గుర్రం చేతక్‌లను ఒక గుంపుగా ఏర్పడి దాడి చేయమని ఆదేశించాడు. ఇంతలో, 200 మందికి పైగా శత్రువుల బ ృందం మహారాణా ప్రతాప్ మరియు చేతక్‌లను చుట్టుముట్టి ముందు మరియు వెనుక నుండి దాడి చేయడం ప్రారంభించింది. ఇది చూసిన మేవార్ సైన్యాధిపతి ఝాలా మాన్ సింగ్ మహారాణా ప్రతాప్‌ను తన కిరీటాన్ని వారికి ఇచ్చి సురక్షితమైన ప్రదేశానికి వెళ్ళమని కోరాడు. ప్రతాప్ అంగీకరించ లేదు, చేతక్ ఇప్పటికీ బాధతో తన యజమానితో నిలబడి యుద్ధం చేస్తోంది. యుద్ధం జరుగుతూనే ఉంది. ఇంతలో మొఘలులు ఒక చర్య తీసుకున్నారు.కొంత దూరం వెళ్ళిన తర్వాత, కత్తి దెబ్బకు చేతక్ కాలు పూర్తిగా విరిగిపోతుంది. నేటికీ ఆ ప్రాంతాన్ని "ఖోరి ఇమ్లి" అని పిలుస్తారు. కొంచెం ముందుకు వెళ్ళిన తర్వాత, 26 అడుగుల పెద్ద వర్షపు కాలువ ఉంది. చేతక్ ఆగుతుంది, కొన్ని క్షణాలు ఆలోచించిన తర్వాత, చేతక్ వేగంగా తిరిగి వచ్చి పరిగెడుతూ చివరిసారిగా ఒక జంప్ చేసింది., చేతక్ 26 అడుగుల వర్షపు కాలువను దాటగా, మొఘలులు తమ గుర్రాలతో దూకడానికి ధైర్యం చేయలేకపోయారు.చేతక్ బలిదానం చేశాడు. ఎప్పుడూ ఏడవని మహారాణా ప్రతాప్ ఈరోజు తనప్రియమైన చేతక్ ముఖాన్ని తన ఒడిలో పట్టుకుని కన్నీళ్లు పెట్టుకున్నాడు. నేటికీ, చేతక్ సమాధి స్థలంలో దీపం మరియు పూలమాల వేసి పూజలు చేస్తారు. చేతక్ సమాధి హల్దిఘాటి బీచ్‌లో ఉంది.

# ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ యువకుడి బలి



ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మార్చి 29 ప్రేమ్ సాయి రెడ్డి అనే యువకుడు అప్పుల బాధతో తట్టుకోలేక ఇంట్లో చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య.. ఆన్ లైన్ క్రికెట్ బెట్టింగ్ లో 8 లక్షల రూపాయలు పోగొట్టుకున్నాడని మనస్తాపం చెంది ఆత్మహత్య... సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు...

## శివప్పను పరామర్శించిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ భాస్కర్ రెడ్డి



ఆదోని ప్రతినిధి మార్చి 29 పల్లె వెలుగు : ఆదోని మండల పరిధిలోని దొడ్డనగేరి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ శివప్పను మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ భాస్కర్ రెడ్డి పరామర్శించారు. శనివారం ఉదయం స్థానిక శివప్ప స్వగ్రాంలో ఆయన ఆరోగ్య విషయాలను చర్చించడం జరిగింది. శివప్ప గ్రామానికి వెళ్తున్న మార్గమధ్యంలో బైక్ అదుపుతప్పి కాలు విరిగిపోయిన విషయం తెలుసుకున్న భాస్కర్ రెడ్డి గ్రామానికి వెళ్లి ఆయనను పరామర్శించి,అన్ని విధాలుగా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది. శివప్ప త్వరగా కోలుకొని మరల రాజకీయాల్లో చురుకుగా పాల్గొనాలని ఆయన కోరడం జరిగింది.. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోపాల్ రెడ్డి,రామచంద్ర ఫక్రుద్దీన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరులో 43వ తెలుగుదేశంపార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ప్రొద్దుటూరు నందిపత్రిక ప్రతినిధి మార్చి 29 43 వసంతాల చారిత్రక ఘట్టం. .!, కార్యకర్తలే తెలుగుదేశంపార్టీ బలం, కోటి మార్క్ దాటిన తెలుగుదేశం సభ్యత్వాలు - %మీూూ% నంద్యాల వరదరాజులరెడ్డి యుగపురుషుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు సరిగా 43 సంవత్సరాల క్రితరం 29 మార్చి 1982న పార్టీని స్థాపించి తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన రోజు స్థానిక పొట్టిపాడురోడ్డులోని %చీ=% సర్కిల్ నందు %చీ=% గారి విగ్రహానికి పూలమాలను సమర్పించిన పార్టీ జెండాను ఆవిష్కరించిన %మీూూ% నంద్యాల వరదరాజులరెడ్డి మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య కార్యక్రమంలో మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్లు ఆసం రఘురామిరెడ్డి వియస్ ముక్తియార్ పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి టౌన్ బ్యాంక్ ఛైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి యువనాయకుడు బచ్చల వీరప్రతాప్ మున్సిపల్ కౌన్సిలర్లు మండల గ్రామ వార్డు స్థాయి నాయకులు కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు

## తల్లిదండ్రులు ఓపికగా వ్యవహరిస్తేనే పిల్లలు చెప్పినమాట విని క్రమశిక్షణ నేర్చుకుంటారు.



మంత్రాలయం మార్చి29 పల్లె వెలుగు ప్రతినిధి) ఆడుతూ పాడుతూ పిల్లలను దారిలోకి తెచ్చుకోవడానికి నిపుణులు సూచిస్తున్న చిట్కాలు... పిల్లలను చీటికీ మాటికీ కోప్పడకుండా వాళ్లు చేసే పనులను గమనిస్తూ ఉండాలి. మొదట పిల్లలు చేసిన పనిని పొగిడి చిన్న బహుమతి ఇస్తే చాలు. తరవాత తల్లిదండ్రులు ఏమి చెప్పినా పిల్లలు వినడానికి సిద్ధంగా ఉంటారు. తల్లిదండ్రులు ప్రతిరోజూ కొంత సమయాన్ని పిల్లలతోగడపాలి. వాళ్లతో మాట్లాడుతూ ఆటలు ఆడించాలి. దీంతో పిల్లలు తమ భావాలను తల్లిదండ్రులతో పంచుకోవడం మొదలుపెడతారు. ఈ సమయంలోనే పిల్లలకు మంచి చెడూ వివరించి చెప్పాలి. పిల్లలు ఏ విషయమైనా చెబుతున్నప్పుడు శ్రద్ధగా వినాలి. తరవాత వాళ్లు అడిగే ప్రశ్నలకు క్లుప్తంగా సమాధానాలు చెప్పాలి. పిల్లలవైపు చూస్తూ మ ృదు స్వరంతో లాలనగా సంభాషించాలి. అప్పుడే తల్లిదండ్రులు చెప్పిన మాటలు విని గుర్తుపెట్టుకోవాలనే భావన పిల్లల్లో కలుగుతుంది. పిల్లలతో ప్రేమగా, ప్రశాంతంగా, సహనంగా వ్యవహరించాలి. ఇదే క్రమంలో నైతిక విలువలు, మర్యాద, ఇచ్చి పుచ్చుకునే ధోరణి, స్నేహం, దయ, సహాయం లాంటి వాటి గురించి వివరించి చెప్పాలి. దీంతో పిల్లలు పరస్పర గౌరవాన్ని అర్థం చేసుకోగల్గుతారు. సమయానికి పడుకోవడం, నిద్రలేవడం, హోంవర్క్, పుస్తకాలు సర్దుకోవడం, వ్యక్తిగత శుభ్రతల గురించి పిల్లలకు తెలియజెప్పాలి. దీనివల్ల పిల్లలకు స్వీయ క్రమశిక్షణ అలవడుతుంది. ఇంటి పనుల్లో పిల్లలను భాగస్వాములను చేయాలి. స్నేహితులు, బంధువులతో మాట్లాడే విధానాన్ని వివరించి చెప్పాలి. స్కూల్ బ్యాగ్ సర్దుకోవడం, డైనింగ్ టేబుల్ క్లీన్ చేయడం, బట్టలు - బొమ్మలను నిర్దేశిత ప్రదేశాల్లో ఉంచడం లాంటి పనులను పిల్లలకే వదిలివేస్తే వాళ్లలో బాధ్యత, స్వతంత్ర భావాలు పెరుగుతాయి. ముందుజాగ్రత్త అలవడుతుంది.

## సెలవు దినాలలోను రిజిస్ట్రేషన్లు

**ఆది, సోమవారాల్లోనూ రిజిస్ట్రేషన్ కార్యాలయం లో సేవలు...**

**పండుగ రోజుల్లోనూ రిజిస్ట్రేషన్లు చేస్తాం....**

**ఆదోని సబ్ రిజిస్టర్ అరుణ్ కుమార్...**



కర్నూలు పల్లె వెలుగు ......ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు,స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖ ఐజి ఆదేశాలతో ఉగాది పండుగ రోజు అనగా (ఆదివారం) 30-03-2025 తేదీన అలాగే 31-03-2025 రంజాన్( సోమవారం )తేదీలలో ఆదోని రిజిస్ట్రేషన్ ఆఫీసులో యధావిధిగా రిజిస్ట్రేషన్లు జరుగుతాయని ఆదోని సబ్ రిజిస్టర్ పి అరుణ్ కుమార్ తెలిపారు. మార్చి ఫైనాన్స్ నెల కావడంతో సెలవు రోజులలో సైతం రిజిస్ట్రేషన్ శాఖ ఆఫీసులో రిజిస్ట్రేషన్లు చేయాలని ఆదేశించిందని, అందుకే ఉగాది, రంజాన్ పండగ రోజులలో ఆదోని సబ్ రిజిస్టర్ ఆఫీసులో రిజిస్ట్రేషన్లు జరుగుతాయని సబ్ రిజిస్టర్ అరుణ్ కుమార్ తెలిపారు. సెలవు దినాలైనా ఆఫీస్ సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందిస్తారని ఆయన పేర్కొన్నారు.

# తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



## సంబరాల్లో మునిగి పోయిన తెలుగు తమ్ములు.

బేతంచెర్ల మార్చి 29( పల్లె వెలుగు తెలుగు దేశం పార్టీ 43 వ ఆవిరావే దినోత్సవంను పురస్కరించుకొని బేతంచెర్ల పట్టణం లోని పాత బస్ స్టాండ్ సెంటర్ నందు, బేతంచెర్ల మండల టీడీపి కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య ఆధ్వర్యంలో శనివారం డోన్ నియోజక వర్గం శాసన సభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి తెలుగు దేశం పార్టీ జెండాను టీడీపి కార్యకర్తల సమూహంలో ఆవిష్కరించారు. అనంతరం బేతంచెర్లమండలంలోని రహమాన్‌పురం గ్రామంలో అట్టహాసంగా టీడీపి ఆవిరావే దినోత్సవ వేడుకలు నిర్వహించారు. రహిమాన్ పురం గ్రామం మొత్తం పసుపు జెండాలతో నిండిపోయి, టీడీపీ శ్రేణులతో కళకళలాడింది. "జై



ఎన్టీఆర్" నినాదాలతో ఆ ప్రాంతమంతా మారుమోగిపోగా, కార్యకర్తల ఉత్సాహం గగనాన్ని తాకింది. డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ ఆశయాలు, తెలుగు ఆత్మగౌరవం కోసం,ఆయన చేసిన పోరాటాన్ని గుర్తుచేసి,కార్యకర్తల్లో నూతన ఉత్సాహన్ని నింపారు. తెలుగుదేశం పార్టీ ఒక ఉద్యమం మాత్రమే కాదు, ఒక ఆత్మగౌరవ యాత్రఅని అన్నారు ప్రతి కార్యకర్త ఎన్టీఆర్ కలలను సాకారం చేసే ధీరుడవ్వాలని అన్నారు.

అక్కడ ఏర్పాటుచేసిన సభలో కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ప్రసంగం,ఉద్వేగం ఉరకలు వేయడంతో, అక్కడున్న ప్రతి ఒక్కరి గుండెల్లో గర్వభావం నింపింది. "మీ ప్రతి అడుగు



పార్టీకి బలమవ్వాలి. మీ ప్రతి శ్వాసలో ఎన్టీఆర్ ఆత్మ గౌరవం ప్రతిబింబించాలి" అంటూ పిలుపునిచ్చారు. కార్యకర్తలు ఆ మాటలకు స్పందిస్తూ జయ జయ కారాలు చేశారు.కార్యక్రమంలో గ్రామస్థులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై తమ మద్దతును వ్యక్తం చేశారు. పసుపు జెండాలతో ఊరేగింపు నిర్వహించి, టీడీపీ విజయసంకల్పాన్ని చాటిచెప్పారు. గ్రామమంతా ఉత్సాహంతో మునిగిపోయి, పార్టీ కార్యకర్తల సంకల్ప బలం మరింత మెరుగైందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ వేడుకలు పార్టీకి ఎనర్జీని నింపాయి. "పసుపు బావుటా ఎగరగానే, మన గుండె ధైర్యం పెరగాలి" అని నాయకులు పిలుపునివ్వగా, కార్యకర్తలు ఉత్సాహంతో ముందుకు సాగారు. ప్రతి ఒక్కరి కళ్లల్లో ఆత్మవిశ్వాసం మెరిసింది.

## తొలి ఉగాది పండుగ



డోన్, పల్లె వెలుగు మార్చి 29 పుడమి ఆకు పచ్చని చీర కట్టుకుని... స్వాగతం సుస్వా గతం తెలుపగా వచ్చింది తొలి ఉగాది..!

ఇంద్రుడు మేఘ మాలికల విల్లులతో

తుంపర, తుంపరులుగా

చినుకుల బాణాలు విడుస్తూ ...

స్వా గతం సుస్వా గతం తెలుపగా

వచ్చింది తొలి ఉగాది..!

పండిన కొత్త చింత పులుపు వగరు మామిడి ఉరింపులు పలుకగా భిన్నసంస్కృతులకు బహు పునాది వేస్తూ వచ్చింది తొలి ఉగాది..!

సంస్కృతి సంప్రదాయాలను ఒకటిగా చేసి చైత్ర మాసపు ఊసులు చెప్తూ గండు కోయిల తీయని పాటలతో స్వాగతం సుస్వాగతం పలుకగా

వచ్చింది తొలి ఉగాది..!

పంచభూతాలు దీవించగా...

చావిడలో పంచాంగ శ్రవణాలు

స్వా గతం సుస్వా గతం తెలుపగా

వచ్చింది తొలి ఉగాది..!

తెలుగు లోగిళ్లలోన మామిడితోరణాలు,

షడ్రురుచులతో ఉగాదిపచ్చడి...

స్వా గతం సుస్వా గతం తెలుపగా

వచ్చింది తొలి ఉగాది..!

మీకు మీ కుటుంబ సభ్యులకు విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలుతో రచయత్రి మంజుల పత్తిపాటి

## జిల్లా ప్రజలకు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .



కర్నూలు పల్లె వెలుగు.... జిల్లా ప్రజలకు తెలుగు నూతన సంవత్సరాది ఉగాది మరియు రంజాన్ పండుగ శుభాకాంక్షలను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.ఈ ఉగాది ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. రంజాన్ పండుగను ముస్లిం సోదరీ, సోదరీమణులందరూ సంతోషంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.అల్లాహ్ దీవెనలతో జిల్లా ప్రజలకు సకల శుభాలు కలగాలని జిల్లాఎస్పీ పేర్కొన్నారు.

## విద్యార్థుల నిరసన... హెచ్‌సీయూలో ఉద్రిక్తత

హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ఉన్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ)లో సాయంత్రం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. విశ్వవిద్యాలయం భూములను అక్రమంగా వేలం వేస్తున్నారని , దీన్ని నిలిపివేయాలని పలు విద్యార్థి సంఘాలు ఆందోళన చేపట్టాయి. అక్రమ వేలం పాటను వెంటనే ఆపేయాలని నినాదాలు చేశారు. నిరసన చేస్తున్న విద్యార్థులను పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం, తోపులాట చోటు చేసుకున్నాయి.

## గ్రామ గ్రామన... వాడ వాడలా రెపరెపలాడిన పసుపు జెండా





### మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు

ఆదోని ప్రతినిధి, మార్చ్ 29,పల్లె వెలుగు : ఆదోని నియోజకవర్గం లో ఉన్న గ్రామాలలో, పట్టణంలోని వాడవాడలో తెలుగుదేశం ఆవిరావే దినోత్సవం వేడుకలను మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో ప్రతి వాడల్లో తెలుగు తమ్ముడు పసుపు జెండాను రెపరెపలాడించారు. మండల పరిధిలోని సలకలకొండ గ్రామంలో నాయకులు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. చాగి గ్రామంలో టిడిపి నాయకులు పటేల్ మల్లికార్జున ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సీనియర్ నాయకులు రంగస్వామి నాయుడు జెండా ఆవిష్కరించారు. అలసంద గుత్తి గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు ఉరుకుంద రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి జెండా ఆవిష్కరించారు. పాండవగల్ గ్రామంలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు అయ్యన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బైచిగేరి గ్రామంలో మాజీ సర్పంచ్ ధనసింగ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కపటి గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు శివ, బాలస్వామి, జీవన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.అరేకల్ గ్రామంలో ఆ పార్టీ రామక ృష? ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. సాంబగల్ గ్రామంలో టిడిపి యువ నాయకుడు రమేష్ ఆధ్వర్యంలో టిడిపి జెండా ఆవిష్కరణ నిర్వహించారు. దొడ్డనకేరి గ్రామంలో మాజీ ఎంపిటిసి శివప్ప ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా పట్టణంలోని కల్లుబావి వీధిలో టిడిపి నాయకులు వీరేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కౌన్సిలర్ పార్వతి భర్త వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టిడిపి 43వ ఆవిరావే దినోత్సవ వేడుకలను ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్తలు కూడా ఘనంగా నిర్వహించారు..





## డోన్ లో 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పల్లె వెలుగు మార్చి 29తెలుగుదేశం పార్టీ 43వ ఆవిరావే దినోత్సవం సందరరేగా డోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు,శనివారం తారకరామ్ నగర్‌లో మహానేత నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొని, పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందరరేగా కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, "తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేత ఎన్టీఆర్ ఆదర్శాలు పార్టీ కార్యకర్తలకు ప్రేరణగా నిలుస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ ప్రజా సేవకు అంకితమై పనిచేస్తూ, ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తోంది" అని పేర్కొన్నారు.అదే విధంగా, పార్టీ



విజయాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, రాజకీయ సాధనలో పార్టీ పాత్రను గుర్తుచేస్తూ, ప్రతి కార్యకర్త కూడా పార్టీ బలోపేతానికి క ృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీ డి పి నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని పార్టీ పట్ల తమ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

## ఘనంగా టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



### జెండా ఆవిష్కరించిన టిడిపి సీనియర్ నాయకులు రంగస్వామి నాయుడు రాష్ట్ర బీసీ నాయకులు, బిఎస్ఎన్ఎల్ టిఏసి మెంబర్ చాగి మల్లికార్జున రెడ్డి

మండల పరిధిలోని చాగి గ్రామంలో శనివారం టిడిపి పార్టీ 43వ ఆవిరావే దినోత్సవం సందరరేగా ఆదోని నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి మీనాక్షి నాయుడు గారి ఆదేశాలు మేరకు టిడిపి సీనియర్ నాయకులు రంగస్వామి నాయుడు, బిఎస్ఎన్ఎల్ టిఏసి నెంబర్ చాగి మల్లికార్జున్ రెడ్డి పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ 43 సంవత్సరాలుగా టిడిపి పార్టీ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని నేడు మరొకసారి టిడిపి పార్టీ ఎన్డీఏ కూటమితో కలిసి అత్యధిక మెజార్టీతో పరిపాలన సాగిస్తుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు అన్ని రకాలుగా ఆదుకుంటామని ఆయన తెలిపారు. అనంతరం ఆదోని పట్టణం లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి పార్టీ కార్యాలయంలో జండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఛాగి రామన్న గౌడ్, రాము, గుళేప్ప, చెన్న బసవ, మహాదేవప్ప, ఎల్లప్ప, బసవరాజు, లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం జెండా- పేదోల్లకుఅండగాఉండే ప్రభుత్వం..

### (రాష్ట్ర మహిళా ఆర్గనైజర్) ఒడ్డు లక్ష్మీదేవి.

పల్లె వెలుగు గడివేముల. నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలం పెసరవాయి గ్రామంలో స్వర్గీయులు నట విఖ్యాత, నటరస నటనా సార్వభౌమ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 1982, సంవత్సరం మార్చి 29 తేదీన తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగింది. గ్రామ టిడిపి నాయకురాలు ఒడ్డు లక్ష్మీదేవి,ఒడ్డు ప్రశాంతి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తల మధ్య పార్టీ ఆవిరావే దినోత్సవ వేడుకలు నిర్వహించారు, అనంతరము ఆమెమాట్లాడుతూ తెలుగుదేశం



జెండా,పేదోళ్లకు అండ నందమూరి తారక రామారావు గారు పేదోళ్లకు రెండు రూపాయల కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కింది అని వారు తెలిపారు,తెలుగుదేశం .43 సంవత్సరాల ఆవిరావే దినోత్సవం వేడుకలు పెసరవయి గ్రామంలో తెలుగుదేశం పార్టీ గ్రామ టిడిపి నాయకుల కార్యకర్తల, అందరి సమక్షంలో నందమూరి తారక రామారావుచిత్రపటానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరణ జరిగింది, ఈ కార్యక్రమంలో ఏరాసు చిన్న రఘు స్వామి రెడ్డి,తూమ్ బాలేశ్వర్ రెడ్డి, రమణారెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి,ఎద్దుల రామిరెడ్డి,ఎనకండ్ల మధుసూదన్ రెడ్డి, మల్లయ్య, సంగు నాగలక్ష్మమ్మ, మన్యం సముద్రమ్మ,రుద్రవరం నరసింహులు, గరిటయ్య, రామదాసు,శ్రీనివాసులు, సోను, కులేరు ఎల్లక ృష?, సయ్యద్ చిన్న అల్లిభాష, సుబ్బరాయుడు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఎం.పి కార్యాలయంలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎం.పి బస్తిపాటి నాగరాజు





కర్నూలు పల్లె వెలుగు....కర్నూలు ఎం.పి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిరావేం దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి.. వేడుకల్లో భాగంగా ఎం.పి బస్తిపాటి నాగరాజు పార్టీ జెండాను ఆవిష్కరించారు...ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం అనే నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం ఆరు నెలల్లోనే అధికారం చేపట్టిన ఘనత దివంగత ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావు కి దక్కుతుందన్నారు..టిడిపి ఆవిరావేంతోనే రాష్ట్రంలో సామాజిక, సంక్షేమ విప్లవం మొదలైందని, అనేక సామాజిక వర్గాలను అధికారానికి చేరువ చేసిందన్నారు.. తన లాంటి సామాన్యుడి ని ఎం.పిని చేయడం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమైందని, ఊపిరి ఉన్నంత వరకు టిడిపిలోనే ఉంటానన్నారు.. ఇక తెలుగుదేశం పార్టీని భూస్థాపితం చేస్తామన్న వైసీపీ నేడు కాలగరరేలో కలిసిపోయిందన్న ఎం.పి నాగరాజు... ఎన్.టీ.ఆర్ ఆశయాలను కొనసాగిస్తూ సీ.ఎం. చంద్రబాబు , మంత్రి నారా లోకేష్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ముందుకు నడిపిస్తున్నారన్నారు. అంతకుముందు తన సొంత గ్రామమైన పంచలింగాలలో నిర్వహించిన పార్టీ ఆవిరావే దినోత్సవ వేడుకల్లో ఎం.పి పాల్గొని , పార్టీ జెండాను ఆవిష్కరించారు...ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## జిల్లా ప్రజలకు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు, పల్లె వెలుగు ......జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా జిల్లా ప్రజలకు తెలుగు నూతన సంవత్సరాది ఉగాది మరియు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు... తెలుగు నూతన సంవత్సరాది శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందరరేగా కలెక్టర్ జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియచేశారు..ఈ ఉగాది ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ ఏడాది సమ ృద్ధిగా వానలు కురవాలని, పంటలు బాగా పండాలని, రైతులకు మేలు కలగాలని, అన్ని వర్గాల ప్రజలూ ఆనందంగా ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు... అలాగే పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షతో నిష్టగా, అల్లాను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం గడిపిన ముస్లిం సోదర సోదరీమణులందరికీ జిల్లా కలెక్టర్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు..క్రమశిక్షణ, దాత ృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని, దీక్షలు, ఉపవాసాలు, దైవారాధన, దానధర్మాలు, చెడును త్యజించడం, సాటి మానవులకు సేవ వంటి సత్కార్యాల ద్వారా అల్లాహ్ స్మరణలో తరింప చేసిన రంజాన్ పండుగను ముస్లిం సోదర సోదరీమణులందరూ సంతోషంగా జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు..అల్లాహ్ దీవెనలతో జిల్లా ప్రజలకు సకల శుభాలు కలగాలని కలెక్టర్ పేర్కొన్నారు..

## విద్యార్థులతో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం



పల్లె వెలుగు మార్చి 29 కర్నూలు రేంజి డిఐజి కోయ ప్రవీణ్ , ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, ఐపీఎస్ సూచనల మేరకు, డోన్ డీఎస్పీ పి.శ్రీనివాస్ వారి పర్యవేక్షణ లో శనివారం డోన్ పట్టణ సీఐ ఇంతియాజ్ భాష, ఎస్సై శరత్ కుమార్ రెడ్డి మరియు సిబ్బంది స్థానిక సాయి శ్రీ డిగ్రీ కాలేజి లో విద్యార్థులకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు హెల్మెట్ యొక్క ఆవశ్యకత, ట్రాఫిక్ రూల్స్, డ్రంకెన్ డ్రైవ్ , అతి వేగం తదితర ముఖ్యమైన విషయాల గురించి వివరంగా చెప్పడం జరిగింది.

## ఎమ్ ఎస్ ఆర్ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పల్లె వెలుగు మార్చి 29 తెలుగుదేశం పార్టీ ఆవిరావే దినోత్సవ సందరరేగా డోన్ పట్టణంలోఎమ్ ఎస్ ఆర్ కార్యాలయం నందు తెలుగుదేశంపార్టీ ఆవిరావే దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి హాజరయ్యారు. డోన్ పట్టణంలో ఐ.టి.ఐ ఎదురుగా ఉన్నటువంటి నందమూరి తారక రామారావు విగ్రహమునకు పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి.పి ఆర్.ఈ.రాఘవేంద్ర, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఎస్సీ సెల్ అధికారప్రతినిధి గంధం శ్రీనివాసులు, ప్యాపిలి మండలం టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, అడ్వకేట్ ఆలా మల్లిఖార్జున రెడ్డి, బేతంచేర్ల పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి శేషావలి చౌదరి, నంద్యాల జిల్లా టిడిపి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రాముడు, యాపదిన్నె సర్పంచ్ రామిరెడ్డి, నంద్యాల జిల్లా టిడిపి %చీుఖజ% అధ్యక్షులు అజీజ్, డోన్ పట్టణ టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు చక్రపాణి గౌడ్, డోన్ పట్టణ టిడిపి తెలుగుయువత ప్రధాన కార్యదర్శి సిటీకేబుల్ కిరణ్, డోన్ పట్టణ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నీలం ప్రభాకర్, మధుసుధన్ రెడ్డి మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# తెలుగుదేశం జెండా-పేదోల్లకుఅండ.

## - 43వ ఆవిరావ్ దినోత్సవం. -

## మాట్లాడుతున్న శ్రీనివాసులు రెడ్డి



**బేతంచెర్ల మార్చి 29( పల్లె వెలుగు ).** స్వర్గీయులు నట విఖ్యాత, నటరస నటనా సార్వభౌము మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 1982 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగింది. తెలుగుదేశం జెండా,పేదోళ్లకు అండ అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోలూరు శ్రీనివాస్ రెడ్డిఅన్నారు. 43 సంవత్సరాల ఆవిరావే దినోత్సవం వేడుకల్లో బలపాలపల్లె గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు జవాజీ వెంకటేశ్వర్లు అధ్యక్షతన నందమూరి తారక రామారావుచిత్రపటానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరణ కార్యక్రమం, అనంతరం మా తెలుగు తల్లికి మల్లెపూదండ మా కన్నతల్లికి మంగళారతులు,అనే గీతాన్ని, కదలిరండి తెలుగుదేశం కార్యకర్తలారా అనే పాటను తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు విడిపించడం జరిగింది.

అనంతరం పోలూరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు,సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్ళు. అని పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలందరికీ సంక్షేమం అందాలని ధ ృడనిచ్చయంతో, తెలుగుదేశం పార్టీని స్థాపించి,తొమ్మిది నెలల కాలంలోని, అధికారంలోకి తీసుకొచ్చినటువంటి, ఏకైక వ్యక్తి మహనీయుడు నందమూరి తారక రామారావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్. ఈశ్వరయ్య,పి.సుదర్శన్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ వార్డుసభ్యులు ఎం. గురునాథ్,పోనారపు భాస్కర్, బిల్లా మద్దిలేటి స్వామి,ముద్దవరం శేఖర్, కలగొట్ల వెంకటేష్,మాజీ సర్పంచ్ చిటిమిటి తిమ్మయ్య, మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మంత్రి శ్రీనివాసులు,మంత్రి రామ సుబ్బయ్య,ఉన్నం వెంకటరెడ్డి, ఎడ్లపల్లె చిన్న నారాయణ, ఉన్నం నాగశేఖర్ సంకట ఏకాంబరం, విషు?,పిక్కిలి పెద్ద కిర్రన్న,చిన్న తిమ్మిగాళ్ల మద్దిలేటిస్వామి,పిక్కిలి మదు శేఖర్,దుబ్బోల్ల మద్దిలేటి స్వామి,గౌరుగాల్ల సుబ్బరాయుడు మరియు అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# రైతులకు ప్రజలకు విశ్వా వసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు.



## - ఎపి రైతుసంఘం బేతంచెర్ల మండల కమిటి.

**బేతంచెర్ల మార్చి 29( పల్లె వెలుగు ).** క్రోధి నామ సంవత్సరంనకు వీడ్కోలు పలుకుతూ, విశ్వావసు నామ సంవత్సరం ప్రారంభం రోజు అగు ఉగాదిని ఆహ్వానిస్తూ, రైతు సంఘం బేతంచెర్ల మండల కమిటి ఆధ్వర్యంలో ఆర్ఎస్.రంగాపురం గ్రామములో రైతు సంఘం బేతంచెర్ల మండలకమిటి గౌరవ అధ్యక్షులు నీలివెంకట క ృషా? రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశనికి ఎపి రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. సుబ్బారాయుడు హాజరై మాట్లాడుతూ, నూతన తెలుగు సంవత్సరాది విశ్వావసు నామ సంవత్సరం ఉగాది సందర్భంగా రైతులకు, ప్రజలకు నూతన సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ విశ్వావసు నామ సంవత్సరములో మంచి వర్షాలు కురిసి, పంటలు సమ ృద్ధిగా పండాలని, మంచి దిగుబడులు రావాలని ఆకాంక్షించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు పండించిన అన్ని పంటలను మద్దతు ధరలతో కొనుగోలు చేయాలన్నారు. ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు నాయుడు రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన వాగ్దానం,ఎన్నికల తర్వాత కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సూపర్ సిక్స్ పథకాల అమలులో ఒకటైన,అన్న దాత సుఖీభవ పథకం ద్వారా, ప్రతి రైతుకు పెట్టుబడి సాయం, ప్రతి సంవత్సరానికి ఒక సారి, 20 వేలు రూపాయలు ప్రతి రైతుకు వారి పేరుమీదున్న, బ్యాంక్ ఖాతాలో జమ చేస్తామని చెప్పిన మాట ప్రకారం, రైతు బ్యాంక్ ఖాతా లో జమ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సాగు నీటి ప్రాజెక్ట్ లకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అతివ ృష్టి,అనావ ృష్టి వల్ల నష్ట పోయిన రైతులను పాలక ప్రభుత్వాలు ఆదుకోవలయునని కోరారు. ముఖ్యంగా ఒక్క ఎకరాకు కూడా, సాగు నీరు లేని మండలం బేతంచెర్ల మండలం అనిఅన్నారు. కేవలం వర్షాధిత, మెట్ట ప్రాంతం ఈ బేతంచెర్ల మండలం అన్నారు. ఈ మండలంలో దాదాపు 2 వందల ఎకరాల విస్తీర?ంలో గూటు పల్లె చెరువు ఉందన్నారు. ఈ గూటు పల్లె చెరువు పై భాగానా పోవుతున్న, హంద్రీ నీవా సుజల స్రవంతి నీటి కాలువ నుండి, ఎత్తిపోతల ద్వారా ఈ గూటు పల్లె చెరువును నీటితో నింపాలని, రిజర్వాయర్ గా నిర్మించి ఈ మండల రైతులకు సాగునీరు అందించాలని,రాష్ట్ర కూటమి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రంగాపురం గ్రామ యువ రైతులు నారాయణ రెడ్డి, మధు కుమార్, మహమ్మద్ రఫి,మల్లిఖార్జున, నాగేంద్ర,కార్తీక్,బంకు క ృషా? రెడ్డి, వెంకట సుబ్బయ్యతదితర రైతులు పాల్గొన్నారు.

# ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆఫీస్ లో ఘనంగా టీడీపీ ఆవీర్భావ వేడుకలు

**నంద్యాల ప్రతినిధి. మార్చి 29 . పల్లె వెలుగు :**తెలుగు వారి ఆత్మగౌరవాన్ని, కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన దివంగత ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు అని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయం ఇంచార్జి, మాజీ కౌన్సిలర్ నరహరి విశ్వనాధ్ రెడ్డి అన్నారు. శనివారం నంద్యాల బొమ్మలసత్రంలోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ 43 వ ఆవీర్భావ వేడుకలు జరిగాయి. సందర్భంగా టీడీపీ నాయకులు నరహరి విశ్వనాధ్ రెడ్డి మాట్లాడుతూ ఎన్ టీ ఆర్ టీడీపీని స్థాపించి ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి పేదరికి నిర్మూలనకు పాటుపడ్డాదని, బడుగు బలహీన వర్గాలను రాజకీయంగా ముందుకు తెచ్చారని, కుల, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా ఎన్ టీ ఆర్ అభివ ృద్ధి, సంక్షేమ పథకాలు అందించారని, రాయలసీమ కరువును పరిష్కరించేందుకు తెలుగుగంగ, ఎస్ ఆర్ బి సి తదితర సాగునీటి ప్రాజెక్టులు అందించారని వివరించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్ టీ ఆర్ చూపిన టీడీపీ ఆదర్శ బాటలో పయనిస్తూ రాష్ట్రాభివ ృద్ధికి క ృషి చేస్తున్నారని, డైనమిక్, డేరింగ్ మహిళగా నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి లు దివంగత ఎన్ టి ఆర్ చూపిన మార్గంలో నడుస్తూ నంద్యాల పార్లమెంట్ అభివ ృద్ధికి పాటుపడుతున్నారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆఫీస్ ఆవరణలో టీడీపీ జెండా ఎగురవేసి, ఎన్ టి ఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, టీడీపీ ఆవీర్భావ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అజయ్, సూరి, శ్రీలక్ష్మి, గణపం పుల్లారెడ్డి, నెరవాడ సర్పంచ్ శివారెడ్డి, పోలూరు నాగేశ్వరరెడ్డి, కోడూరు సంజీవరెడ్డి, పాణ్యం పుల్లారెడ్డి, గోరుకల్లు ఎరుకలయ్య, బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ విజయకుమార్, పెరుమాళ్ళ శ్రీనివాసులు, 32 వార్డు టీడీపీ ఇంచార్జి పోలిరెడ్డి, సుబ్బారెడ్డి, కొండా శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ భవనాసి పుల్లయ్య, మాజీ కౌన్సిలర్లు దస్తగిరి, మద్దిలేటి, సామన్న తదితరులు పాల్గొన్నారు.



# పాస్టర్ ప్రవీణ్ హత్య చేసిన వారిని వెంటనే శిక్షించాలి



**మర్రిపాడు మార్చి 29 పల్లె వెలుగు :** క్రిస్టియన్ చర్చి పాస్టర్ ప్రవీణ్ ను అతి దారుణంగా హత్య చేసి రోడ్డు ప్రమాదంగా కొందరు అగంతకులు చిత్రీకరించి మ ృతదేహాన్ని రోడ్డు పక్కన పడేశారని.. ఇది రోడ్డు ప్రమాదం కాదు హత్య అని దుస్సాహసానికి పాల్పడిన హంతకులను వెంటనే శిక్షించాలని పాస్టర్ మన్నేపల్లి ప్రసాద్,పాస్టర్ కన్నె మరకల వెంగయ్య డిమాండ్ చేశారు. క్రైస్తవ సోదరులు మర్రిపాడు సెంటర్ నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించాడం జరిగింది. వీరికి సిపిఎం పార్టీ నాయకులు మూలివెంగయ్య మరియు ఎస్.డి రహంతుల్లా మద్దతు ప్రకటించారు ఈ సందరేగా పాస్టర్ ప్రసాద్ మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ ఎంతోమంది పేదలకు అండగా ఉండి తన సంపాదనలో వారికి కొంత కేటాయిస్తూ సహాయం చేస్తూ వచ్చారని.. అటువంటి మంచి వ్యక్తిని హత్య చేయడం అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. క్రైస్తవులు, హిందువులు,ముస్లింలు అందరూ అన్నదమ్ముల వలె ఐకమత్యంగా సమానమైన భావనతో మెలగాల్సిన ప్రజలు అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ ఒకరినొకరు హత్య చేస్తున్నారని.. ఇటువంటి అసాంఘిక దురాచారం సరైన విధానం కాదని ఆయన ఖండించారు. సోదర భావనతో మెలగాల్సింది పోయి ఒకరినొకరు హత్య చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. పోలీసులు ఈ కేసును వేగవంతంగా చేదించి అంతకులకు కఠిన శిక్ష పడేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చర్చిలకు పాస్టర్లకు ప్రభుత్వం రక్షణ కల్పించే విధంగా చూడాలని వారు కోరారు. అనంతరం తాసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు క్రైస్తవ సోదరు లు పాల్గొన్నారు.



# ఘనముగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్ళుగా భావించిన టిడిపి పార్టీ

## పేదవారి పార్టీ తెలుగుదేశం పార్టీ



**జూపాడుబంగ్లా మార్చి 29 పల్లె వెలుగు )** జూపాడుబంగ్లా మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ 43వ అవిరావే దినోత్సవ వేడుకలు శనివారం క్వాటర్స్ నందు తెలుగుదేశం పార్టీ జెండా ను మాజీ సర్పంచ్ సుధాకర్ ఆవిష్కరించారు. ఈ సందరేగా యూనిట్ ఇన్చార్జి రవికుమార్ యాదవ్, మాజీ సర్పంచ్ సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో ఎన్టీ రామారావు ప్రవేశించి రాజకీయ ముఖచిత్రాన్ని మార్చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. ఈరోజు ప్రజల్లో చైతన్యం వచ్చిందంటే అది ఎన్టీఆర్ చేసిన ఘనత అన్నారు. దేశంలో మొట్టమొదటిసారిగా సంక్షేమ కార్యక్రమాలకు బలమైన పునాదులు వేసి ప్రజల గుండెల్లో శాశ్విత బంధువుగా నిలిచిపోయారని అన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళుగా భావించి టిడిపి పార్టీని స్థాపించిన తొమ్మిది నెలలోనే అధికారాన్ని చేపట్టిన మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ను సూర్తిగా తీసుకోవాలని కోరారు. మండ్లేము గ్రామంలో 43వ అవిరావే దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం టిడిపి నాయకుడు గుండ్రెడ్డి మోహన్ రెడ్డి టిడిపి జెండాను ఎగురవేశారు. ఈ సందరేగా గుండ్రెడ్డి మోహన్ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చట్టసభల్లో ప్రతినిత్యము కల్పించి వారు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అభివ ృద్ధి చెందడానికి క ృషి చేశారు. నిరంతరం పేదవాడి గుండె చప్పుడుగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందన్నారు. పేద ప్రజలకు కూడు గూడు గుడ్డ కల్పించి సేవ చేయాలనే ద ృడ సంకల్పంతో 60 సంవత్సరాల వయసులో ఎన్టీఆర్ రాజకీయ రంగ ప్రవేశం చేసి 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీ అనే కొత్త రాజకీయ పార్టీని స్థాపించి తెలుగు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఎదురులేని కాలంలో తెలుగు ఆత్మగౌరం నినాదముతో చైతన్య రథం ఎక్కి ఎండనకా, వాననకా, దుమ్ము ధూళినీ లెక్కచేయకుండా తెలుగు నేలను నలుదిక్కుల చుట్టేయడమే కాకుండా పేద బడుగు బలహీన వర్గాలకు పార్టీలో చోటు కల్పించి పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే ఎన్నికల్లో ఘన విజయం సాధించి అధికారం చేపట్టిన ప్రజల మనిషి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో షాలు, సుబ్బన్న, నరసింహులు, పాల వెంకటేశ్వర్లు, స్వాములు, క ృష?, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్లబావిలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**ఆదోని ప్రతినిధి మార్చ్ 29పల్లె వెలుగు** ఆదోని పట్టణంలోని కల్లబావిలో 43వ టిడిపి ఆవిరావే దినోత్సవ వేడుకలను పార్టీ సీనియర్ నాయకుడు నాగప్ప యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా శనివారం ఉదయం మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు కాలనీలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందరేగా నాగప్ప యాదవ్ మాట్లాడుతూ పేదల పార్టీ తెలుగుదేశం అని బడుగు బలహీన వర్గాల అండగా ఉన్న పార్టీ తెలుగుదేశం అని ఆయన అన్నారు. రాబోయే కాలంలో కూడా మరింత కార్యకర్తలకు దగ్గరవుతున్న పార్టీ ఏదైనా ఉందంటే అది కేవలం అదే టిడిపి అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వీరేష్ యాదవ్, టిడిపి కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు

# మండల కేంద్రంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



**మర్రిపాడు మార్చి 29 పల్లె వెలుగు:** మర్రిపాడు మండల కేంద్రంలోని సెంటర్లో శనివారం నాడు తెలుగుదేశం పార్టీ ఆవిరావే దినోత్సవం వేడుకలను ఆంధ్ర రాష్ట్ర దేవోదయ ధర్మోదయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి సూచన మేరకు మర్రిపాడు మండల టిడిపి అధ్యక్షులు ఆరికట్ల జనార్ధన్ నాయుడు ఆధ్వర్యంలో మండల టిడిపి నాయకులతో కలిసి జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మర్రిపాడు మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు తెలుగుతమ్ముళ్లు భారీ ఎత్తున పాల్గొని ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు జనార్ధన్ నాయుడు తెలుగుదేశం పార్టీ ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ పార్టీ ఉపాధ్యక్షులు గాలిబోయిన.లక్ష్మి నరసయ్య యాదవ్,యలగాల.వెంకటేశ్వర్లు, క ృష్ణపాటి.మధుసూదన్ రెడ్డి,పాలెం.పోలయ్య, మల్లు.స్వాతి, మల్లు.వేంకటేశ్వర రెడ్డి,మాడుపురు.చంద్రబాబు, అరికట్ల.పుల్లయ్య, గంగినేని. శ్రీనివాసులు,శాఖాపురం.సురేష్, కన్నెమరకల.చిన్నవెంకటేష్ కోడూరు.బ్రహ్మయ్య, ఇమామ్ ఖాసిం,తమటం.ఈశ్వర్ రెడ్డి, యల్లంరాజు.కొండయ్య కోట.విజయ భాస్కర్ రెడ్డి,గుమ్మ.రవీంద్ర రెడ్డి, ఎస్ డి .గౌసాషా,గూడల.శ్రీను,అన్నవరపు శ్రీకాంత్ రెడ్డి,మస్తాన్, డబ్బుగొట్టు.తిరుపతి,ఇస్మాయిల్,హర్ష, సతీష్,హజరత్ , హజరత్,శ్రీకాంత్, బ్రహ్మయ్య,,ఎంపులూరి రమేష్,నిరంజన్, తెలుగు దేశం కార్యకర్తలు,మరియుఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# కొలనుభారతి దేవిని దర్శించుకున్న కర్నూలు జడ్జీ



**కొత్తపల్లి- పల్లె వెలుగు** మండలంలోని పుణ్య క్షేత్రమైన కొలనుభారతి దేవి ఆలయాన్ని కర్నూలు జిల్లా పోక్సో జడ్జీ లక్ష్మి రాజ్యం శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆమెకు ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీనివాసశర్మ ఆలయ సంప్రదాయంతో స్వాగతం పలికారు. అదేవిధంగా ఆమె సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసుకున్నారు. ఆలయ పరిసరాల్లోని సప్తశివాలను సందర్శించారు. అక్కడే ఉన్న ఛారఘోషిని నదిని తిలకించి ఆలయ చరిత్రను తెలుసుకున్నారు. ఆధ్యాత్మికతకు కొలనుభారతి దేవి ఆలయం పుట్టీనిల్లులా ఉందన్నారు. ఇంతటి పవిత్రత ఉన్న ఆలయాన్ని దర్శించుకోవడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు.

# టిడిపి 43వ ఆవిర్భా దినోత్సవం

## రాష్ట తెలుగు యువత కార్యనిర్వాహ కార్యదర్శి



**చిత్తూరు జిల్లా బ్యూరో, (పల్లె వెలుగు మార్చి 29 :** కుప్పం మండలంలోని చెక్కునత్తం పంచాయతీ పరిధిలోని టిడిపి 43వ ఆవిరావే దినోత్సవ కార్యక్రమాన్ని రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహక కార్యదర్శి చెక్కునత్తం మణి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగింది. ఆయన మాట్లాడుతూ... నందమూరి తారక ఏన్టీ రామారావు టిడిపి పార్టీని స్థాపించి 42 సంవత్సరాలు గడిచింది అన్నారు. టిడిపి 43వ ఆవిరావే దినోత్సవం జరుపుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. టిడిపి ప్రభుత్వం తోనే ప్రజలకు సంక్షేమ పథకాలు చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి శివకుమార్, పార్టీ అధ్యక్షులు మునిరత్నం, స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రంజాన్ తోఫా ను పంపని చేసిన మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి




**అనంతపురం అర్బన్ మార్చ్ 29 పల్లె వెలుగు** రంజాన్ అంటేనే దానాధర్మలు చేసే పండుగ అసలు ఇది పేదలు కడుపునిండా పుంచభక్షా పర్మానలు తినే పండుగ

**ఇక అసలు విషయానికి వస్తే** రంజాన్ పర్వా దినం పురస్కరించుకొని శనివారం బాబా నగర్ లో 16 వ డివిజన్ కన్వీనర్ సుకేష్ ఆధ్వర్యంలో నిర్వహింసిన రంజాన్ తోఫా పంపని కార్యక్రమం నికి ముఖ్య అతిథులుగా వైయస్సార్ చెప్పు సీపీ జిల్లా అధ్యక్షులు గా వైయస్సార్ పీసీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాటలుడుతూ సేవ తాత్వానికి ప్రతీక అయినా రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని పేదలకు తోఫాను పంపని చేసుతున్నట్లు తెలియజేశారు.

# హీటెక్కిన ఆంధ్రప్రదేశ్.. 150కి పైగా మండలాల్లో 40 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

## మచిలీపట్నంలో 40 డిగ్రీలు దాటిన ఉషో?గ్రత...

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు :** విజయవాడ: వడగాలుల ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉషో?గ్రతలు ఠారెత్తాయి. కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో సగటున 40 డిగ్రీలకు చేరాయి. సాధారణం కంటే 4 డిగ్రీల వరకూ ఎక్కువ ఉషో?గ్రతలు నమోదు అవుతున్నట్టు ఐఎండీ వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా 150కి పైగా మండలాల్లో 40 డిగ్రీలు దాటి ఉషో?గ్రతలు రికార్డయ్యాయి. ప్రకాశం జిల్లా కొమరోలు, నంద్యాల, కమలాపురంలో అత్యధికంగా 42.5 డిగ్రీల మేర ఉషో?గ్రత. ఎస్ కోట, అనకాపల్లి, అన్నమయ్య జిల్లా రుద్రవరంలో 42 డిగ్రీల మేర ఉషో?గ్రతలు. కర్నూలు జిల్లా కొసిగి, శ్రీకాకుళం జిల్లా మిళియాపుట్టు, సత్యసాయి జిల్లా తాడిమర్రి, సబ్బవరం, వీరఘట్టంలో 41 డిగ్రీలు. అనంతపురం జిల్లా గుంతకల్లు, తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం, తిరుపతి, నెల్లూరులో 40 డిగ్రీలు. చిత్తూరు, క ృషా? జిల్లా మచిలీపట్నం, పల్నాడు జిల్లా నరసరావుపేట, ఏలూరు తదితర ప్రాంతాల్లో 40 డిగ్రీల మేర ఉషో?గ్రతలు.



# కొలిచేవారికి కొంగు బంగారం ఉరుకుంద ఈరన్న స్వామి



-లక్షలాదిగా తరలివస్తున్న భక్తులు
-భక్తులతో కిటకిటలాడుతున్న ఉరుకుంద క్షేత్రం

**మంత్రాలయం మార్చి29 పల్లె వెలుగు(ప్రతినిధి)** కొలిచేవారికి కొంగుబంగారం. ఉరుకుంద శ్రీఈరన్న స్వామి కర్నూలు జిల్లా కౌతాళంలోని ఉరుకుందలో వెలసిన శ్రీఈరన్నస్వామి భక్తులపాలిట కొంగుబంగారంగా వరాలు ఇవ్వడం జరుగుతుందని ఆలయ అర్చకులు శివన్న స్వామి తెలిపారు. శనివారమైన మీడియాతో మాట్లాడుతూ కొలిచినవారికి కొలిచినంత అన్నట్టు ఈరన్న స్వామి తనను నమ్ముకున్న వారిని తుది వరకూ కాపాడుతున్నారన్నారు కానీ ఈరన్న స్వామికి ఒక నియమం ఉందని అదేంటంటే ఈరన్నస్వామి ఇంటి దేవుడు అంటే ఇలవేల్పుగా ఉన్నవారు మాత్రమే ఇక్కడి గుడికి రావాలని లేదంటే స్వామి వెంటబడతాడని ప్రతీతి. ఒకవేళ ఈరన్న స్వామి ఇంటి దేవుడు కాకపోయినా ఇక్కడి గుడికి వస్తే ప్రతిఏటా ఉరుకుందలోని ఈఆలయానికి రావల్సి ఉంటుంది. జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఉరుకుంద గ్రామంలో వెలసిన ఈరన్న స్వామికి ప్రతి ఏటా శ్రావణమాస ఉత్సవాలు నెల రోజులపాటు అంగరంగ వైభవంగా జరుగుతాయని శివన్న స్వామి తెలిపారు. ఉత్సవాలలో ఒక్క ఆంధ్ర రాష్ట్రం నుండే కాక, కరా?టక, తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్ర వంటి సుదూర ప్రాంతాల నుండి లక్షలాదిగా భక్తులు తరలివస్తారు. ఈరన్న స్వామిని మహాశక్తి గల దేవుడిగా16 నుండి 17వ శతాబ్దపు మధ్యకాలంలో సిద్ధ పురుషుడు ఈరన్న స్వామి తన అంతిమ సమయాన్ని ఇక్కడే గడిపాడు. నిప్పులాంటి దేవుడుగా నీరాజనాలు అందుకుంటున్నాడు. అశ్వత్థ రూపమైన నరసింహస్వామి ప్రభావం వల్ల క్షేత్రం మహిమాన్వితంగా మారింది. వీరభద్రాంశంతో జన్మించిన సిద్ధ పురుషుడు, శివయోగి ఉరుకుంద ఈరన్న స్వామి. ఇంతటి మహాయోగి నిలిచిన దివ్య స్థలమే ఉరుకుంద క్షేత్రమని ఆలయ అర్చకులు శివన్న స్వామి వివరించారు. ఉరుకుందలో శనివారం జరిగిన పూజ కైంకర్యాలలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అభిషేకం కార్యక్రమంలో మాజీ పాలక మండలి సభ్యులు రెడ్డి గీత, లక్ష్మిరెడ్డి, ఉల్లి నరసింహులు, విజయంత్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి అర్చకులు శివన్న స్వామి పాల్గొన్నారు.

# ఉచిత గుండె చికిత్స




**చిత్తూరు జిల్లా బ్యూరో, పల్లె వెలుగు ) మార్చి 29 :** కుప్పం పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ కుప్పం వారియర్స్ ఆధ్వర్యంలో కుప్పంలో వందమంది ప్రజలు ఈ శిబిరంలో పాల్గొన్నారని మెడికల్ సూపరింటెండెంట్ విజయకుమారి డాక్టర్ హరిత తెలిపారు. అలాగే గుండె సమస్యలు ఉన్న 10 మందిని ఎంపిక చేశారు. వారికి బెంగళూరు వైదేహి ఆసుపత్రిలో ఉచితంగా చికిత్స నిర్వహిస్తామని లైన్స్ క్లబ్ అడ్వైజర్ మహేష్ తెలిపారు. ఈ ఉచిత చికిత్స శిబిర కార్యక్రమంలో డాక్టర్ మోహిత్, డాక్టర్ నిరోషా, లైన్స్ క్లబ్ సభ్యులు సెల్వం, సెందిల్ కుమార్, చరణ్, క ృష?మూర్తి, శివ ప్రసాద్, హరి ప్రసాద్, చలపతి, ఏకాంబరం, వీఆర్వో లోకేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సంత మార్కెట్టు వేలంపాటలో పాల్గొన్నది నలుగురే

## పంచాయితీకిపెరిగిన ఆదాయం

**దొర్నిపాడు మార్చి 29 పల్లె వెలుగు** మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలో పంచాయతీ కార్యదర్శి నాగార్జున గ్రామ సర్పంచి ఆధ్వర్యంలో శనివారం సంత మార్కెట్ వేలంపాటనిర్వహించారు వేలంపాటలోనలుగురు మాత్రమే పాల్గొన్న పంచాయతీకి మాత్రం గత సంవత్సరం కంటే ఆదాయం పెరిగిందని పంచాయతీ కార్యదర్శి నాగార్జున తెలిపారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరము 6,25,000 కాగా ప్రస్తుత సంవత్సరము 7 లక్షల ఏడు వేలరూపాయల కు పాట పాడి మంగలి అశోక్ దక్కించుకున్నట్లు ఆయన తెలిపారు, గత సంవత్సరం కంటే 82,000 పంచాయతీకి ఆదాయం వచ్చినట్లు ఆయనతెలిపారు,వేలంపాటల్లో ప్రదీప్ లడ్డు ,హుసేని ,పాల్గొన్నట్లు ఆయన తెలిపారు

# టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఎగిరిన పచ్చ జెండా



**దొర్నిపాడుమార్చ్ 29 పల్లె వెలుగు** మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలో శనివారంఆర్గడ్డ శానసభ్యులు భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు టిడిపి నాయకుల ఆధ్వర్యంలో 43 వసంతాలు పూర్తి చేసుకున్న టిడిపిపార్టీ ఆవిరావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందరరేగా వారు మాట్లాడుతూ 1982 సంవత్సరం మార్చి 29న టిడిపి పార్టీ స్థాపించి 43 సంవత్సరాలు ,తెలుగు వారి ఆత్మ గౌరవానికి ప్రత్యేకంగా నిలిచిన రోజు అన్నారు, పేదలు, బడుగులు బలహీన వర్గాల, సంక్షేమానికి ఎన్నో అమూల్యమైన సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించి పేదల దశమార్చిన అరుదైన పాలకుడు నందమూరి తారకరామారావు అన్నారు ,నేడు అన్ని రాజకీయ పార్టీలు ఆయన అమలు చేసిన పథకాలను అమలు చేస్తున్నారన్నారు ఈ కార్యక్రమంలోటిడిపి నాయకులు సత్యం ,సుబ్బన్న నాయుడు ,రామక ృష్ణ, రమేష్ మునయ్య,డీలర్ రమేష్,రఘు రాముడు , మల్లికార్జున,నీలి ప్రతాప్ తదితర టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## యుగముల ఆది-ఉగాది



చైత్రమాసి జగద్బ్రహ్మ సపర? ప్రథమే అహని
వత్సరాదా వసంతాదౌ రసరాద్యే తద్దైవత
ఉగాది వచ్చింది
ఉర్వికే ఉత్సాహం తెచ్చింది
ప్రక ృతి సింగారాల
కొత్తదనానికి శ్రీకారం చుట్టింది
తనువంతా చైతన్యం నింపింది
సూర్యోగీతికను ఆలపించింది
మోడు వారిన జీవితాన
ఆశల చిగుళ్లను చిగురించింది
వసంత లక్ష్మిని ఆహ్వానించి
వసుధకే అందం తెచ్చింది
వేదన నిండిన గుండెల్లో
చిరునవ్వుల పూయించాలి
ముసిరిన మదముల నణగించే మమతను రాగ మాలికవు
కసరిన కాలపు విసురుల నాపే
అభ్యుదయ భావానికి ఆలంబన నీవే
మానవులలోని మలినమును బాపి
చైతన్య దీప్తివి నీవే ఉగాది
శిశిరంలో స్వర్ణంగా ఉన్న భానుకిరణాలు
చైతన్య దీప్తితో వెలిగే శుభవేళ
ఆరు రుచుల అందించే జీవితాన్ని
పరిపూర? జ్ఞానామ ృతమును
తెలుగువారికి నిండుగా ప్రసాదించాలని
తెలుగుజాతికి క్రాంతి పుంజమై
వారి జీవన సరళికి మార్గదర్శకం చేయాలని
శ్రీ విశ్వావసు నామ వత్సరమా
మా హ ృదయాలలో విశ్వాసం నింపి
తెలుగుజాతి ఔన్నత్యానికి
తెలుగు భాషాభివ ృద్ధికి
కొత్త సంవత్సరమా
కొత్త ఆలోచనలు కల్పించాలని
నీకు స్వాగతం పలుకుతున్నాం
స్వాగతం..సుస్వాగతం..సుమ స్వాగతం.
నూతన తెలుగు వత్సర శుభాకాంక్షలతో....
మీ కవి మాబు బాషా,నంద్యాల

# 2,00,000 లతో 200 రంజాన్ ఈద్ కిట్స్ ను కర్నూలు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా లాంఛనంగా పంపిణీ మొదలుపెట్టిన ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెలోర్ అసోసియేషన్ కర్నూల్ జిల్లా యూనిట్ ఏపీ,



**కర్నూలు పల్లె వెలుగు ...**ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా "ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెలోర్ అసోసియేషన్" (అల్ మేవా) కర్నూలు జిల్లా అధ్యక్షులు షేక్ మొహమ్మద్ రియాజ్ భాష , జనరల్ సెక్రెటరీ %రా%.మౌలి భాష మరియు ఫైనాన్స్ సెక్రటరీ ఎస్. షఫీ అహ్మద్ ఆధ్వర్యంలో, వారి సభ్యుల నుండి "రంజాన్ ఈద్ కిట్స్ తయారు చేయుటకు మైనారిటీ ఎంప్లాయిస్ ద్వారా ఫ్రైడ్ ఫండింగ్ "సేకరించిన ?2,00,000 తో 700 రూపాయలు విలువ చేసే కిరాణా సరుకులు మరియు 300 రూపాయలు నగదు పాలు మరియు ఇతర సామగ్రి కొనుగోలు కోసం మొత్తం ?1000 రూపాయలు విలువ చేసే రమజాన్ ఈద్ కిట్స్ ను తయారుచేయించారు. రంజాన్ పండగ చేసుకోవటానికి స్తోమత లేని ముస్లిం కుటుంబాలు కూడా మన అందరితో సమానంగా రంజాన్ ను ఆనందంగా మరియు ఉల్లాసంగా జరుపుకొనుటకు, ఈ కిట్స్ ను %రాశ్రీ విజయ్%రా% కర్నూల్ డిస్ట్రిక్ట్ ఎగ్జిక్యూటివ్ బాడీ సభ్యులు, వారి వారి ప్రాంతాల్లో గల బీదవారికి వారి గడపలకు తీసుకుని వెళ్లి పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ రంజాన్ ఈద్ కిట్ పంపిణీ కార్యక్రమాన్ని కర్నూలు జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా, ఐఏఎస్ ., చేతుల మీదుగా వారి కార్యాలయంలో కొందరికి పంపిణీ చేయడం ద్వారా లాంఛనంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆల్ మేవా లో గల వివిధ డిపార్ట్మెంట్లకు చెందిన ప్రభుత్వ మైనారిటీ ఉద్యోగస్తులు, ఇలా బీదవారికి సహాయం చేయడాన్ని కొనియాడారు. ఆల్ మేవ సేవలను మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్ లైన హెచ్ జాకీర్ హుస్సేన్ , ఎజాస్ భాష , మక్బూల్ అహ్మద్ , గౌస్ మొహిద్దిన్ పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భవ దినోత్సవం






**కొత్తపల్లి - పల్లె వెలుగు** మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిరావ దినోత్సవన్ని ఘనంగా మండల కన్వీనర్ నారపరెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు ముందుగా తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించారు అనంతరం కేక్ కట్ చేసుకుని ఒకరికి ఒకరు తినిపించుకున్నారు ఈ సందరరేగా వారు మాట్లాడుతూ మండలంలోని కొక్కెరంచ, నాగపల్లి, సింగరాజు పల్లి, గుమ్మడాపురం, వీరాపురం,అన్ని గ్రామాలలో తెలుగుదేశం నాయకులు ఆవిరావ దినోత్సవాన్ని జరుపుకున్నారన్నారు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల అభివ ృద్ధి కోసమే పనిచేస్తుందన్నారు ప్రభుత్వం ఏర్పడిన కొన్ని నెలల్లోనే గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణాలను ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిందన్నారు గత ప్రభుత్వంలో ఎలాంటి అభివ ృద్ధి అనేది జరగలేదన్నారు అభివ ృద్ధి జరగాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు హరిక ృష? రెడ్డి జిల్లా నాగేశ్వరావు బడికల మద్దిలేటి పులిపాటి వెంకటనారాయణ నాగరాజు. ఓబులేసు. శ్రీరాములు. బూత్ ఇన్చార్జి వెంకటేశ్వర్లు లక్షణ గౌడు చిన్న స్వాములు రమణారెడ్డి జనసేన నాయకులు తెలుగు నాగ శేషన్న బూత్ ఇన్చార్జి లక్షణ గౌడు చిన్న స్వాములు రమణారెడ్డి షరీఫ్ బాషా రామచంద్ర గౌడ్ సీఎం నాగ శేషన్న నరసింహులు జయసింహ అచ్చన్న ఆంజనేయులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది

# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**కర్నూలు పల్లె వెలుగు..** ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిరావ దినోత్సవం సందరరేగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఆదేశాలతో..ఉలిందకొండ గ్రామంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం పండగ వాతావరణం లో చెయ్యడం జరిగినది, మొదట సుంకులమ్మ గుడిలో పూజ చేసి సర్వీయ ఎన్టీఆర్ %ద దీ.ఎ% మోహన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది.. తర్వాత రాష్ట్ర గీతం అయినా మా తెలుగు తల్లికి పాటపాడి, తర్వాత టిడిపి పార్టీ సాంగ్ కదలిరండి తెలుగుదేశ కార్యకర్తలారా అంటూ కార్యకర్తలను ఉత్తేజపరుస్తూ గ్రామంలోని తెలుగుదేశం సీనియర్ కార్యకర్తలకు 20 మందికి ( సత్యమ్మ, యుద్ధం శ్రీనివాసులు, %వీ%.మురళి, బోయ హనుమన్న, బోయ వెంకటేశ్వర్లు %జు% జడ్పీటీసీ, గొండ నాగేశ్వరావు, ఎన్టీఆర్, బట్టు మనోహర్, తెలుగు శివ, బోయ వెంకటేశ్వర్లు, మంగలి రామక ృష?, వలి, చక్రపాణి, చిన్నరాజు, ఎర్రకత్వ నాగేష్, తండా హీరునాయక్ సన్మానం చేయడం జరిగినది, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు %జు.ఎ% రమణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిందని కార్యకర్తలే టీడీపీకి బలం అని పేర్కొన్నారు, తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ నలుమూలల చాటినటువంటి వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని పేర్కొన్నారు, అలాగే ఉలిందకొండ గ్రామానికి తనదైన శైలిలో వినలేని క ృషిచేసిన వ్యక్తి అభివ ృద్ధి ప్రదాత స్వర్గీయ బివి మోహన్ రెడ్డి ని స్మరించుకుంటూ నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమానికి యూత్ ఎంతో ఉత్సాహంతో పాల్గొని జయప్రదం చేశారు, ఈ కార్యక్రమంలో నాయకులు క్లస్టర్ ఇన్చార్జిలు గొల్ల విక్రమ్ %డ% బొగ్గుల షఫ్రావలి, బూత్ ఇన్చార్జిలు యుద్ధం శ్రీకాంత్, సి.వెంకటరమణ, మహేంద్ర, కలం, కరీమ్,మరియు సీనియర్ కార్యకర్తలు బట్టు సుబ్బరాయుడు, దస్తగిరి నాయుడు, అలీ భాష, సి. నారాయణ, బట్టు నారాయణ, జిలాన్ భాష, మధు కిరణ్, బోయ మద్దయ్య, గాజుల రాజేష్, గాజుల వాసు, నరేష్, అశోక్,హరి, శేషు,శేషాద్రి, యూనిస్ తెలుగు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేద ముస్లింలకు రంజాన్ తోఫా

## ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ బీసీ నాగరాజ్



**చిత్తూరు జిల్లా బ్యూరో, పల్లె వెలుగు) మార్చి 29 :** కుప్పం మండలంలోని కుప్పం ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ బీసీ నాగరాజ్ రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని కుప్పంలోని పేద ముస్లింలకు 160 కుటుంబాలకు నిత్యవసర సరుకులను శనివారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ... పేద ముస్లిం కుటుంబాలు రంజాన్ పండుగను సంతోషంగా నిర్వహించుకోవాలని ఆశయంతో తమ వంతు సహాయం అందించానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదర, సోదరీమణులు, బీసీఎన్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ బీసీ నాగరాజ్, సభ్యులు ఎస్ శాంత నాగరాజ్, సునీల్ రాజ్, శేఖర్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ పి జి హై స్కూల్ కి మినరల్ వాటర్ ఫిల్టర్ మిషన్ పంపిణీ

**నంద్యాల ప్రతినిధి. మార్చి 29 .పల్లె వెలుగు :**నంద్యాల పట్టణంలోని యూనియన్ ఫైనాన్స్ సర్వీస్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నంద్యాల రైల్వే సమీపంలో ఉన్న ఎస్ పి జి హై స్కూల్ నందు ఉయ నిమని ఫైనాన్స్ సర్వీస్ లిమిటెడ్ వారు విద్యార్థులకు వారి సొంత నిధులతో మినరల్ వాటర్ మిషన్ ను స్కూల్ హెడ్మాస్టర్ అయిన ఎం ఎఫ్ ఎస్ జీవలత మేడం మరియు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఫిల్టర్ వాటర్ మిషన్ ప్రధానం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో యూని మనీ బ్రాంచ్ మేనేజర్ జి సుందర్ రాజు యునిమని సిబ్బంది ఖాజా మొయిద్దీన్ హుస్సేన్ అనూష నాగేశ్వరరావు పాల్గొన్నారు వీరిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ప్రత్యేకంగా యు నిమని స్టాఫ్ ను అభినందించి క ృతజ్ఞతలు తెలియజేయడమైనది.




# కొడంగల్ అభివృద్ధికి ఎవరూ హైదరాబాద్ రావాల్సిన అవసరం లేదు: రేవంత్ రెడ్డి

కొడంగల్ అభివ ృద్ధి కోసం ఎవరూ హైదరాబాద్ రావాల్సిన అవసరం లేదని, ఒక లేఖ రాసిస్తే తానే స్వయంగా కొడంగల్‌కు వచ్చి పనులన్నీ పూర్తి చేస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఒక్క సంతకంతో కొడంగల్‌ను వెతుక్కుంటూ అన్నీ అక్కడికే వస్తాయని ఆయన హామీ ఇచ్చారు.

కొడంగల్ ప్రజలు వెళ్లి ఎవరినో, ఏదో అడగాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఈరోజు తన కొడంగల్ నియోజకవర్గంలో పర్యటించారు. నియోజకవర్గ కేంద్రంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు.

# ప్రకృతి వ్యవసాయాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించండి







## -దేశవాళి వరి వంగడాలను సాగుచేయండి
## -ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ప్రతినిధి. మార్చి 29 . పల్లె వెలుగు. ):జిల్లాలో ప్రక ృతి వ్యవసాయాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శనివారం గోస్పాడు మండలం జిల్లె గ్రామంలోని రైతు బాల మద్దిలేటి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి ప్రక ృతి వ్యవసాయ విధానాలను పరిశీలించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో అధిక లాభాలనిచ్చే ప్రక ృతి వ్యవసాయ పద్ధతులపై రైతులను ప్రోత్సహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ప్రక ృతి వ్యవసాయ పద్ధతుల్లో పంటలు పండించడం వల్ల అధిక లాభాలు రావడంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని కూడా పరిరక్షించిన వారమవుతామన్నారు. దేశవాళి వరి వంగడాలను సాగుచేసే విధానం, ప్రక ృతి వ్యవసాయ నిబంధనలు పాటించడం ద్వారా రైతులకు వచ్చే నికర ఆదాయాన్ని బాల మద్దిలేటిని అడిగి తెలుసుకున్నారు. ప్రక ృతి వ్యవసాయ విధానంలో రసాయనిక ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని పూర్తిగా తగ్గించి సేంద్రియ పద్ధతులను అవలంబించడం ప్రధాన లక్ష్యం కావాలన్నారు. ఈ విధానంలో ఉపయోగించే జీవామ ృతం, ఘన జీవామ ృతం, బీజామ ృతం వంటి ప్రాక ృతిక ఇన్పుట్లు నేల సారవంతతను పెంచి, పంట దిగుబడిని మెరుగుపరచడంలో సహాయపడతాయన్నారు. దేశవాళి వరి వంగడాలను పెంచడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవడంతో పాటు, ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రజలకు అందించవచ్చని తెలపారు. మాపిల్లై సాంబా (%=వం%), శివన్ సాంబా(%ష్ట్రఙవ%), పుంగర్ (%=వంఎఅంష్ట్ర%),నల్ల బియ్యం, కుజుపటలియా (%ఔష్ట్రఙవ%), నవర బియ్యం (%=వం%), చిట్టి ముత్యాలు(%ఔష్ట్రఙవ%), మైసూర్ మల్లిగై(%ఔష్ట్రఙవ%), గోదావరి ఇసుకలు (%శ్రీఅష్ట్రష్ట్ర ఎతీశీఅ%), రత్నచోడి(%ష్ట్రఙవ%), రక్తశాలి(%ఖుతీని తీవం%) వంటి దేశవాళి వరి వంగడాలను సాగుచేస్తున్న విధానాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అలాగే డ్రోన్ ఆపరేషన్ పై డ్రోన్ పైలట్ గా శిక్షణ పొందిన సునీత ప్రక ృతి వ్యవసాయంలో కీలకమైన జీవామ ృతం పిచికారిని డ్రోన్ ద్వారా కలెక్టర్ సమక్షంలో ప్రయోగాత్మకంగా ప్రదర్శించారు. డ్రోన్ వినియోగం ద్వారా, వ్యవసాయ కార్మిక లోటును అధిగమించి, సమయాన్ని ఆదా చేసుకోవడంతో పాటు, సమర్థవంతంగా పెస్టిసైడ్, జీవామ ృతాన్ని పంటలపై పిచికారీ చేయవచ్చని అలాగే ఈ వినూత్న ప్రయోగం ద్వారా ప్రక ృతి వ్యవసాయాన్ని మరింత విస్త ృత స్థాయిలో అమలు చేయడానికి అవకాశాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. బాల మద్దిలేటి ఇన్పుట్ షాపును కూడా సందర్శించి, ప్రక ృతి వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ప్రక ృతి వ్యవసాయాన్ని మరింత ప్రోత్సహించి, రైతులకు అధిక ఆదాయాన్ని అందించేందుకు అవసరమైన మార్గదర్శకాలు సమగ్రంగా రూపొందించుకోవాలన్నారు. ప్రక ృతి వ్యవసాయాన్ని విస్త ృత స్థాయిలో ప్రోత్సహించేందుకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు, శాస్త్రీయ పరిశోధనలు, మార్కెట్ లింకేజెస్ అవసరమని వ్యవసాయ అధికారులు కలెక్టర్ వివరించారు. దేశవాళి వరి వంగడాల పెంపకం ద్వారా భవిష్యత్తులో వ్యవసాయంలో స్వావలంబన సాధించవచ్చని రైతులు తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి మురళీక ృష?, ఆళ్లగడ్డ డివిజన్ ఎడిఏ రామ్మోహన్ రెడ్డి, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్, మండల వ్యవసాయ అధికారి, గ్రామ సర్పంచు, ఇతర వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ఉగాది పండుగకి ముస్తాబైన ఎల్లమ్మ దేవత



రుద్రవరం ప్రతినిధి మార్చి 29 పల్లె వెలుగు.: మండల కేంద్రం లోని పొలిమేరలో వెలసిన శ్రీ ఎల్లమ్మ దేవత అమ్మవారు నూతన సంవత్సరం ఉగాది సందరరేగా పాత గుడి నూతన హంగులతో ముస్తాబు చేయడం జరిగింది. నూతన విశ్వావసు నామ సంవత్సర ఉగాది ఆదివారం కావడంతో భక్తుల పూజలు అందుకోవటం కోసం శనివారం నాడు ముస్తాబు చేయడం జరిగిందని భక్తులు విరివిగా పాల్గొని అమ్మవారికి మొక్కుబడులు తీర్చుకోవటానికి అనుగుణంగా సౌకర్యవంతంగా నూతన విశ్వావసు నామ సంవత్సర ప్రారంభానికి ఆహ్వానం పలుకుతూ ఎల్లమ్మ తల్లి పూజలకు అన్ని విధాల ఏర్పాట్లు చేసినట్లు ఆలయ నిర్మాణ కర్తలు కమతం తాటిరెడ్డి వీరి కుమారుడు రామచంద్రారెడ్డి మరియు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# మెడికవర్ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ

## నోడల్ అధికారిడాక్టర్.రఘు



కర్నూలు పల్లె వెలుగు.... ......జిల్లా వైద్యమరియు ఆరోగ్యశాఖాధికారి ఆదేశాలమేరకు జిల్లా సంచార చికిత్స కార్యక్రమ నోడల్ అధికారిడాక్టర్.రఘు కర్నూల్ నగరంలోని మెడికవర్ ఆసుపత్రిని తనిఖీ చేసి రిజిస్ట్రేషన్, వైద్యుల సర్టిఫికేట్లు ,ఫార్మసీకి సంబందించిన సర్టిఫికేట్లను పరిశీలించినారు, ఎన్టిఆర్. వైద్య సేవ నెట్వర్క్ ఆసుపత్రిలో రోగుల నుండి అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని,నిరుపేదల రోగులకు రక్తపరీక్షలు అవసరం లేకుండా అన్నీ పరీక్షలు చేసి డబ్బులు వసూలు చేస్తున్నారని, మందులు ఉచితంగా ఇవ్వకుండా బయట కొనమని చెబుతాన్నారని అనే ఆరోపణలపై విచారణ జరిపారు,అనంతరం ఆసుపత్రిలోని ల్యాబ్,స్కానింగ్ మెషిన్స్, రోగులకు అందిస్తున్న సేవలు,రికార్డులు,పరిశుభ్రత,ఆస్పత్రికి వస్తున్న రోగుల సంఖ్య,జనన మరణాల రికార్డులు,హెచ్ఎంఐఎస్ పోర్టల్ లోని నివేదికలను,అందుతున్న సేవలు వంటి వివరాలను గణాంకాధికారి హేమసుందరం ,మాస్ మీడియా అధికారి శ్రీనివాసులు తో కలిసి పరిశీలించారు, అనంతరం రోగులతో ముఖాముఖీగా ప్రశ్నలు వేసి ఆసుపత్రిలోని అందుఖ్తున్న సేవల గురించి అడిగి సమాధానములు తెలుసుకున్నారు,ఈ కార్యక్రమములో ఆసుపత్రి సిబ్బంది మరియు ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

# విద్యుత్ మీటర్ రీడర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలి.

రుద్రవరం ప్రతినిధి మార్చి 29 పల్లె వెలుగు. మండలంలో విద్యుత్ శాఖలో పనిచేస్తున్న విద్యుత్ మీటర్ రీడర్స్ లకు ఉద్యోగ భద్రత కల్పించాలని విద్యుత్ మీటర్ రీడర్స్ డిమాండ్ చేశారు. ఈ సందరరేగా శనివారం సాయంత్రం మండల విద్యుత్ శాఖ అధికారికి సమ్మె నోటీసు కూడా ఇవ్వడం జరిగిందని ఈ సందరరేగా వారు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి విద్యుత్ మీటర్ రీడర్స్ ఏపీఎస్పీడీసీఎల్ సంస్థలో బిల్లింగ్ చేస్తున్నామని కానీ మా యొక్క అర్హతలను బట్టి ఐటిఐ, టెన్త్ బేసిక్ ,నాన్ స్టిల్లడ్ కింద కానీ, బ్రిక్స్ కింద గాని ,బిల్ కలెక్టర్లం కాని ఏపీఎస్పీడీసీఎల్ సంస్థలో విలీనం చేసుకోవాలని అన్నారు .గత రెండు సంవత్సరాల కిందట విద్యుత్ మీటర్ రీడర్స్ కు ఇస్త్ర అకౌంటు ద్వారా జీతాలు చెల్లించాలని ఏపీఎస్పీడీసీఎల్ సంస్థ జీవో జారీ చేసినదని అయినా దాన్ని ఇప్పటివరకు ఇస్త్రా అకౌంట్ ద్వారా జీతాలు చెల్లించ లేదన్నారు. ఇప్పుడు ప్రతి ఒక్క డివిజన్లో స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని ,అలా జరిగితే మీటర్ రీడర్స్ బిల్లింగ్ చేయడానికి అవకాశం ఉండదు, కాబట్టి వారిని సంస్థ నుండి తొలగించే అవకాశం ఉందని అన్నారు. కాబట్టి మొన్న జరిగిన విజయవాడ మహాధర్నాలో ఏఐటీయూసీ యూనియన్ ద్వారా ధర్నా చేయడం జరిగిందని ఆ ధర్నాలో ఏఐటీయూసీ యూనియన్ పిలుపుమేరకు ప్రతి ఒక్క బిల్ రీడర్ ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్టు వారు పనిచేసే ఆఫీసులో ఉన్న ఏఈ కితమయొక్క నోటీసు ఇవ్వడం జరుగుతుందని అలాగే మేము కూడా మా సంస్థ యొక్క నోటీసు ఏఈ అనీల్ కొండేటి కి ఇవ్వడం జరిగిందని మీటర్ రీడర్స్ అసోసియేషన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్



మీటర్ రీడర్స్ యూనియన్ నాయకులు మస్తాన్ ,సుబ్బయ్య, ప్రతాప్ ,సునీల్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# ఏపీ.జి.డి.ఎ ఆధ్వర్యంలో డాక్టర్ గోపిరెడ్డి కొండారెడ్డి గారికి పదవి విరమణ వీడ్కోలు సభ.....



కర్నూలు పల్లె వెలుగు.....డా. గోపిరెడ్డి కొండారెడ్డి సర్జరీ సేవలు ప్రశంశనీయం అని ఏపీ. జి.డి.ఎ అధ్యక్షులు డాక్టర్ బ్రహ్మాజీ మాస్టర్ అన్నారు. శనివారం నాడు ఈ నెలలో పదవీ విరమణ చేయబోతున్న సర్జరీ విభాగపు అసోసియేట్ ప్రొఫెసర్ గోపిరెడ్డి కొండారెడ్డి కి ఏపీ జి డి ఏ ఆధ్వర్యంలో ఓల్డ్ లెక్చరర్ గ్యాలరీ యందు పదవీ విరమణ వీడ్కోలు సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోపిరెడ్డి కొండారెడ్డి విద్యార్థులకు సర్జరీ మెలకువలు బాగా నేర్పించే వారిని వైద్య విద్యార్థులు వీరి సేవలను ఎప్పటికీ గుర్తుంచుకుంటారని కొనియాడారు. గోపి రెడ్డి ఇదే కాలేజీ విద్యార్థి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి డాక్టర్ శ్రీనివాస్ సభ్యులు డాక్టర్ మాధవి శ్యామల, డాక్టర్ జయరాం, డాక్టర్ బాల సారయ్య, డాక్టర్ ప్రకాష్, డాక్టర్ సోమప్ప డాక్టర్ హేమనలిని తదితరులు డా గోపిరెడ్డి కొండారెడ్డి, సతీమణి శ్రీమతి బ్రమ దంపతులను ఘనంగా సన్మానించడం జరిగింది.

# ఉగాదిపండుగ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలను పంపిణీ



కర్నూలు పల్లె వెలుగు.. ...ఉగాదిపండుగ సందరరేగా పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలను పంపిణీ వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి పంపిణీ చేశారు.ఈరోజు కల్లూరు అర్బన్ : 29వ వార్డు వైయస్సార్సీపి కార్పొరేటర్ సంగాల సుదర్శన్ రెడ్డి ఉగాది పండుగ సందరరేగా షరీన్ నగర్ (12వ డివిజన్) 29,30,31వ వార్డు పారిశుద్ధ్య కార్మికులకు 64మందికి నూతన వస్త్రాలు తెచ్చారు.. నూతన వస్త్రాలను వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వస్త్రాలను పంపిణీ చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో తిరుపాల్ , పెద్దన్న , 26వ వార్డు కార్పొరేటర్ దండు లక్ష్మీకాంత రెడ్డి ,సాయిక ృష? ,మరియు పి.డి భాష పాల్గొన్నారు..

# కొలిమిగుండ్లలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



కొలిమిగుండ్ల ప్రతినిధి పల్లె వెలుగు. ..:- విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించినటువంటి పార్టీ తెలుగుదేశం పార్టీ సరిగ్గా ఈరోజుతో 43 ఏళ్లు సంవత్సరాలవుతుంది స్థాపించి. నందమూరి తారక రామారావు తెలుగు వాడి గౌరవాన్ని,నిలబెట్టడం కోసం తెలుగు ప్రజలు అప్పటి కాంగ్రెస్ పరిపాలనలో మగ్గుతుండడం చూసి అప్పుడు పుట్టింది ఈ పార్టీ తెలుగుదేశం పార్టీ. రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించిన 9 నెలల లోనే ఎలక్షన్స్ రావడం, ఆ ఎలక్షన్స్లో రామారావు గెలవడం సీఎం కావడం జరిగాయి. ఈరోజు రాష్ట్ర మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, రోడ్లు భవనాల శాఖ మంత్రి మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశానుసారం కొలిమిగుండ్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మూలే రామేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక కొలిమిగుండ్ల బస్టాండ్ ఆవరణలో నూతనంగా నిర్మించినటువంటి సిమెంట్ రోడ్డు పరిధిలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేయడం జరిగినది. అదే విధంగా మూలె రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మనం తెలుగువారిగా పుట్టడం మహా భాగ్యమని ఆయన కొనియాడారు, ఎందుకంటే విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు అప్పుడు పరాయి పాలనలో తెలుగువారు పడుతున్న కష్టాలను చూచి తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టి తెలుగువారు అంటే ఏమిటో ఢిల్లీకి రుచి చూపించిన ఘనత మన తెలుగువారిదే. రామారావు అంటూ ఉండేవాడు సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని, ఎందుకంటే తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం. కార్యకర్తల బలమే తెలుగుదేశం పార్టీకి గట్టి పునాది అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ యొక్క ముఖ్య ఉద్దేశం పేదల పాలిట మహా కల్పవ ృక్షం,అట్టడుగున మగ్గుతున్నటువంటి బలుగు బలహీన వర్గాలను సమాజంలో తలెత్తుకుని జీవించే విధంగా చేసినటువంటి పార్టీ తెలుగుదేశం పార్టీ. తెలుగుదేశం పార్టీ క్రింద పనిచేయడం నా యొక్క భాగ్యము అంటూ పూలే రామేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నటువంటి రామేశ్వర్ రెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, నాగార్జున రెడ్డి, బొట్టు స్వామి, టైలర్ రాముడు, శ్రీనివాసులు, సత్యం, ఉలువల ప్రసాదు, బిజ్జం భాస్కర్ రెడ్డి, మంద విజయ్ కుమార్, తలారి నాగకులై, తలారి రమణ, నాగన్న, రవికుమార్, రామ్మోహన్, రాంభూపాల్ రెడ్డి, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నగర ప్రజలకు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు

## నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



కర్నూలు పల్లె వెలుగు..... ఉగాది పర్వదినం, పవిత్ర రంజాన్ పండుగలు పురస్కరించుకొని కర్నూలు నగర ప్రజలకు కమిషనర్ యస్.రవీంద్ర బాబు శుక్రవారం ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. కొత్తదనాన్నీ, పునరుత్తేజాన్నీ తనతో తీసుకొచ్చే ఉగాది కొత్త సంవత్సరానికి నాంది పలుకుతుందని, నగర ప్రజలందరి జీవితాలలో అమితమైన సంతోషాన్నీ, శ్రేయస్సునీ నింపాలని అయన ఆకాంక్షించారు. ముస్లిం సోదర సోదరీమణులంతా ఈద్ ఉల్ ఫితర్ పర్వదిన వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని, పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని ఆకాంక్షించారు. రంజాన్ మాసంలో క్రమం తప్పకుండా ఆచరించే ఉపవాసం, దైవ ప్రార్థనలు.. క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని, ఆధ్యాత్మికతను పెంపొందిస్తాయని కమిషనర్ తెలిపారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం.



రుద్రవరం ప్రతినిధి మార్చి 29 పల్లె వెలుగు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిరావే దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. రుద్రవరంలోని అమ్మవారు శాల నాలుగు రోడ్లకూడలిలో తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందరరేగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు రుద్రవరం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈరోజు తెలుగుదేశం పార్టీ 43వ ఆవిరావే దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగిందన్నారు. దివంగత నేత నందమూరి తారక రామారావు 29 మార్చి 1982 వ సంవత్సరంలో తెలుగు జాతి కోసం తెలుగు నేల ఉనికి కోసం తెలుగు బిడ్డ భవిత కోసం తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం మన తెలుగుదేశం పార్టీ స్థాపించారన్నారు. 43 వసంతాలు పూర్తి చేసుకోవడం మన ఆత్మగౌరవానికి ప్రతిరూపం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రుద్రవరం మండల కన్వీనర్ ఎల్వి రంగనాయకులు, మాజీ సర్పంచ్ పోలా గురుమూర్తి, యర్రం ప్రతాప్ రెడ్డి, మండల కార్యదర్శి అల్లాడి చంద్రశేఖర్, నంద్యాల జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కొమ్మలపాటి రాజారావు, మనోహర్ రెడ్డి, బొప్ప పక్కిర గౌడ్, అన్నదాత ఓబుళయ్య, బొప్ప యువరాజ్ గౌడ్, బండారు బాలరాజు, టిడిపి మౌలాలి, ఏరువ క ృష?మూర్తి, మజ్జిగ చంద్ర, యల్లావత్తుల సర్పంచ్ చంద్రమోహన్, కానాల సుబ్బయ్య, మీసేవ గుర్రప్ప, దస్తగిరి, కొమ్మలపాటి ఆకాష్, తువ్వపల్లి నరసింహ, సుంకన్న, బొంత వెంకటేశ్వర్లు,పాల్గొన్నారు.

# గిరిపోగు ప్రతాప్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సేవా సంఘం నాయకులు కోరారు

కర్నూలు పల్లె వెలుగు......తేర్నేకల్ గ్రామంలో శుక్రవారం నాడు విద్యుత్ ఘాతంతో మరణించిన గిరిపోగు ప్రతాప్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సేవా సంఘం నాయకులు డిమాండ్ చేశారు ఈ మేరకు ఒక ప్రకటన చేస్తూ గ్రామ సభ తర్వాత సభకు ఏర్పాటుచేసిన టెంటు తీసే సమయంలో విద్యుత్ ఘాతానికి గురై మరణించడం బాధాకరమని ఆ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు అధికారుల నిర్లక్ష్యానికి సామాన్యుల బలవుతున్నారని తగిన జాగ్రత్తలు తీసుకోవడం అధికారులు బాధ్యతని పేర్కొన్నారు ఆ కుటుంబానికి 50 లక్షల రూపాయలు పరిహారం చెల్లించి అలాగే ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆ సేవా సంఘం నాయకులు జి ఏసేపు ఎన్ లక్ష్మన్న జి ఫిలోమోన్ ఎం నాగరాజ్ జి చిట్టిబాబు పి రవికుమార్ మరియు యువజన సంఘం సభ్యులు డిమాండ్ చేశారు.

# కష్టపడి పని చేసే వారిని వైయస్సార్సీపి పార్టీ గుర్తిస్తుంది

## వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి



కర్నూలు పల్లె వెలుగు..... శనివారం వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి ని మరియు ఉమ్మడి కర్నూల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మాజీ అధ్యక్షురాలు ఎస్వీ విజయ మనోహరి ని వారి స్వగ ృహమునందు ఇటీవల స్టేట్ %ాజ% సెల్ సంయుక్త కార్యదర్శి గా నియమించబడ్డ రైల్వే ప్రసాద్ ఎస్ వి స్వగ ృహం నందు ఎస్ వి దంపతుల ను ఘనంగా సన్మానం చేసారు. ఈ సందరరేగా ఎస్ వి మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆరు నెలల్లోనే కూటమి ప్రభుత్వం ప్రజా కంటక నిర?యాలు తీసుకుని ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్నదిని భవిష్యత్తు వైఎస్ఆర్సిపి పార్టీ దేనిని, కార్యకర్తలు ఎవరు నిరుత్సాహపడకుండా ప్రజా సమస్యలను గుర్తించుకుని వాటి పరిష్కారం కొరకు అధికారులను కలవాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి వారికి అండగా నిలవాలని కోరారు కార్యకర్తలకు తాను అండగా ఉంటాను అని, కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్త ను తాను గుర్తుంచుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు మరియు ఎస్వీ యూత్ భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులపై పనిభారం తగ్గించాలి.



రుద్రవరం ప్రతినిధి మార్చి 29 పల్లె వెలుగు. పంచాయతీ కార్యదర్శులపై పని భారం తగ్గించాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో ఎంపిడిఓ భాగ్యలక్ష్మి కి వినతి పత్రం అందజేశారు. శనివారం వారు స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులకు సర్వేలు, ఇతర సచివాలయ విధులపై పర్యవేక్షణ వంటి పనులకు సంబంధించి ఒత్తిడి ఎక్కువగా ఉందన్నారు. వీటిని ద ృష్టిలో పెట్టుకొని ప్రభుత్వము వెంటనే పంచాయతీ కార్యదర్శులకు పనిభారం తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సచివాల కార్యదర్శులు పాల్గొన్నారు.

# మండల పంచాయతీ కార్యదర్శుల నూతన సంఘంఎన్నిక





రుద్రవరం ప్రతినిధి మార్చి 29 పల్లె వెలుగు. రుద్రవరం మండలం పంచాయతీ కార్యదర్శుల నూతన సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మండల పంచాయతీ కార్యదర్శులు సంఘం అధ్యక్షులుగా అబ్బాల పాములేటి, ఉపాధ్యక్షులుగా అరవింద నాయక్, కార్యదర్శులుగా షాహినూర్, వడ్డే రామక ృష?, సహాయ కార్యదర్శి శశికళ, కోశాధికారి గొల్ల పాములేటి, కార్యవర్గ సభ్యులుగా ప్రభాకర్, నరసింహ శర్మ, శివక ృష?, మహేష్ ,హరిక ృష?, ఆదిలక్ష్మి, కొండయ్య, గోపాల్, మల్లికార్జున రెడ్డి, మౌనిక, లను ఎన్నుకున్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించడం అందరి కర్తవ్యం



## కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ . జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు.

**కర్నూలు పల్లె వెలుగు**..... వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన చేయాలని కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ పిలుపు నిచ్చారు . కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు రహదారి భద్రతపై విస్తృత అవగాహన పెంపొందించాలని అధికారులను ఆదేశించారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా పోలీసు అధికారులు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో ప్రజలకు రోడ్డు భద్రత , రహదారి నిబంధనల పై అవగాహన కల్పిస్తున్నారు.

బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించాలని , వేసవి కాలంలో సెలవులు రానునుండడంతో మైనర్లు విచ్చలవిడిగా బైక్ లు నడపడం చేయకూడదని, తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, ఓవర్ స్పీడ్ చేయకూడదని, ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకూడదని, డ్రంకెన్ డ్రైవ్ వంటి వాటి వలన రోడ్డు ప్రమాదాల బారిన పడకూడదని ముఖ్య పట్టణాలలో , రద్దీ ప్రాంతాలలో రోడ్డు భద్రత ప్రాముఖ్యత పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

**పోలీసు అధికారులు మాట్లాడుతూ...** ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పకుండా ధరించాలన్నారు. హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకొని కుటుంబాలను రక్షించుకోవాలన్నారు. బాధితులు ఎక్కువ శాతం హెల్మెట్ ధరించని వారేనన్నారు.ప్రజల్లో ముఖ్యంగా పిల్లలు, యువకుల తల్లిదండ్రులు కూడా సామాజిక బాధ్యత వహించాలన్నారు.

ఒక ఇంటి యజమాని రహదారి ప్రమాదంలో మరణించినట్లయితే ఆ కుటుంబం ఆర్థికంగా చిన్నాభిన్నమై నానా అవస్థలు పడాల్సి వస్తుందన్నారు. ప్రతి ఒక్కరు కూడా రహదారి నియమాల పై కనీస అవగాహన పెంచుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ కచ్చితంగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలకు కారకులు కావొద్దన్నారు. తీరు మారకపోతే



చర్యలు తీసుకుంటామన్నారు.ఇటీవల కాలంలో జిల్లాలో రోడ్డు ప్రమాదాల సంఖ్య ఎక్కువవుతోందని దీనికి ముఖ్య కారణం చాలా మంది మద్యం తాగి వాహనాలు నడపడం, మైనర్ల డ్రైవింగ్ తో ప్రమాదాల బారిన పడుతున్నారు. వేసవి సెలవులు రానునుండడంతో యువకులు , మైనర్లు బైక్‌లతో ర్యాష్ డ్రైవింగ్ చేయడం, రహదారులు ఖాళీగా ఉన్నయని వాయు వేగంతో వెళ్తుండడంతో ప్రమాదాలు జరుగుతాయన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం తల్లిదండ్రులు మానుకోవాలన్నారు. అవగాహన లేకుండా వాహనాలను నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతుంటాయన్నారు. దీని వల్ల ఇతరులు సైతం ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్నారు. మార్చి 22 వ తేది నుండి మార్చి 28 వరకు ఒక వారంలో పోలీసులు తీసుకున్న చర్యల గురించి జిల్లా ఎస్పీ వివరాలు వెల్లడించారు. రోడ్డు ప్రమాదాల కేసులు 12 నమోదు అయినాయి. 5 మంది మృతి చెందారు. 11 మంది గాయాల పాలయ్యారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 159 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసి, కోర్టుకి హజరు పరిచారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించండి



**పాములపాడు మార్చి 29 పల్లె వెలుగు** – కర్నూలు రేంజ్ డీఐజీ ఆదేశాల మేరకు, నంద్యాల జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్(ఎస్పీ), ఆత్మకూరు డిఎస్పి, ఆత్మకూరు రూలర్ సీఐ ల సూచనలతో పాములపాడు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్– ఎస్.అల్లబకాష్, కానిస్టేబుల్– ఎ.ఖాజా ల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్– ఎస్.అల్లబకాష్ మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించుటకుగాను ఈదినము అనగా 29.03.2025 వ తేదీ పాములపాడు బస్టాండ్ సెంటర్ నందు స్థానిక ఆటో డ్రైవర్లతోను, స్థానిక ప్రజలతోను హెల్మెట్ యొక్క ప్రాధాన్యత, హెల్మెట్ ధరంచనిచో వచ్చే ప్రమాదములు,ఆటోలలో ప్యాసెంజర్స్ ఓవర్ లోడ్ గా ఎక్కించుకొనుట వలన కలుగు ప్రమాదములు, డ్రైవింగ్ లైసెన్స్, వాహనము యొక్క ఆర్సి,ఇన్సూరెన్స్ యొక్క ప్రాధాన్యత మరియు డయల్ యువర్ 100 కాల్ యొక్క ప్రాధాన్యత, తదితర అ%శీ%శములపై ప్రజలకు అవగాహన కల్పించడమైనది. పాములపాడు ఎస్సై– కే.సురేష్ బాబు శ్రీశైలం నందు ఉగాది బందోబస్త్ విధులలో వున్నందున ఈ రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమమును పాములపాడు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్– ఎస్.అల్లబకాష్ మరియు పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్– ఎ.ఖాజా అధర్వములో నిర్వహించడం జరిగింది.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం



**పాములపాడుమార్చి–29పల్లె వెలుగు** – తెలుగుదేశం పార్టీ ఆవిరావే దినోత్సవ సందర్భంగా పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, మాద్ర.శివానంద రెడ్డి, నందికొట్కూరు శాషనసభ్యులు గిత్త.జయసూర్య ఆదేశాల మేరకు పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేయడం జరిగింది. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో వేంపెంట గ్రామ టిడిపి నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ, మాజీ సర్పంచ్ జంబి.రత్నమ్మ, ఎస్.ఆది రెడ్డి, లెనిన్ బాబు, కంభం.మోహన్ గౌడ్, బాలస్వామి, నెమలి రమణారెడ్డి, గంటా.రమేష్, వై.దానమయ్య, మల్లికార్జున నాయుడు, డి.జనార్దన్ నాయక్, ఇశ్రాయేలు, అర్జున్, కిరణ్, అరుణ్ కుమార్, భూషణం, కృష?, సుబ్బరాయుడు, గంట.మధు సుధాకర్, శ్రీనివాసులు, నాగరాజు, రంగన్న, చాకలి వెంకటసుబ్బయ్య, నాయక్, ఏసేపు, శంకర్, రాములు, విక్రమ్ గౌడ్, దర్గయ్య, వెంకటేశ్వర్లు, నాగరాజు, శివ, రామసుబ్బయ్య, చంద్రశేఖర్ గౌడ్, నెమలి ఆచారి, తిరుపతిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, రామ్మోహన్ రెడ్డి, మీరావలి, సోమని, నాయకులు అబ్రహం, హరిక ృష?, నాయక్, నులక నాగరాజు, ఎన్.నవీన్, కె.మధు, తదితర గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొలిచేవారికి కొంగుబంగారం. ఉరుకుంద శ్రీఈరన్నస్వామి

**మంత్రాలయం మార్చి29 (మంత్రాలయం మార్చి29)** కర్నూలుజిల్లా కౌతాళంలోని ఉరుకుందలో వెలసిన శ్రీఈరన్నస్వామి భక్తులపాలిట కొంగుబంగారంగా వరాలు ఇవ్వడం జరుగుతుందని ఆలయ అర్చకులు శివన్న స్వామి తెలిపారు. శనివారమైన మీడియాతో మాట్లాడుతూ కొలిచినవారికి కొలిచినంత అన్నట్టు ఈరన్న స్వామి తనను నమ్ముకున్న వారిని తుది వరకూ కాపాడుతూ ఉన్నారన్నారు . కానీ ఈరన్న స్వామికి ఒక నియమం ఉందని అదేంటంటే ఈరన్న స్వామి ఇంటి దేవుడు అంటే ఇలవేల్పుగా ఉన్న వారు మాత్రమే ఇక్కడి గుడికి రావాలని లేదంటే స్వామి వెంటబడతాడని ప్రతీతి. ఒకవేళ ఈరన్న స్వామి ఇంటి దేవుడు కాకపోయినా ఇక్కడి గుడికి వస్తే ప్రతి ఏటా ఉరుకుందలోని ఈ ఆలయానికి రావల్సి ఉంటుంది . జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఉరుకుంద గ్రామంలో వెలసిన ఈరన్న స్వామికి (నరసింహస్వామి) ప్రతి ఏటా శ్రావణ మాస ఉత్సవాలు నెల రోజులపాటు అంగరంగ వైభవంగా జరుగుతాయని శివన్న స్వామి తెలిపారు. ఉత్సవాలలో ఒక్క ఆంధ్ర రాష్ట్రం నుండే కాక, కరా?టక, తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్ర వంటి సుదూర ప్రాంతాల నుండి లక్షలాదిగా భక్తులు తరలివస్తారు. ఈరన్న స్వామిని మహా శక్తి గల దేవుడిగా 16–17 శతాబ్దపు మధ్యకాలంలో సిద్ధ పురుషుడు ఈరన్న స్వామి తన అంతిమ సమయాన్ని ఇక్కడే గడిపాడు. నిప్పులాంటి దేవుడుగా నీరాజనాలు అందుకుంటున్నాడు. అశ్వత్థ రూపమైన నరసింహస్వామి ప్రభావం వల్ల క్షేత్రం మహిమాన్వితంగా మారింది. వీరభద్రాంశంతో జన్మించిన సిద్ధ పురుషుడు, శివయోగి ఉరుకుంద ఈరన్న స్వామి ఇంతటి మహాయోగి నిలిచిన దివ్య స్థలమే ఉరుకుంద క్షేత్రమని ఆలయ అర్చకులు శివన్న స్వామి



వివరించారు. ఉరుకుందలో శనివారం జరిగిన పూజ కైంకర్యాలలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అభిషేకం కార్యక్రమంలో మాజీ పాలకమండలి సభ్యులు రెడ్డి గీత, లక్ష్మిరెడ్డి, ఉల్లి నరసింహులు, విజయంత్ రెడ్డి, మల్లికార్జునరెడ్డి అర్చకులు శివన్న స్వామి పాల్గొన్నారు

## పకృతి వ్యవసాయంపై కన్వర్జెన్సీ సమావేశం.



**నందికొట్కూర్ మార్చి 29( పల్లె వెలుగు)** నందికొట్కూరు పట్టణంలోని మండల వ్యవసాయ కార్యాలయం ఆత్మ భవన్ హాల్ నందు శనివారం మండల వ్యవసాయ అధికారి షేక్షావలి అధ్యక్షతన వెలుగు శాఖ సిబ్బందితో పకృతి వ్యవసాయ ము పై కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పకృతి వ్యవసాయంలో భాగంగా తొమ్మిది సూత్రాలు కార్యాచరణ పై సుదీర్ఘ చర్చ కొనసాగించారు. అంతేకాకుండా పిఎండిఎస్, ఏటీఎం, ఏ గ్రేడ్ పంటలు వేసి నిరంతర ఆదాయ పంటలు వేసేలా రైతులను ప్రోత్సహించి , భూములను సారవంతం చేసుకుని వారికీ అవగాహన కల్పించాలని మండల వ్యవసాయ అధికారి షేక్షావలి సిబ్బందికి వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు పకృతి వ్యవసాయం చేయడం వలన కలిగే లాభాలను వివరిస్తూ వాటిని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కనీసం భూమి లేని వారు పెరటి తోటలు వేయాలని, పకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి పంటలు పండించడం వలన కలిగే ఉపయోగాలను సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వెలుగు శాఖ జిల్లా సమైక్య అధ్యక్షురాలు మార్తమ్మ ఇంటి ఆవరణంలో 8 సెంట్లు స్థలములో పకృతి వ్యవసాయంలో బాగా కిచెన్ గార్డెన్ చేస్తున్న వారి అనుభవాలను వివరించారు. రైతులు పకృతి వ్యవసాయం చేసే విధంగా అవగాహన కల్పించి ఆరోగ్యకరమైన పంటలు పండించాలని ఆయన రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం శ్రీనివాసులు, జిల్లా సమైక్య అధ్యక్షురాలు మార్తమ్మ, వెలుగు సీసీలు, వి ఏ ఏ లు, వి ఏ ఏ ఓ లు, ఎన్ ఎఫ్ ఏ నరేంద్ర, రవీంద్ర, అయ్య స్వామి, యూనిట్ ఇంచార్జ్ కలి ముల్లా, పరమేష్, పకృతి వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు,







**ఆత్మకూరుమార్చి 29 పల్లె వెలుగు** ఆత్మకూరులో ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిరావే దినోత్సవవేడుకలు ఘనంగానిర్వహించారు,శ్రీశైలంనియోజకవర్గంఎమ్మెల్యేబుడ్డా రాజశేఖర రెడ్డిముఖ్య అతిథిగా హాజరై గౌడ్ సెంటర్లో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించి, జెండా ఎగరవేశారు,తెలుగుదేశం పార్టీ ఆవిరావేం అవశ్యకత పై ప్రత్యేక వీడియో ప్రదర్శనఅలాగే సీనియర్ టిడిపి కార్యకర్తలను సన్మానించి, వారి సేవలనుమరువలేమన్నారు,కార్యకర్తలే అధినేతలు అనే సిద్ధాంతంతో కోటి మంది టీడీపీ కార్యకర్తల సంక్షేమం, అభివృద్ధికి బాటలు వేసిన యువ నాయకుడు నారా లోకేష్.బాబుతెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం. పార్టీ సాధించిన ప్రతి విజయం వెనుక కార్యకర్తల కష్టం ఉంది. అందుకే కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తోంది ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు, పోలవరం, అమరావతి నిర్మాణం, రైతుల సంక్షేమం, సైబరాబాద్ ఏర్పాటుతో ఐటీ విప్లవం.. పరిశ్రమల ఏర్పాటుతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు, కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు,

## ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన.. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





**భీమవరం చీఫ్ బ్యూరో మార్చి 29 పల్లె వెలుగు** భీమవరం పి.పి రోడ్డులోని ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోడౌన్స్ లో ఈవీఎం యంత్రాలు, వివిప్యాట్ లను భద్రపరిచిన గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి శనివారం తనిఖీ చేశారు. గోడౌన్‌కు వేసిన సీళ్లను ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిష్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ఎప్పటి కప్పుడు ఈవీఎం, వీవీప్యాట్ గోదాంను క్షుణ?ంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవీఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ తనిఖీ జరిగింది. ఈ సందర్భంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, ఇన్చార్జి ఎలక్షన్ సూపరింటెండెంట్ మద్రాపు సన్యాసిరావు, బీఎస్పీ పార్టీ ప్రతినిధి ఎం.రతన్ రాజు, టిడిపి పార్టీ ప్రతినిధి మరపట్ల శ్యాంబాబు, సిపిఎం పార్టీ ప్రతినిధులు జె ఎన్ వి గోపాలం, బి.వాసుదేవరావు, జనసేన పార్టీ ప్రతినిధి బి.జయ శివ, తదితరులు పాల్గొన్నారు

# లేసు అల్లికలు ప్రపంచంలోనే మేటిగా మంచి నాణ్యతగా తయారు చేయండి







## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**నరసాపురం చీఫ్ బ్యూరో : మార్చి 29 పల్లె వెలుగు** లేసు అల్లికలు ప్రపంచంలోనే నేటిగా నిలిచేలా తయారు మేటిగా నిలిచేలా మంచి నాణ్యతతో తయారుచేస్తే, మెరుగైన మార్కెటింగ్ లభిస్తుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శనివారం నరసాపురం మండలం రుస్తుం బాధ గ్రామంలోని సీతారాంపురం లేస్ పార్కును జిల్లా కలెక్టర్ చదరవాడ నాగరాణి సందర్శించారు. ఎగుమతులు, దిగుమతులు కార్యకలాపాలు నిర్వహించే బాంబే ఎగ్జిమ్ బ్యాంకు సౌజన్యంతో లేస్ అల్లికదారులకు మెరుగైన శిక్షణను కల్పించి, శిక్షణను పూర్తి చేసుకున్నవారికి సర్టిఫికెట్లు అందించే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత లేస్ పార్క్ నందు ఏర్పాటుచేసిన లేసు అల్లికలలో నైపుణ్యాన్ని పెంపొందించే శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు. నేటి నుండి ప్రారంభించిన తొలి బ్యాచ్ లో 20 మంది మహిళలకు లేసు అల్లికలలో శిక్షణను ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం ఎగ్జిమ్ బ్యాంక్స్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన అవుట్ రీచ్ – కమ్ – కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాం కార్యక్రమానికి హాజరై ఇప్పటికే లేసు అల్లికల నందు శిక్షణ పొందిన మహిళలను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ నిత్యము ఉపయోగించే వస్తువులను లేసు ఉత్పత్తులతో తయారు చేస్తే మార్కెటింగ్ బాగుంటుందని సూచించారు. ఎక్కడో బాంబేలో ఉండే ఎగ్జిమ్ బ్యాంక్ నరసాపురం లోని మన లేసు ఉత్పత్తులను ఎంపిక చేసుకొని శిక్షణ, మార్కెటింగ్ అందించడానికి ముందుకు రావడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ఇప్పటికే నరసాపురం లేసుకు దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చే జిఐ గుర్తింపు సర్టిఫికెట్ను పొందడం జరిగిందన్నారు. గుర్తింపుకు కొదవలేదని అయితే నాణ్యతతో కూడిన నిత్యవసర వస్తువుల వినియోగ అల్లికలకు మంచి మార్కెటింగ్ ఉంటుందని, తద్వారా మంచి ఆదాయం కూడా లభిస్తుంది అన్నారు. ఆధునిక టెక్నాలజీతో ఇప్పటివరకు మీరందరూ శిక్షణను తీసుకున్నారని, అల్లికకు రంగు దారాల ఎంపికలో నైపుణ్యం చూపించాలన్నారు. జిల్లా యంత్రాంగం పరంగా మీకు అవసరమైన సహాయ సహకారాలను ఎల్లప్పుడూ అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. చివరిగా శిక్షణ పూర్తి చేసుకున్న లేసు అల్లికదారులకు సర్టిఫికెట్లను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, లవ్లీ హుడ్స్ డిపిఎం మరియు లేస్ పార్క్ మేనేజర్ ఎస్.కుసుమకుమారి, ఎగ్జిమ్ బ్యాంక్ జనరల్ మేనేజర్ ధర్మేంద్ర సచాన్, చీఫ్ మేనేజర్ కౌశలాల్ గిరి, ఏటీడీసీ ప్రిన్సిపాల్ బి.విజయలక్ష్మి, సర్పంచ్ ఎం.భారతి, తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామం లో పార్కింగ్ నడుపుటకు వేలం పాట :అడ్మిన్ ప్రసాద్ రెడ్డి

**అనంతపురం అర్బన్ మార్చ్ 29 తెలుగు దినపత్రిక** అనంతపురంలోని శిల్పారామంలో ఏప్రిల్1వ తేదీన పార్కింగ్ నడుపుటకు వేలంపాట నిర్వహిస్తున్నామని శిల్పారామం పరిపాలన అధికారి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలవారు ఈ నెల 30వ తేదీ సాయంత్రం 3 గంటల నుంచి 4:00 శిల్పారామం కార్యాలయంలో నిర్వహించే టెండర్లలో తెలియజేశారు.

## జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని రెవెన్యూ భవన్ లో ఉగాది వేడుకలు నిర్వహిస్తున్నాం :జిల్లా కలెక్టర్

**అనంతపురం అర్బన్ మార్చి 29 పల్లె వెలుగు**

అనంతపురం కలెక్టర్ కార్యాలయంలోని రెవెన్యూ భవనం లో ‘ శ్రీ విశ్వాసు’ నామ వేడుకలు 2025 కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమం ఉదయం 10 గంటలకు మొదలవుతుందని అన్నారు. ఈ ఉగాది వేడుకలకు జిల్లా స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధుల వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు.

# ఉగాది సందర్భంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు..

**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 29 పల్లె వెలుగు** ఉగాది ఉత్సవాల సందర్భంగా శ్రీశైలం క్షేత్రానికి ఆళ్లగడ్డ ఆర్టీసీ డిపో నుండి మూడు ప్రత్యేక సర్వీసులను నడుపుతున్నట్లు డిపో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) శ్రీనివాసులు తెలిపారు. మీడియ తో ఆయన మాట్లాడుతూ రాజధాని లో జరుగుతున్న %ూ%4 సర్వేకు సంబంధించి విజయవాడకు 1 స్పెషల్ బస్సు, పండుగ రద్దీ ద ృష్ట్యా హైదరాబాదుకు 2 బస్సు సర్వీసులను నడుపుతున్నట్లు అయన తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసులు తెలిపారు.

# ఆదివారం జరిగే పి -4 ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా నుండి తరలి రావాలి జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి

భీమవరం: చీఫ్ బ్యూరోమార్చి 29 పల్లె వెలుగు

అమరావతిలో ఆదివారం జరిగే పి-4 ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా నుండి పెద్ద ఎత్తున భాగస్వామ్యం ఉండేలా చూడాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నుండి ఆదివారం అమరావతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్న పి-4 కార్యక్రమానికి పశ్చిమగోదావరి జిల్లా నుండి రైతులు, విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల మహిళలు జిల్లా నుండి హాజరుకానున్నట్లు చెప్పారు. ఈ సందరరేగా వ్యవసాయ, డి ఆర్ డి ఎ, పరిశ్రమల, మత్స్య, ఎస్సీ, బీసీ, సంక్షేమ, మెప్మా, విద్యాశాఖల అధికారులు మరియు మున్సిపల్ కమిషనర్లు, ఎం పి డి వో లతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు,

ఈ సందరరేగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతిలో ప్రారంభించనున్న పి-4 కార్యక్రమానికి హాజరయ్యే వారికిఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. వారికి త్రాగునీరు, అల్పాహారం, భోజనం తప్పనిసరిగా అందించాలని అన్నారు. వేసవి ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున బస్సుల్లో త్రాగునీటితో పాటు, ఓ ఆర్ ఎస్, మజ్జిగ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. భీమవరం, తాడేపల్లిగూడెం, తణుకు, పాలకొల్లు, నరసాపురం, ఉండి, నియోజకవర్గాల నుండి రెండు బస్సులు చొప్పున, ఆచంట నియోజకవర్గం నుండి ఒక బస్సు మొత్తం 13 బస్సులను స్థానికంగా తెలియజేసిన పాయింట్ నుండి బయలుదేరడానికి సిద్ధం చేయాలన్నారు. ఉదయం 10:30 కి బస్సులు బయలుదేరేలా చూసుకోవాలని మధ్యాహ్నం 2.30 గంటల లోపుగా అమరావతి చేరుకునేలా అధికారులందరూ చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి బస్సులో ఒక లైజనింగ్ ఆఫీసర్, ఒక ఏఎన్ఎం, ఒక కానిస్టేబుల్, డిఆర్డిఏ నుండి ఒక సి.సి తప్పనిసరి వెళ్లాలని అన్నారు. బస్సులు బయలుదేరిన సమయం నుండి తిరిగి మరల వచ్చేవరకు సంబంధిత శాఖల అధికారులదే పూర్తి బాధ్యత అన్నారు. సంబంధిత శాఖ అధికారులు అందరూ సమన్వయంతో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్. వెంకటేశ్వరరావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, డి ఈ ఓ ఇ .నారాయణ,జిల్లా లేబర్ ఆఫీసర్ ఏ.లక్ష్మి, సిపిఓ కె.శ్రీనివాసరావు, జిల్లా మత్స్య శాఖ



అధికారి ఆర్ వి ఎస్ ప్రసాద్, ఏపీఎస్ ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ బాలసుబ్రమణ్యం, ఏపీ డి శ్రీనివాస్, మెప్మా డిస్టిక్ కోఆర్డినేటర్ సిహెచ్ నాని బాబు, డి టి ఎం సన్యాసిరావు, భీమవరం వన్ టౌన్ ఎస్ ఐ ఎం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయ దారుల అరెస్టు

## నాలుగో పట్టణ సీఐ మధుసూదన్ గౌడ్



కర్నూలు పల్లె వెలుగు ....కర్నూలు నాలుగోవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధి లోని కల్లూర్ శరీన్ నగర్ పార్క్ లోని వాటర్ బ్యాంక్ దగ్గర గంజాయి అమ్ముతున్న వ్యక్తులను అరెస్ట్ చేశామని నాలుగో పట్టణ సీఐ మసూద్ గౌడ్ అన్నారు. కర్నూలు జిల్లా ఎస్పీ ఎస్పీ ఉత్తర్వుల మేరకు కర్నూలు %×ఎ% టౌన్ పోలీసు స్టేషన్ పరిధి లో గంజాయి అమ్మడం గాని, రవాణా చేయడం లేదా కొనడం లాంటి కార్యకలాపాలు నిరోదించడం లో భాగముగా నిన్న రాత్రి రాబడిన సమాచారం మేరకు శరీన్ నగర్ లోని పార్క్ నందు గల వాటర్ ట్యాంక్ కింద 1) చిగుర్ల చిన్ని నరసింహులు ఏ చిన్ని తండ్రి పేరు నడిపి రంగ స్వామి, చెందు నగర్, ఓల్డ్ కల్లూర్, కర్నూలు 2) తన పేరు %గా%. రంగనాయకులు తండ్రి మహాదేవులు, వయస్సు 24 సం. రాలు, %ఎ/శీ ఎ.చీశీ%.7-119-14. బళ్ళారి చౌరస్తా, కర్నూలు: 3) %జ%. పవన్ తండ్రి శివప్ప, వయస్సు 25 సం. రాలు, %తీ/శీ ఎ.చీశీ%.72/34(1), ఊరు వాకిలి దగ్గర, కల్లూర్, కర్నూలు 4) పిక్ ఇస్మాయిల్ చంద్రి షేక్ 2. 2 27 20. 0, 1/0 %ఎ.చీశీ. 77/136-1-ూ%-3-2-6, మరియు 5) %ఖ%. క ృష? తండ్రి నాగరాజు, వయస్సు, 23 నిం, రాలు, %తీ/శీ ఎ.చీశీ%.81/15, క ృష? నగర్, కర్నూల్ గంజాయిని చిన్న చిన్న పొట్లాలలో పెట్టి అమ్మడానికి చేసే ప్రయత్నం లో ఉండగా కర్నూలు నాలగవ పట్టణ ఇన్స్పెక్టర్ మధు సుదన్ గౌడ్, గోపీనాథ్, చంద్రశేఖర్ రెడ్డి సమీర్ భాష. సబ్-ఇన్స్పెక్టర్ , సిబ్బంది తో పాటు గెజెటెడ్ అధికారి గురు స్వామి రెడ్డి మరియు ప్రభుత్వ అధికారుల సమక్షం లో దాడి చేసి వారి నుండి 2.7 %ఎస్త్ర% ల గంజాయి ని స్వాదీనపరచుకొని, వారిని రిమాండ్ చేయడమైనదని, ఇంకా ముగ్గురు వ్యక్తులు పరారీలో ఉన్నారని నాలగవ పట్టణ ఇన్స్పెక్టర్ తెలిపినాడు.అనంతరం నాలగవ పట్టణ ఇన్స్పెక్టర్ మధుసూదన్ గౌడ్ ప్రజలను ముఖ్యముగా యువత ను మత్తు పదార్థాలయిన సారా, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరముగా ఉండాలనీ, మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరినారు. ఎవరయినా మత్తు పదార్థాలు అమ్మితే చట్టపరముగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినారు.

# మైనార్టీలకు పెద్దపీట వేసిన కూటమి ప్రభుత్వం







## 2,000 మంది నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందచేసిన మంత్రి సవిత

## కూటమి ప్రభుత్వంతోనే మైనార్టీలకు సంక్షేమ%శీ%, అభివృద్ధి

## అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ప్రతి ఏటా ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముస్లింలకు రంజాన్ తోఫా ని

## అందజేస్తున్న మంత్రి సవిత

అనంతపురంపెనుకొండ. చీఫ్ బ్యూరో మార్చి 29పల్లె వెలుగు మైనార్టీలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని మంత్రి సవిత అన్నారు. పెనుకొండలోని క్యాంపు కార్యాలయం నందు పెనుకొండ పట్టణంలోని 2,000 మంది నిరుపేద ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ పండుగ సందరరేగా %వా==% చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫాను అందజేసిన లిరాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత. ఈ సందరరేగా మంత్రి సవిత మాట్లాడుతూ అధికారం ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ప్రతి ఏటా మా నాన్న ఎస్ రామచంద్ర రెడ్డి పేరు మీద ఏర్పాటు చేసిన ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ముస్లింలకు రంజాన్ తోఫా అందజేస్తున్నామని మంత్రి సవిత అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మైనార్టీలకు అభివ ృద్ధికి పెద్ద పీట వేశారని, మైనార్టీలకు ఇచ్చిన మాట ప్రకారం చంద్రబాబు నిలబెట్టుకున్నారని మంత్రి సవిత అన్నారు.బడ్జెట్లో 5,434 కోట్లు కేటాయించిందని మంత్రి సవిత అన్నారు. పిఎం జన్ వికాస్ కోసం 560 కోట్లు ముస్లిం మైనార్టీల స్వయం ఉపాధి కోసం 173 కోట్లు ఇమామ్లు మౌజముల వేతనాలకు 90 కోట్లు ,హజ్ యాత్రికులకు 14 కోట్లు కేటాయించిందన్నారు. ఇమామ్ లకు 10,000 మౌజమ్ లకు5,000 రూపాయల నెలసరి వేతనం కూడా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేశారని మంత్రి తెలిపారు. ముస్లిం మైనారిటీ కు జగన్మోహన్ రెడ్డి మోసం చేశారని గత ఐదేళ్లలో ఇమాములు మౌజములకు మసీదు మదరసాలకు ఇవ్వాల్సిన నిధులు కూడా మంజూరు చేయలేదని తెలిపారు. 2014 -19 టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన రంజాన్ తోఫా,మైనారిటీ కార్పొరేషన్ నిధులు వైసిపి ప్రభుత్వం రద్దు చేశారన్నారు..ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# తుది అంకానికి పన్ను వసూళ్లు

## శనివారం ఒక్క రోజే రూ.2.44 కోట్ల పన్ను వసూళ్లు

## 50% వడ్డీ రాయితీ వినియోగానికి మిగిలింది రెండు రోజులే

## బకాయిదారులు ఆలస్యం చేయకుండా పన్నులు సత్వరమే చెల్లించాలి

## నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు వెల్లడి



కర్నూలు పల్లె వెలుగు.. కర్నూలు నగరపాలక సంస్థ పన్ను వసూళ్లను విస ృతం చేసింది. ఈ నెల 31తో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో, ఆస్తి పన్నులు, తాగునీటి కొళాయి ఛార్జీల వసూళ్లు విస ృతం చేపట్టారు. మొండి బకాయిదారులపై కఠినంగా వ్యవహరిస్తూ, షాపులు సీజ్, తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రికార్డు స్థాయిలో ఆస్తి, ఖాళీ స్థలం పన్నులు మంగళవారం ఒక్కరోజే రూ.2.18 కోట్లు వసూలు అయినట్లు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే తాగునీటి కొళాయి చార్జీలు రూ.26 లక్షలు వసూలు చేసినట్లు కమిషనర్ పేర్కొన్నారు. మిగిలిన బకాయిదారులు జాప్యం చేయకుండా సత్వరమే పన్నులను చెల్లించాలని, 50% వడ్డీ రాయితీ సోమవారంతో ముగుస్తుందని పేర్కొన్నారు. ఆది, సోమవారాల్లో ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు నగరపాలక కార్యాలయంలోని పన్ను వసూళ్ళ కేంద్రంతో పాటు ప్రత్యేక కౌంటర్లు తెరిచే ఉంటాయన్నారు.

# మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేబుడ్డా,



ఆత్మకూరు మార్చి 29 పల్లె వెలుగు ఆత్మకూరులోమున్సిపల్ కార్యాలయంలోమున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా అధ్యక్షతన నిర్వహించి సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యేబుడ్డారాజశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తన వంతుక ృషిచేస్తానన్నారు హాజరుకాని వైసీపీ కౌన్సిలర్స్ సభ్యులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు, గత వైసీపీ ప్రభుత్వంలో మున్సిపాలిటీని అధోగతి పాలు చేశారు. టిడిపి హయంలో స్థలం, నిధులు మంజూరు చేస్తే ఐదేళ్లలో కనీసం మున్సిపల్ ఆఫీస్ కూడా కట్టుకోలేకపోయారు.. మున్సిపాలిటీ అభివ ృద్ధి పనులకు సహకరించరు కానీ కమిషన్లు అడుగుతారా అంటూ వైసీపీ కౌన్సిలర్లపై ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి,మండి పడ్డారు,పట్టణ అభివ ృద్ధి పనులపై చర్చించి, ఆమోదం, సూచనలు చెయ్యాల్సిన వైసీపీ కౌన్సిల్ సభ్యులు. సమావేశాలకు హాజరుకాకుండా చైర్మన్ పీఠంపై పదవి కాంక్షతో విహారయత్రాలు వెళ్లారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు, సొంతపార్టీ మహిళా చైర్ పర్సన్ ను గద్దె దించేందుకు వైసీపీ కౌన్సిల్, నేతలు చేస్తున్న కుట్రలపై ఆగ్రహం.. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన 8నెలల్లోనే మున్సిపాలిటీకి రూ.3కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేసిన ఘనత తమదని వెల్లడి.. మరో రూ.2కోట్ల విడుదలకు మున్సిపల్ మంత్రి అంగీకారం. మున్సిపల్ సమావేశానికి హాజరై అజెండా ఆమోదానికి సహకరించిన కౌనిలర్లను అభినందించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్.కమిషనర్, రమేష్ బాబు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు,

# ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

## బడుగు బలహీన వర్గాల ఆకాంక్ష నెరవేర్చే ఏకైక పార్టీ టిడిపి పార్టీ.

## ఎమ్మెల్యే గిత్త జయసూర్య



నందికొట్కూర్ మార్చి 29( పల్లె వెలుగు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో బొడుగు బలహీన వర్గాల సంక్షేమ స్థాపన ధ్యేయంగా స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు తెలుగు ప్రజల గుండెచప్పుడుగా తెలుగుదేశం పార్టీని 1982 సంవత్సరంలో స్థాపించి నేటికి 43 సంవత్సరాల ఆవిరావే వేడుకలను టిడిపి జరుపుకుంటుంది అంటే ఆ పార్టీపై ప్రజలకు ఉన్న నమ్మకం విశ్వాసమేనని ఎమ్మెల్యే గిత్త జయసూర్య పేర్కొన్నారు. అదేవిధంగా నాటి స్వర్గీయ ఎన్.టి.రామారావు ఆశయాలను ఆదర్శంగా తీసుకొని టిడిపి అధినేత సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రజల మనసులో నిలిచిపోయే సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివ ృద్ధికి క ృషి చేసిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. శనివారం నందికొట్కూరు పట్టణంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఆధ్వర్యంలో పటేల్ సెంటర్ నందు టిడిపి 43వ ఆవిరవే దినోత్సవ వేడుకలను జెండా ఎగరవేస్తూ కార్యకర్తల నాయకులు నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం మహనీయులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాలకు ఎమ్మెల్యే పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభ వేదికలో టిడిపి ఆవిరావేం నుంచి నాటి స్వర్గీయ ఎన్టీ రామారావు పేదల కోసం రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని అమలు వంటి కార్యక్రమాలతో పాటుగా నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన సంక్షేమ పథకాలను, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివ ృద్ధి నిర్మాణం కోసం వారు చేసిన క ృషిని వివరిస్తూ పార్టీ రిలీజ్ చేసిన వీడియోను చిత్ర ప్రదర్శన చేశారు. నేడు రాష్ట్రాన్ని అభివ ృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తూ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం క ృషి చేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ఎమ్మెల్యే గిత్తజయ సూర్య కార్యకర్తలకు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బాని, టిడిపి సీనియర్ నాయకులు మండ్రా సురేంద్ర నాథ్ రెడ్డి,కౌన్సిలర్స్ చిన్న రాజు, భాస్కర్ రెడ్డి, జాకీర్ హుస్సేన్, క్లస్టర్ ఇంచార్జెస్ ముర్తుజవాలి, లాయర్ జాకీర్ హుస్సేన్, టిడిపి నాయకులు పలు చాని మహేశ్వర్ రెడ్డి, నిమ్మకాయల మోహన్, పి రమేష్, మల్లికార్జున్ రెడ్డి, రవీంద్ర, ఆర్ట్ శ్రీనువాసులు, పగడం సోమశేఖర్ , తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మద్దిలేటి, మహిళ నాయకురాలు డాక్టర్ వనజ, డాక్టర్ మీనాక్షి, తెలుగు యువత పట్టణ అధ్యక్షులు ప్రభు కుమార్, ప్రేమ్ కుమార్ , ప్రేమ్ లాల్, చిన్న వంశీ, ఏబీయం పాలెం 22వ వార్డు ఇంచార్జ సన్నీ, టిడిపి నాయకులు కాటే పోగు జాన్, ఎస్సీ సెల్ పట్టణ ప్రధాన కార్యదర్శి అధ్యక్షులు నిమ్మకాయల రాజు, బొల్లెద్దుల రాజన్న, నాయకులు ప్రవీణ్ రగడ, సతీష్ కుమార్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పసుల శ్రీనివాసులు నాయుడు,23వ వార్డు ఇంచార్జ్ అయ్య రాజు, ఏబీయం పాలెం సంఘ పెద్ద లు మహేష్,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఉగాది ప్రత్యేక పూజలు



బనగానపల్లె మార్చి 29 పల్లె వెలుగు బనగానపల్లె పట్టణ రవలకొండపై వెలసిన శ్రీ శ్రీ శ్రీ చెంచులక్ష్మి సమేత పావన నరసింహ స్వామి దేవస్థానం నందు ఉగాది పర్వదినాన ప్రత్యేక పూజలు అభిషేకాలు కుంకుమార్చనలు మరియు తులసీదళాలతో అర్చనలు మొదలైనవి జరుగునని ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, ధర్మకర్త, విశ్వహిందూ పరిషత్ ప్రచారకులు మరియు ప్రధాన అర్చకులు అయినటువంటి బాలిశెట్టి పావన నరసింహమూర్తి తెలియజేశారు. శనివారం ఆయన ప్రజలందరికి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఈ దేవాలయం ఎవరికీ సంబంధించింది కాదు. దీనికి ఒక ట్రస్టు నియమించడం జరిగింది. ఇందులో 9 మంది సభ్యులు ఉన్నారు. ఈ దేవస్థానానికి శ్రీమతి శ్వేతా ని వారసురాలుగా ట్రస్టులోనే రిజిస్టర్ చేయబడినది. కొంతమంది మేము ఆ దేవస్థానం నందు సభ్యులని చెప్పుకుంటున్నారు వాళ్లు సభ్యులు కాదు. ఇది భక్తులకు అందరికీ అంకితము చేయబడినటువంటి దేవస్థానం. ఇందులో కొంతమంది చందాలు ఇచ్చి ఉన్నారు వాళ్లకు వెనుకకు ఇచ్చినాము. కావున మనం దేవస్థానంలోకి రావాలి మిగతా దేవస్థానాలు మాదిరిగానే, చెప్పులు దేవస్థానం లోనికి వేసుకొని రాకూడదు. అని అన్నారు,

# నంద్యాల మున్సిపాలిటీ అవినీతిపై తక్షణ చర్యలు తీసుకోవాలి

## ఎస్డిపిఐ డిమాండ్




నంద్యాల వ్యవసాయ విలేఖరి మార్చి 29::- గత కొన్ని నెలలుగా అవినీతి ఆరోపణలలో విధులు నిర్వహిస్తున్న నంద్యాల మున్సిపల్ కమిషనర్ మరియు మున్సిపల్ సిబ్బంది అవినీతి అక్రమాల అడ్డగా నంద్యాల మున్సిపాలిటీ 100 సంవత్సరాల చరిత్ర కలిగిన నంద్యాల మున్సిపాలిటీ అవినీతి అక్రమాల ఆరోపణలలో కూడా చరిత్ర స ృష్టిస్తుంది ఎస్డిపిఐ పార్టీ నంద్యాల అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కరిముల్లా మాట్లాడుతూ ఎంతో ఘన చరిత్ర కలిగిన నంద్యాల మున్సిపాలిటీలో అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న నంద్యాల మున్సిపల్ కమిషనర్ మరియు నంద్యాల మున్సిపల్ సిబ్బంది ఇంత కుముందు మనం చూసినట్లయితే నంద్యాల మున్సిపాలిటీలో రెండుసార్లు కీలకమైన ఫైల్లు కాలిపోవడం జరిగింది దాని యొక్క కారణాలు ఇంతవరకు వెలికి తీయలేదు మరియు అది మరవక ముందే మరొకసారి నంద్యాల మున్సిపాలిటీలో ఏడున్నర కోట్ల రూపాయలు అవినీతి జరిగింది ఆ అవినీతిపై ఇంతవరకు స్పష్టత రాలేదు .అదేవిధంగా కొన్ని నెలలుగా నంద్యాల మున్సిపాలిటీ యొక్క సిబ్బంది మున్సిపల్ కమిషనర్ అవినీతి అక్రమాల ఆరోపణలు వస్తున్నాయి,ఇంత ఘన చరిత్ర కలిగిన నంద్యాల మున్సిపాలిటీ పై,కమిషనర్ పై మరియు మునిసిపల్ అధికారులపై అనేక ఆరోపణలు వస్తున్నప్పటికీ కూడా ఇప్పటివరకు వీటిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు .గత కొన్ని రోజుల క్రితం అవినీతి అక్రమాలకు పాలైన మున్సిపాలిటీ సిబ్బందిని జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేసిన విషయం కూడా విధితమే నంద్యాల మున్సిపాలిటీ ఇంత ఘన చరిత్ర కలిగి వుందో అవినీతి, అక్రమాలలో కూడా అంతే ఘన చరిత్ర సాధిస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలలో ఎంతో పేరు ప్రఖ్యాత చరిత్ర కలిగిన నంద్యాల మున్సిపాలిటీలో అనేక అవినీతి కార్యక్రమాలు అక్రమాలు జరిగినప్పటికీ కూడా ప్రజా ప్రతినిధులు,అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. నంద్యాల మున్సిపాలిటీ జరుగుతున్న అవినీతిపై అక్రమాలపై అధికారుల పనితీరుపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కమిషనర్ మరియు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే చర్యలు తీసుకుని పక్షంలో ఎస్డిపిఐ ఆధ్వర్యంలో నంద్యాల మున్సిపాలిటీ మరియు మున్సిపల్ కమిషనర్ అక్రమాలపై అవినీతిపై దశల వారి ప్రజా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

# పేద ముస్లిం మహిళలకు చీరల పంపిణీ



పల్లె వెలుగు మార్చి 29 పవిత్ర రంజాన్ మాసం సందరరేగా డోన్ పట్టణం పేద ముస్లిం మహిళలకు శనివారం మహిళా అధ్యక్షురాలు షమీం బేగం చీరలు పంపిణీ చేశారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ ముస్లింలు ప్రతి ఒక్కరూ రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో పేద ముస్లిం మహిళలను గుర్తించి 50 మందికి పైగా తన వంతు సాయం గా చీరలు, రెండు కేజీల గోధుమలు పంపిణీ చేశారు.

## ఆళ్లగడ్డలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

### ఎన్టీఆర్ ను మన ఆళ్లగడ్డ ప్రాంత రైతులు ఎప్పటికీ మరిచిపోరు : ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 29 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ నియోజకవర్గంలో టీడీపీ ఆవిరావే దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఆళ్లగడ్డలో టీడీపీ ఆవిరావే దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1982వ సంవత్సరం మార్చి నెలలో ఇదే రోజున టీడీపీ పార్టీ ఆవిరావేం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిరవేంచి 42 సంవత్సరాలు పూర్తిచేసుకుని 43వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా నియోజకవర్గంలోని కార్యకర్తలు టిడిపి నాయకులు అందరికీ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివంగత ఎన్టీ రామారావు వారి వల్ల ఆళ్లగడ్డ ప్రజలు రైతులు చాలా సంతోషంగా ఉన్నారని మహానుభావుడు ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలుగుగంగా ప్రాజెక్టు మన ఆళ్లగడ్డ ప్రాంతం లేకుంటే ఆళ్లగడ్డలో రైతు అనే వారే లేకుండా ఉండేవారని ఫ్రాక్షనిజం తోనే జీవితాలు ఉండేవని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు చరిత్రలో ఎన్టీఆర్ పేరు సువర? అక్షరాలతో లిఖించబడిందని ఆయనను ఎవరు కూడా మరువజాలరని ఆమె అన్నారు

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



**ఉదయగిరి మార్చి 29 పల్లె వెలుగు :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం లో టిడిపి 43 వ ఆవిరావేం దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.. వింజమూరు లో వున్న ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో 8 మండలాల కన్వీనర్లు ముఖ్య నాయకులు , బీజేపీ జిల్లా నాయకుల సమక్షంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.. అంతకు ముందు వరికుంట పాడులో పార్టీ జెండా ఆవిష్కరించిన కాకర్ల పేదల పక్షాన నిలిచిన పార్టీ టిడిపి అని దానికి అధ్యుడు ఎన్టీఆర్ అని ఆయన తెలుగు ప్రజలు ఉన్నంతకాలం ఆయన చిరస్మరణీయంగా వుంటారని పేర్కొన్నారు..

## ముందస్తు అడ్మిషన్ల చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు:- ఎస్ఎఫ్ఐ

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎద్దు,రాహుల్



**పల్లె వెలుగు ప్రతినిధి మార్చి 29** రాష్ట్రం లో పదో తరగతి పరీక్షలు ఇంకా పూర్తి కాకముందే ప్రొద్దుటూరు పట్టణంలోని ప్రవేట్, కార్పొట్ విద్యాసంస్థల ముందస్తు బహిరంగన అడ్మిషన్లు నిర్వహిస్తున్నారు, కావున వెంటనే విద్యాశాఖ అధికారులు వారిపై చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (%వాఫీ×%) గా డిమాండ్ చేస్తున్నాం, ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎద్దు,రాహుల్ మాట్లాడుతూ. కడప జిల్లాలో అనేక ప్రాంతాల్లో విద్యా విధానంలను, విద్యా హక్కుల చట్టాలను అతిక్రమిస్తూ అడ్మిషన్ చేస్తున్నారు,రాష్ట్రంలో ఇంకా పదో తరగతి పరీక్షలు పూర్తికాకముందే ప్రభుత్వ విద్యా విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు,అందులో భాగంగా పొద్దుటూరు పట్టణంలోని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తున్నారు,పబ్లిక్ గా కరపత్రం వేస్తూ ప్రచారం చేస్తూ విద్యావిధానం కాలరాసే విధంగా అడ్మిషన్లు నిర్వహిస్తున్నారు, వీటి పైన విద్యాశాఖ అధికారులు చాలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం చాలా దారుణం, కావున వారి పైన జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని, భారత విద్యార్థి ఫెడరేషన్ (%వాఫీ×%) గా డిమాండ్ చేస్తున్నాం, అదేవిధంగా జిల్లాలో ప్రభుత్వ నియమ నిబంధనలను ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు పాటించే విధంగా చూడవలసిన బాధ్యత అధికారులకు ఉందని, ప్రభుత్వ నియమాలను అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా రాబోవు రోజుల్లో జిల్లాలో ఉన్న విద్యా సంస్థలు ప్రభుత్వం ఇచ్చే సెలవులు అనుగుణంగా నడుచుకోవాలని కోరుతున్నాం, లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున అన్నలు చేస్తామని డిమాండ్ చేస్తున్నాం, ఈ కార్యక్రమంలో శ్రీహరి,ప్రసన్నకుమార్ పాల్గొన్నారు,

## రైల్వే స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాలు అమర్చాలి. డివైఎఫ్ఐ



**జమ్మలమడుగు పల్లె వెలుగు మార్చి 29** జమ్మలమడుగు పట్టణంలోని స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణంలో సీసీ కెమెరాలు అమర్చాలని,ప్రయాణికుల వాహనాలకు భద్రత చర్యలు చేపట్టాలని %ణ్ఫీ×% జిల్లా కార్యదర్శి వీరణాల.శివకుమార్ తెలిపారు.శనివారం స్థానిక ఎన్జీవో కార్యాలయం నందు విలేఖరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ జమ్మలమడుగు చుట్టుప్రక్కల ప్రాంతాల నుండి జమ్మలమడుగు నుండి విజయవాడ,కడప,ధర్మవరం వంటి ప్రాంతాలకు ఎక్కువ మంది ప్రయాణాలు చేస్తున్నారు అన్నారు.రైలు సమయం కూడా ఉదయం,రాత్రి సమయాలలో వుంది అన్నారు.ప్రజలు ఎక్కువగా ఉద్యోగస్తులు,కాలేజీలకు వెళ్లే విద్యార్థులు కడప కు ఎక్కువగా వెళ్లి వస్తుంటారు అన్నారు.అటువంటి సందర్భలో ద్విచక్ర వాహనాలు రైల్వే స్టేషన్ ఆవరణంలో పార్కింగ్ చేసి వెళుతుంటారు అన్నారు.గత కొన్ని రోజుల క్రితం రైల్వే స్టేషన్లో ద్విచక్ర వాహనాలు దొంగతనాలు కూడా జరిగిన సంఘటనలు వున్నాయని అన్నారు.ప్రయాణికుల భద్రత కూడా సీసీ కెమెరాలు వుంటే ఉపయోగకరంగా వుంటుంది అన్నారు.రైల్వే అధికారులు సమస్యను గుర్తించి సీసీ కెమెరాలు అమర్చాలని,వాహనాల భద్రతకు చర్యలు చేపట్టాలని కోరుతున్నామని అన్నారు.సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్,పట్టణ ఉపాధ్యక్షులు సుబాహాన్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ను కలిసిన బార్ అసోసియేషన్ సభ్యులు..



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 29 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన సీనియర్ న్యాయవాది శివరామిరెడ్డి, ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి శనివారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సత్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన శివరామిరెడ్డి, నరసింహారెడ్డి ఎన్నికైన తనను కలిసిన సభ్యులందరికీ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## భార్గవరామ్ ను కలిసిన బార్ అసోసియేషన్ సభ్యులు..



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 29 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన సీనియర్ న్యాయవాది శివరామిరెడ్డి, ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి శనివారం ఎమ్మెల్యే కార్యాలయంలో టీడీపీ నేత భార్గవ్ రామ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సత్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన శివరామిరెడ్డి, నరసింహారెడ్డి లకు భార్గవ్ రామ్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

## -మంత్రి ఎన్ఎండి ఫరూక్





**నంద్యాల ప్రతినిధి. మార్చి 29 . పల్లె వెలుగు ):** రంజాన్ మాసం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల్లో పెద్ద ఎత్తున ఇఫ్తార్ విందు కార్యక్రమం చేపట్టడం జరిగిందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని స్థానిక మున్సిపల్ టౌన్ హాలులో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ సి.విష?చరణ్, నంద్యాల ఎఎస్పీ మంద జవాలి అలోన్స్, మైనార్టీ సంక్షేమ అధికారి సబిహా పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫరూక్ మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున అన్ని జిల్లాల్లో ఇఫ్తార్ విందు కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనది ఆధ్యాత్మిక లక్ష్య సాధన కోసం ఇస్లాంలో కొన్ని ప్రాథమిక సూత్రాలు పొందు పరచబడ్డాయని, ప్రతి రోజు ముస్లింలు ఐదు పూటలా నమాజ్ చేస్తారన్నారు. ప్రతి విషయంలోను అల్లా పట్ల విశ్వాసం కలిగి ఉండాలన్నారు. రంజాన్ నెలలో కఠోర పద్ధతిలో ఉపవాస దీక్షలో ఉంటారన్నారు. ముస్లిం మైనారిటీకి చెందిన ప్రతి వ్యక్తి తను సంపాదించిన ఆదాయంలో కొంత భాగం పేదలకు పంపిణీ చేస్తారన్నారు. ఈ ప్రాథమిక సూత్రాలను ప్రతి ముస్లిం సోదరులు పాటిస్తారన్నారు. ఈ నెలలో ప్రతి ఒక్క ముస్లిం దీక్ష పాటించే సమయంలో పవిత్రమైన జీవితాన్ని గడిపేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తారని... రంజాన్ నెలలో నెల రోజులు కట్టిన దీక్ష చేపట్టి ఆధ్యాత్మిక స్థితికి చేరుకుంటారని తెలియజేశారు. ఈ రంజాన్ నెల ఎంతో పవిత్రమైనదని అనుకున్న లక్ష్యాన్ని చేదించిన సందర్భంగా చేసుకునే సంబరం లాంటిదని ఆధ్యాత్మికతయే అంతిమ లక్ష్యంగా మనిషి తన జీవనాన్ని కొనసాగించాలి అని తెలియజేశారు. లక్ష్యసాధన అనేది ఓ నిరంతర ప్రక్రియ దీనికి హద్దులు ఏమీ లేవు ప్రాణం ఉన్నంతవరకు సాధ్యమైనంతవరకు ప్రతి ఒక్క ముస్లిం సోదరులు అల్లాహ్ కోసం జీవిస్తూ శాంతియుత జీవనం గడుపుతారని తెలియజేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాసంలో ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు అంటే ఐకమత్యంగా, సామరస్యంగా జరుపుకోవాలన్నారు. జిల్లాలో మైనారిటీ జనాభా ఎక్కువగా ఉన్నందున అందరూ కలిసికట్టుగా రంజాన్ పండుగను జరుపుకోవాలనారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ విందులో అందరూ పాల్గొనాలన్నారు. రంజాన్ మాసంలో పేద ప్రజలకు ఎక్కువ శాతం దానధర్మాలు చేస్తుంటారన్నారు. అటువంటి వారందరికీ మనం తప్పనిసరిగా చేయూతనివ్వాల్సి ఉంటుందని తెలుపుతూ జిల్లా ప్రజానీకానికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.



## తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్ లో అబివృద్ధి పనుల కేటాయింపులో నియమ నిబంధనలు పాటించాలి : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

### తిరుపతి పట్టణ అభివృద్ధి సంస్థ నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నాం : తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య



**తిరుపతి, చీఫ్ బ్యూరోమార్చి 29 : పల్లె వెలుగు** తిరుపతి పట్టణాభివ ృద్ధి సంస్థ 2025-26 ఆర్థిక సంవత్సర%శీ% బడ్జెట్ లో అబివ ృద్ధి పనుల కేటాయింపులో నియమ నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.

తుడ కార్యాలయం లో శనివారం నిర్వహించిన తిరుపతి పట్టణాభివ ృద్ధి సంస్థ మొదటి బోర్డు సమావేశంలో కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య, ఏం.ఏ. అండ్ యుడి ఓ.ఎస్.డి.వెంకట సుబ్బయ్య, ఆర్.డి. శ్రీనివాసులు పాల్గొని పలు అభివ ృద్ధి పనులపై చర్చించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తిరుపతి పట్టణాభివ ృద్ధి సంస్థ 2025-26 ఆర్థిక సంవత్సరంలో చేపట్టవలసిన అబివ ృద్ధి పనుల కేటాయింపుల్లో అన్ని నియమ నిబంధనలు పాటించాలని అన్నారు. తిరుపతి పట్టణాభివ ృద్ధి సంస్థ ఆర్థిక సంవత్సరం బడ్జెట్ 2025-2026 వార్షిక బడ్జెట్ లో 611 కోట్లకు ఆమోదం తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరం ఖాతా నివేదికలను ప్రిన్సిపల్ అకౌటెంట్ జనరల్, ఆంధ్రప్రదేశ్ వారిచే ఆడిట్ చేయించేయందుకు, రేణిగుంట మండలం, సూరప్పకశం నందు 145 ఎకరములలో పద్మావతి నగర్ లేఔట్ నందు సిసి డ్రెయిన్స్ నిర్మాణానికి, విద్యుద్దీకరణ పనులు చేయుటకు, మహిళా యూనివర్సిటీ నందు విద్యార్థుల సౌకర్యార్థం రోడ్డు నిర్మాణానికి ఆమోదం తెలిపారు. తుడా టవర్స్ నందు నివాసయోగ్యమైన 2,3,4 బెడ్ రూమ్ ఫ్లాట్స్ ను ఈ-వేలము ద్వారా విక్రయించారు. అలాగే గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ యందు వాణిజ్య గదులను, 2,3,4 ఫ్లోర్లు నందు కార్యాలయపు గదులను విక్రయం, లీజు కు ఇచ్చుటకు ఆమోదం తెలిపారు. నెల్లూరు-తడ, తడ-శ్రీకాళహస్తి మరియు పుత్తూరు నుండి కడూరు వరకు ఉన్న మూడు ప్రధాన రహదారులకు రోడ్ డెవలప్మెంట్ ప్లాన్లను, కన్సల్టెన్సీ ద్వారా చేయటానికి, తుడా లో విలీనమైన ప్రాంతాల మాస్టర్ ప్లాన్ తయారీపై టెండర్లను ఆహ్వానించేందుకు, యస్.వి.యూనివర్సిటీ పరిధిలో ఆమోదించిన ప్రతిపాదిత మాస్టర్ ప్లాన్ రోడ్డులను తొలగించుట కొరకు ప్రభుత్వం వారికి ప్రతిపాదనలు పంపుట కొరకు ఆమోదం తెలిసారు. చంద్రగిరి నియోజక వర్గం మామండూరు వద్ద యం.ఐ.జి లేఔట్ ను అభివ ృద్ధి పరచుటలో సవరణ లేఔట్ ప్లాన్ ను డి.టి.సి.పి వారి ఆమోదము కొరకు పంపేందుకు బోర్డు నిర?యి%శీ%చారు, రుయా హాస్పిటల్ నందు రోడ్లు అభివ ృద్ధి పరచుటకు ఆమోదం తెలిపారు. తుడా ఉపాధ్యక్షురాలు మౌర్య మాట్లాడుతూ.. తుడా నిధులతో ప్రజలకు ఉపయోగకరమైన పనులు చేపడదామని తెలిపారు. ఈ బోర్డు సమావేశంలో తుడా ఇంచార్జి సెక్రెటరీ కృషా? రెడ్డి, ఈ.ఈ. రవీంద్ర, పి. ఓ.దేవి కుమారి, పాల్గొన్నారు

## పార్టీ కష్టపడే వారికి గుర్తింపు ఇస్తుంది తెలుగుదేశం పార్టీ,,,,



**నందవరం పల్లె వెలుగు మార్చి** 28 కర్నూలు జిల్లాలో తెలుగుదేశం పార్టీ తరపున ఎన్టీ రామారావు ఉన్న అప్పటినుంచి టిడిపి పార్టీకి కంచుకోట అయినటువంటి నందవరం మండలంలో మాచాపురం గ్రామంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొని కార్యకర్తలకు నేనున్నానని భరోసా ఇచ్చి ఇప్పటివరకు టిడిపి మండల క్లస్టర్ ఇన్చార్జి కాసిం వలి, ఇటు గ్రామ ప్రజలకు అటు మండల ప్రజలకు అభివ ృద్ధి చేస్తూ ముందడుగు వేస్తున్న ఏకైక నాయకుడు మండల క్లస్టర్ ఇంచార్జి ఖాసీం వలికి టిడిపి పార్టీ గుర్తించి జిల్లాలో సన్మాన సభ ఏర్పాటు చేసి ఆయనను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూల్ జిల్లాలో కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ బిటి నాయుడు, జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి ,గౌరీ చరిత్ర ఎమ్మెల్యే, కేఈ ప్రభాకర్ ,ఎంపీ నాగరాజు, ఆధ్వర్యంలో సన్మానించారు,

## తెలుగు సమాజానికి 43వ తెలుగుదేశం పార్టీ ఆవిరావే దినోత్సవ శుభాకాంక్షలు టేకూరి.నాగేశ్వరరావు



**పాములపాడు మార్చి 29 పల్లె వెలుగు–** పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామానికి చెందిన వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగు దేశం పార్టీ 43వ ఆవిరావే దినోత్సవ శుభాకాంక్షలను రథసారథి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, రాష్ట్ర ఐటీ %ఢ% విద్య శాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు, రాష్ట్ర మంత్రులకు, ఎమ్మెల్యేలకు ఎంపీలకు, రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు, ఎన్నారైలకు, సింగపూర్ తెలుగు సమాజానికి పేరుపేరునా తెలియజేశారు. ఈ సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు %ఢ% అంతర్జాతీయ సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి. నాగేశ్వరావు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి, భారీ మెజార్టీతో గెలుపొంది, పేదల కోసం కిలో రెండు రూపాయల బియ్యాన్ని, స్త్రీ పురుషుల కోసం స్వదేశీ ఖాదీ దుస్తులను, మరియు దాదాపు 20 రకాల నిత్యవసర వస్తువులను రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేసిన గొప్ప వ్యక్తి ఆయన అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తాలుకాలనుండి మండలాలకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు తీసుకొని వచ్చి, ప్రజలకు సేవలు అందించిన గొప్ప వ్యక్తి ఆయన అన్నారు. ఆస్తుల కోసం పుట్టిన పార్టీ కాదు,

ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు.

పాలించటం కోసం పుట్టిన పార్టీ కాదు, పేదరిక నిర్మూలన కోసం అహర్నిశలు కృషి చేసే,
పేదల కన్నీళ్ళు తుడవటానికి పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు.

తెలుగు వారి ఆత్మగౌరవం కోసం,
ఢిల్లీ నాయకులను వణికించిన ఒక వీరుడి చెమట
నెత్తుటితో పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు.

తెలుగు జాతి ఆత్మగౌరవ పతాకం,
రాజకీయ చైతన్యానికి సంకేతం,

ప్రతి అడుగూ ప్రజల కోసం, ప్రగతి కోసం ఇదే తెలుగుదేశం పార్టీ 43 వసంతాల ప్రస్థానం అని అన్నారు. వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు ప్రతి ఒక్క తెలుగువారికి పేరుపేరునా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిరావే దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన రాష్టమంత్రి కొలుసు పార్ధసారధి..



**ఏలూరు/నూజివీడు, చీఫ్ బ్యూరో మార్చి,29: పల్లె వెలుగు** తెలుగు నూతన సంవత్సరాది శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా రాష్ట్ర గృహనిర్మాణశాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు నూతన సంవత్సరాన్ని ఆనందోత్సాహాలతో, సుఖ సంతోషాల మధ్య అన్ని వర్గాల ప్రజలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. తెలుగువారి సంప్రదాయాలకు ప్రతిరూపమైన ఉగాది సందర్భంగా శ్రీ విశ్వవసు నామ సంవత్సరం అంతా శోభయమానంగ వెరిజిల్లాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని ఈ సంవత్సరం అన్ని రంగాల్లో పురోభివృద్ధిని సాధించాలని తెలిపారు. రైతులు ఆనందంతో పాడిపంటలతో వర్థిల్లాలన్నారు. ఈ కొత్త సంవత్సర పర్వదినం అందరి కుటుంబాల్లో వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు.

## .ఉగాది వేడుకలకు ఏర్పాట్లు..

### ఈనెల 30న ఏలూరు గిరిజన భవన్ లో శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాది వేడుకలు.



**ఏలూరు, చీఫ్ బ్యూరో మార్చి,29:పల్లె వెలుగు** శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాది వేడుకలను సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉగాది వేడుకల నిర్వహణపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాది వేడుకలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఈనెల 30వ తేదీ ఆదివారం ఉదయం 9.30 గంటల నుంచి ఏలూరు గిరిజన భవన్ లో శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాది వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నాధస్వరం, పంచాంగ శ్రవణం, వేదాశీర్వచనం, వేదపండితుల సత్కారం, ఉగాది పచ్చడి, ప్రసాదాల ఏర్పాట్లను దేవాదాయశాఖ నిర్వహించాలన్నారు. తెలుగువారి సంప్రదాయం ఉట్టిపడే విధంగా మామిడి తోరణాలు, అరటిచెట్లతో, పుష్పమాలలతో వేదిక అలంకరణ, బాధ్యతను ఉద్యాన శాఖ, కవిసమ్మేళనం జిల్లా విద్యాశాఖ చేపట్టాలన్నారు. అతిధులకు ఆహ్వానం, వేదికపై బ్యాక్ డ్రాప్,సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ రైతులు, కళాకారులకు సత్కారం, పిఎ సిస్టమ్ తదితర ఏర్పాట్లను టూరిజం, సాంస్కృతిక శాఖ చేపట్టాలన్నారు. వేడుకలు నిర్వహించే గిరిజన భవన్ ప్రాంగణంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో రంగవల్లులు ఏర్పాటు చేయాలని సూచించారు. వేడుకలు నిర్వహించే గిరిజన భవన్ వద్ద శానిటేషన్ కార్యక్రమాలను నగరపాలక సంస్థ పర్యవేక్షించాలన్నారు.

## జవహర్ నవోదయకు విద్యార్థిని ఎంపిక



**బనగానపల్లె, మార్చి 29పల్లె వెలుగు** : బనగానపల్లె మండలం ఇల్లూరు కొత్తపేట గ్రామంలోని పెండేకంటి పబ్లిక్ స్కూల్ నందు 5వ తరగతి చదువుతున్న హాఫ్సా తహసీన్ అనే విద్యార్థిని జవహర్ నవోదయ పాఠశాలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ గణేష్ సురేంద్రన్, ఏవో సురేష్ కుమార్ తెలిపారు. జవహర్ నవోదయ పాఠశాలలో ప్రవేశానికి ఈ ఏడాది జనవరి నెలలో ప్రవేశ పరీక్షలు జరగగా హాఫ్సా తహసీన్ ప్రతిభ కనబరిచి సీటు సంపాదించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేసి విద్యార్థిని ఉపాధ్యాయులు. తల్లిదండ్రులు హితయతుల్లా, యాస్మిన్, పాఠశాల ఉపాధ్యాయులు, పలువురు అభినందించారు.

## ‘’జింకా ‘’కు రాష్ట్రస్థాయి ఉగాది పురస్కారం



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మార్చి 29** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రధాన చేసే రాష్ట్రస్థాయి 2025 ఉగాది పురస్కారాలకు కడప జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి, జింకా సుబ్రమణ్యం ఎంపికయ్యారు . గత నాలుగున్నర దశాబ్దాలుగా అక్షర సేవ చేస్తున్న జింకా సుబ్రహ్మణ్యం కడప జిల్లా కార్యదర్శిగా పుట్టపర్తి సాహిత్య పీఠం కార్యదర్శిగా సాహిత్య కళాభారతి, కళాసాహితి మొదలగు సంస్థల ద్వారా వందల సంఖ్యలో సాహితీ సభలను నిర్వహించారు. పలువురు ప్రసిద్ధ అవధానుల అవధానాలలో పుచ్ఛకులుగా పాల్గొన్నారు 100కు పైగా ఆకాశవాణిలో ప్రసంగాలుకవితలు సాహిత్య కార్యక్రమాలు ఇచ్చారు. ప్రొద్దుటూరులో సరస్వతి పుత్ర పుట్టపర్తి నారాయణాచార్యుల విగ్రహాన్ని తెలుగు తల్లి విగ్రహాన్ని నిలబెల్పడమే గాక పుట్టపర్తి వారి పేరుతో గ్రంథాలయాన్ని కూడా నెలకొల్పారు . పలువురు కవులను ప్రోత్సహిస్తూ ఇటీవలవైయస్సారు కడప జిల్లా రచయితల సంఘం కార్యదర్శిగా మహాసభలను విజయవంతంగా నిర్వహించారు .ఆయనకు పురస్కారం రావడంపట్ల సాహిత్య మిత్రుడు అభినందనలు తెలియజేశారు.

# ఉగాది మహోత్సవములు



(శ్రీశైలం మార్చి 29 పల్లె వెలుగు: ) ఉగాది మహోత్సవముల సందర్భముగా మూడవ రోజైన నేడు (29.03.2025) శ్రీ స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక్యపూజలు జరిపించబడ్డాయి. ఆ తరువాత స్వామివారి యాగశాలలో చండీశ్వరపూజ, మండపారాధనలు, లోక కల్యాణం కోసం జపానుష'నాలు రుద్రహెూమం నిర్వహించబడ్డాయి. అదేవిధంగా ఉదయం అమ్మవారియాగశాలలో చండీహెూమం జరిపించబడింది. ఉత్సవములో భాగంగా అమ్మవారికి విశేషకుంకుమార్చనలు, నవావరణార్చనలు చేయబడ్డాయి. కాగా సాయంత్రం 5.30గంటలకు సాయంకాల పూజలు, జపానుష'నములు జరిపించబడుతాయి.

**ప్రభోత్సవం** ఉగాదిమహోత్సవాలలో భాగంగా ఈ సాయంకాలం గం.5.30లకు శ్రీస్వామిఅమ్మవార్ల ప్రభోత్సవం నిర్వహించబడుతుంది. రథోత్సవంలో రథానికి చేసినట్లుగానే ప్రభోత్సవంలో కూడా ప్రభకు బంతి, చేమంతి, గులాబి, సుగంధాలు, కనకాంబరాలు మొదలైన 11 రకాల పుష్పాలతో పుష్పాలంకరణ చేయడం జరుగుతుంది.



## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి రోజును పబ్లిక్ హాలీడేగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదములు

### యస్సి,ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ కమిటీ మాజీ సభ్యులు మేకల ఆంజనేయులు



పల్లె వెలుగు: ప్రతినిధి మార్చి 29 ప్రధాని నరేంద్ర మోడీ నేత ృత్వంలోని కేంద్ర ప్రభుత్వం

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి రోజును పబ్లిక్ హాలీడేగా ప్రకటించిన సందర్భంగా జమ్మలమడుగు పట్టణం యస్సి కాలనిలో అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మేకల ఆంజనేయులు మాట్లాడుతూ అంబేద్కర్ గారు చేసిన సేవలను గుర్తించి ఆయన జయంతిని పురస్కరించుకొని వచ్చే ఏప్రిల్ నెల 14న భారతదేశం అంతటా పారిశ్రామిక సంస్థలు సహా అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు దినంగా ప్రకటిస్తూ నోటిఫికేసన్ జారీ చేసినందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో యం.ఆర్. పి. యస్ నాయకులు రాజ శేఖర్, మేకల ఓబన్న, చెవిటీ బాలస్వామి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## నందివాహన సేవ



(శ్రీశైలం మార్చి 29 పల్లె వెలుగు: )ఈ మహెూత్సవాలలో నిర్వహించబడే వాహనసేవలలోభాగంగా ఈ రోజు సాయంకాలం శ్రీస్వామిఅమ్మవార్లకు నందివాహనసేవ జరిపించబడుతుంది. ఈ సేవలో శ్రీ స్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను నందివాహనంపై వేంచేబు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడుతాయి. తరువాత గ్రామోత్సవం నిర్వహించబడుతుంది. నందివాహనాధీశులైన శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించడం వలన చేపట్టిన పనులలో విజయం లభిస్తుందని, భోగభాగ్యాలు కలుగుతాయని చెప్పబడుతోంది.

**మహాసరస్వతి అలంకారం** ఉగాది మహెూత్సవాలలో చేయబడుతున్న అలంకారాలలో భాగంగా ఈ సాయంకాలం శ్రీ అమ్మవారి ఉత్సవమూర్తిని మహాసరస్వతి స్వరూపంలో అలంకరింపజేయడం జరుగుతుంది. చతురుజేలు కలిగి ఉండి, వీణ, అక్షమాల పుస్తకాన్ని ధరించిన ఈ దేవిని దర్శించడం వలన విద్యాప్రాప్తితో పాటు అభీష్టాలు సిద్ధిస్తాయని చెప్పబడుతోంది. గ్రామోత్సవంలో కోలాటం, చెక్కభజన, జానపద పగటి వేషాల ప్రదర్శన, తప్పెటచిందు, కరా?టక జాంజ్, కన్నడ జానపదడోలు, నందికోలు సేవ, మొదలైన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది.

## ఐ ఎఫ్ టి యు అనుబంధ సంఘాల రాష్ట్ర స్థాయి విలీన సభను జయప్రదం చేయాలి.




కేసముద్రం, మార్చి 29 పల్లె వెలుగు:: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 1న జరుగు ఐ ఎఫ్ టి యు అనుబంధ రెండు భవన నిర్మాణ కార్మిక సంఘాల రాష్ట్ర స్థాయి విలీన సభలో వివిధ జిల్లాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆ రెండు సంఘాల రాష్ట్ర అధ్యక్షులు అనూరాధ, గంట నాగయ్యలు అన్నారు. శనివారం స్థానిక జిల్లా కేంద్రంలోని బట్టు అంజయ్య భవన్ లో జరిగిన పాత్రికేయ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయరంగం దివాలా తీయడం, యాంత్రీకరణ పెరగడంతో నిర్మాణ రంగంలో 25 లక్షల పైగా కార్మికులు పెరిగారన్నారు. వీరి సంక్షేమం కోసం కార్మిక సంఘాల పోరాటాల వలన సంక్షేమ బోర్డును ఏర్పాటు చేశారు. దాని ద్వారా అందించే సంక్షేమ పథకాలు సకాలంలో 12 లక్షల పైగా కార్డులు రెన్యువల్ కాకపోవడంతో లబ్ధి పొందలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ బోర్డు వెబ్ సైట్ లో అధికారులు చేర్పులు, మార్పులు చేయడంతో ఆన్ లైన్ లో టెక్నికల్ సమస్యలను కార్మికులు అనేకంగా ఎదుర్కొంటున్నారని, సర్వర్ స్లోగా ఉంటుందని, కొత్త రిజిస్ట్రేషన్ కార్డులపై కార్మికుల ఫోటోలు రావడం లేదని, పాత కార్డులు జనరేట్ కావడం లేదని, డేటా మిస్ మ్యాచ్, ఆధార్ కార్డు లింక్ పేరుతో లేబర్ ఆఫీసుల చుట్టూ కార్మికులు తిరుగుతున్నారని, తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. అనేక సంవత్సరాల నుండి క్లెయిమ్ లు పెండింగ్ లో ఉంటున్నాయని, ఆన్ లైన్ లో అమౌంట్ డిస్పాచ్డ్ అని చూయించిన అమౌంటు కార్మికుల ఖాతాలో జమ కావడం లేదని, రాష్ట్ర బోర్డులో టెక్నికల్ టీం దీనిపై సమగ్రంగా పరిశీలన చేసి అధికారులు చర్యలు చేపట్టాలని, ఆన్ లైన్ బయోమెట్రిక్ విధానం కార్మిక వర్గానికి శాపంగా మారిందని అన్నారు. కార్మిక సంఘాలతో రాష్ట్ర బోర్డులో అడ్వైజరి కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రాలకు గ్రామాల నుండి నిర్మాణ రంగంలోకి కార్మికుల వలసలు పెరిగాయని, అంతర్ రాష్ట్ర వలస కార్మికులు పెరిగారని వారికి సామాజిక, పని భద్రత కల్పించాలని అన్నారు. ఈ బోర్డు ద్వారా అందించే సంక్షేమ పథకాలను మెరుగుపరచాలని, ప్రమాద మరణానికి రూ.10 లక్షలు, సహజ మరణానికి రూ.5 లక్షలు, మ్యారేజ్, మెటర్నెంట్ గిఫ్ట్ లకు లక్ష రూపాయల వరకు, హాస్పటలైజేషన్ కి రోజుకి రూ.1000 చొప్పున పెంచాలని, 50 ఏళ్ళు నిండిన కార్మికుడికి ఆరు వేల రూపాయల పెన్షన్, 40 నుండి 90 శాతం అంగవైకల్యం చెందిన కార్మికుడికి రూ.10ల పెన్షన్ ఇవ్వాలని, కార్డుకు వయో పరిమితిని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నిర్మాణ కార్మికులు విడివడిగా ఉన్నారని, వీరిని ఐక్యం చేస్తూ సంఘాన్ని బలోపేతం చేస్తూ సంఘటితం చేస్తూ సమర శీల పోరాటాలకు సన్నద్ధం చేస్తామని పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును ప్రైవేట్, కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మాధవిశెట్టి నాగేశ్వరావు, ఎండి జబ్బర్, భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పర్వత కోటేష్, శివారపు శ్రీధర్, రాష్ట్ర నాయకులు కామ్రేడ్ లింగన్న, జిల్లా నాయకులు నూకల మురళి, పులిగిల్ల బాలమల్లు, తెలబోయిన క ృష? పాల్గొన్నారు.

## ఎక్కువ చెత్త ఉత్పత్తి చేసే వారే చెత్త నిర్వహణ చేసేలా చూడండి.. కమిషనర్ ఎన్.మౌర్య




తిరుపతి చీఫ్ బ్యూరో మార్చి 29 పల్లె వెలుగు: నగరంలో ఎక్కువ చెత్త ఉత్పత్తి చేసే అపార్ట్మెంట్స్, వాణిజ్య సముదాయాల (బల్క్ జనరేటర్స్) వారు సొంతంగా చెత్త నిర్వహణ చేసుకునేలా అవగాహన కల్పించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం నగరంలోని పలు ప్రాంతాల్లో హెల్త్, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, అధికారులతో కలసి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ తిరుపతి నగరంలో ఎవరైతే 100 కేజీల కంటే ఎక్కువ చెత్తని ఉత్పత్తి చేస్తున్నారో వారంతా తడిచెత్తను వాళ్ళ పరిధిలోనే కంపోస్ట్ ఎరువుగా మార్చుకునేలా చూడాలని అన్నారు. ముఖ్యంగా అపార్ట్మెంట్లు, హెూటల్స్, వాణిజ్య సముదాయాల వారు అన్నారు. ఉపాధ్యాయ నగర్ లోని అపార్ట్మెంట్ల వద్ద చెత్త నిర్వహణ చాలా చేశారని ఆవిధంగా నగరంలో బల్క్ వెస్ట్ జెనరేటర్ చేసేలా చూడాలని అన్నారు. అలాగే హెూమ్ కంపోస్టు తయారు చేసేలా చూడాలని అన్నారు. ఇలా చేయడం వలన చెత్త సేకరణ, నిర్వహణ సులభతరం అవుతుందని అన్నారు. ఆ దిశగా అధికారులు అన్ని వార్డుల్లో చేయాలని అధికారులను ఆదేశించారు. వినాయక సాగర్ లో స్విమ్మింగ్ పూల్ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అన్నారు. బైరాగిపట్టెడ లోని రామానాయుడు స్కూల్ లో చెత్తను కంపోస్టు ఎరువుగా తయారు చేయటాన్ని పరిశీలించారు. స్కూల్ గోడలకు పెయింటింగ్ చేయించాలని అధికారులకు సూచించారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి , హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.రమణ, మహేష్ , ఏసిపిలు బాలాజీ, మూర్తి, సర్వేయర్ కోటేశ్వర రావు , శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, సుమతి తదితరులు ఉన్నారు.

## ఘనంగా టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవం,

### బడుగు బలహీన వర్గాల కోసం పుట్టిన తెలుగుదేశం పార్టీ, టిడిపి మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి



నందవరం పల్లె వెలుగు: మార్చి 29 మండల పరిధిలోని హాలహర్వి గ్రామంలో శాసనసభ సభ్యులు బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ 43వ ఆవిరావే దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందరరేగా టిడిపి పార్టీ జెండాను టిడిపి మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన ఆశాజ్యోతి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని,ఆయన ఆశయ సాధనను వెలికి పుచ్చుకొని అన్ని మహత్ కార్యాలను దిగ్విజయంగా పూర్తి చేస్తున్న ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. పార్టీ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం 75 ఏళ్ల వయసులో ముందుండి నడిపించిన మహా మేధావి ముఖ్యమంత్రి చంద్రబాబు అని తెలిపారు. బడుగు బలహీన వర్గాల కోసం పుట్టిన పార్టీ ఒక్క తెలుగుదేశం పార్టీ మాత్రమేనని,ప్రాంతీయ పార్టీలు ఎన్నో వచ్చాయి పోయాయి తెలుగుదేశం పార్టీ మాత్రం నిరంతరం ప్రజలలో ఉంటుందని తెలియజేశారు.

## నల్లవాగు ప్రిన్సిపాల్ ని వార్డెన్ హెల్త్ అసిస్టెంట్ ని వెంటనే సస్పెండ్ చేయాలి ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ అశోక్



సిర్గాపూర్ మండలం మార్చ్( 29) పల్లె వెలుగు: నారాయణఖేడ్ నియోజకవర్గం నల్ల గురుకులం విద్యార్థి మరణపట్ల ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ అశోక్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు విద్యార్థి నిర్లక్ష్యం పట్ల వార్డెన్ మరియు ప్రిన్సిపాల్ హెల్త్ అసిస్టెంట్ ని నిర్లక్ష్యం పడనాన్ని తీవ్రంగా ఏఎస్ఎఫ్ఐ గా ఖండించడం జరిగింది ఇప్పటికైనా నల్ల గురుకులం బాగుపడాలంటే అక్కడున్న ప్రిన్సిపాల్ సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు ఒకవేళ అధికారులు స్పందించకపోతే చలో గురుకులాన్ని చేపడతామని హెచ్చరించారు ఇప్పటికైనా చనిపోయిన విద్యార్థి తల్లిదండ్రులకు ఉద్యోగం కల్పించాలని వారికి ఎక్స్ 50 లక్షలు ఇవ్వాలని వారింట్లో ఉద్యోగం కల్పించాలని ఇలాంటి సంఘటన జరగకుండా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని ఏఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ప్రవీణ్ లింగం గణేష్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కి మంత్రివర్గంలో చోటు కల్పించాలి కేశమల్ల కృష్ణ



వెల్దండ,మార్చ్,30పల్లె వెలుగు: కల్వకుర్తి ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణరెడ్డి కి త్వరలో జరిగే రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో మంత్రిగా అవకాశం కల్పించాలని కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల క ృష? రాష్ట్ర ముఖ్య మంత్రి కి జాతీయ కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి శనివారం ఒక ప్రకట నలో విజ్ఞప్తి చేశారు.ఈ సందరరేగా కేశమల్ల క ృష? మాట్లాడారు...ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణరెడ్డి 2 సార్లు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీగా ఎన్నికై జిల్లా అభివ ృద్ధికి క ృషి చేశారని అన్నారు.జిల్లాపై పూర్తిస్థాయిలో ఎమ్మె ల్యే కసిరెడ్డికి అవగా హన ఉందని,ఉన్నత చదు వులు చదువు కొని రాజకీయాల్లోకి వచ్చి అభి వ ృద్ధే తన ఏజెండాగా కసిరెడ్డి నారాయణ రెడ్డి ముందుకు సాగుతున్నారని అన్నారు.కల్వకుర్తి ఎమ్మెల్యేగా గెలిచిన కొద్ది కాలంలోనే కోట్ల రూపా యల నిధులతో నియోజకవర్గ అభివ ృద్ధి కోసం క ృషి చేస్తున్నారని అన్నారు.కసి రెడ్డి నారాయణ రెడ్డికి మంత్రి పదవి ఇస్తే అన్ని వర్గాలకు చేయూ తనిస్తూ ముందుకు సాగు తారని అన్నారు.

### గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న వెంకటయ్య గౌడ్



వెల్దండ,మార్చ్,30 పల్లె వెలుగు: అతను రాజకీయ నాయకుడు కాదు.అణగారిన వర్గం నుండి వచ్చిన సాధారణ వ్యక్తి.రాజకీయాలకు అతీతంగా ప్రజల కోసం,గ్రామం కోసం-గ్రామ అభివ ృద్ధి కోసం పాటుపడుతున్నాడు.అతనే కల్వకుర్తి నియోజకవర్గ మాడ్గుల మండలం కలకొండ గ్రామానికి చెందిన వెంకటయ్య గౌడ్.ఆయన ప్రధానంగా మన ఊరు-మన అభివ ృద్ధి అనే నినాదంతో ముందుకు సాగుతున్నాడు. మహాత్మా గాంధీ గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని ఆనాడు చెప్పారన్నారు.తన కూతురు జనని జ్ఞాపకారంగా జనని ఫౌండేషన్ ద్వారా గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల్లో నిరుపయోగంగా ఉన్నటువంటి మూత్రశాలలను గత పాలకులు మూత్రశాలలను నిర్మించమని పాఠశాల యాజమాన్యం కోరగా వారు స్పందించకపోవడంతో తనవంతుగా నాలుగు మూత్రశాలలను నిర్మించాను. అలాగే పదవ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్యాడ్ లు,పెన్నులు అందించడం జరిగింది.అదేవిధంగా జనని స్మార్థకార్థముగా క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించాము.టోర్నమెంటులో గెలుపొందిన మొదటి జట్టుకు ప్రథమ బహుమతిగా రూ. 21,000/-,ద్వితీయ బహుమతిగారూ. 16,000/- అందించడం జరిగింది.తమ గ్రామంలో గత 15 సంవత్సరాలుగా గొడవలకు అశాంతికి నిలయముగా ఉండేది.గ్రామంలో మరణించిన లేదా ప్రమాదం సంభవించి ఆర్థిక ఇబ్బందులతో ఉన్న కుటుంబాలకు నేనున్నానంటూ తనవంతుగా ప్రతి కుటుంబానికి ఇప్పటికి వరకు రూ.5,000/- చొప్పున దాదాపు 30 కుటుంబాలకు ఆర్థిక సాయం అందచేస్తున్నాను.నిరంతరం గ్రామం కోసం,గ్రామ అభివ ృద్ధి కోసం పాటుపడుతున్నానని అందుకు గాను తనకు రూ.2,40,000 /- లతో జనని ఫౌండేషన్ పేరుతో తను పుట్టిన గడ్డకు,గ్రామం మీద ఉన్న ప్రేమతో ఏదో ఒకటి చేయాలని గ్రామ అభివ ృద్ధి చేయాలని ద ృఢ నిశ్చయంతో ముందుకు వెళు _న్నాను.రాబోయే కాలంలో గ్రామ ప్రజలు తనను దీవించాలని,మరింత గ్రామాభివ ృద్ధికి తనతోపాటు అండగా ఉండాలని ఈ సందరరేగా ఆకాంక్షించారు.

## పాస్టర్ ప్రవీణ్ కు కొవ్వొత్తులతో ఘన నివాళులు




ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 29, పల్లె వెలుగు: శాంతి బోధకుడు పాస్టర్ ప్రవీణ్ పగడాల మ ృతి అనుమానాస్పదంగా మారటం శోచనీయమని రాష్ట్ర మాల మహానాడు ఇమ్మానుయేల్ వర్గం వ్యవస్థాపక అధ్యక్షుడు ఇమ్మానియేల్ పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి ఆళ్లగడ్డ పట్టణం లోనీ నాలుగు రోడ్ల కూడలి నందు మాల మహానాడు నాయకులు, మైనార్టీ నాయకులు, హ్యూమన్ రైట్స్ జస్టిస్ నాయకులు, అఖిలభారత రజక సంఘ నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పాస్టర్ పగడాల ప్రవీణ్ ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. అనంతరం రాష్ట్ర మాలమహానాడు రామోజీ వర్గం జాతీయ అధ్యక్షులు రామోజీ ఇమ్మానియేల్ మాట్లాడుతూ పాస్టర్ పగడాల ప్రవీణ్ మంచి స్వేఛా సమానత్వం వాక్యాలు బోధించేవారని అందరితో ప్రేమగా సమాధానంతో జీవించేవారాన్నారు. అనంతరం జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల భాష మాట్లాడుతూ భారతదేశం ఏకత్వంలో భిన్నత్వంలో భిన్నత్వంలో ఏకత్వంలా ఉంటూ కులమతాలకు అతీతంగా అన్నదమ్ముల వలె ఉన్నటువంటి ప్రజల మధ్య కొన్ని మతోన్మాద శక్తులు తమ మతన్మోద భావజాలాన్ని అమాయక ప్రజలకు నూరిపోస్తూ సోదర భావంతో మెలుగుతున్న హిందూ ముస్లిం క్రిస్టియన్ సోదరుల మధ్య తగాదాలకు కారణమవుతున్నారన్నారు. పోలీసులు ప్రభుత్వం మతోన్మాద చర్యలను గమనించి వాటికి అడ్డుకట్ట వేయాలని అలాగే పాస్టర్ పగిడాల ప్రవీణ్ కుమార్ మ ృతి పై ఉన్న అనుమానాలను నివ ృత్తి చేస్తూ సిబిఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా అధ్యక్షులు ఆకుమల్ల ప్రణయ్ కుమార్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మురళి ప్రసాద్, రాష్ట్ర సమన్వయకర్త మేకల ఓబులేసు, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఉల్లి కిరణ్ కుమార్, రాయలసీమ ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్,నంద్యాల జిల్లా కార్యదర్శి లక్ష్మయ్య, రుద్రవరం మండల అధ్యక్షుడు చక్రవర్తి, ఉపాధ్యక్షులు వెంకటరమణ, సెక్రటరీ ప్రసాద్, షేర్ శాశావల్లి, అఖిలభారత రజక సంఘం నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు రమణ, రాష్ట్ర హ్యూమన్ రైట్స్ జస్టిస్ నాయకులు, ప్రముఖ న్యాయవాది కాజీ గౌస్, మరియు కమిటీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఉగాది ఉత్సవాలు.

కేసముద్రం, మార్చి 29(పల్లె వెలుగు:): కేసముద్రం మండలం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ముందస్తు ఉగాది ఉత్సవాలను ఉత్సాహపూర్వకంగా నిర్వహించారు. తెలుగు శాఖ అధ్యాపకులు ఎస్.ప్రవీణ్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.రాజు ఆదేశానుసారం వేడుకలు నిర్వహించారు. తెలుగు శాఖ అధ్యాపకుడు ఎస్. ప్రవీణ్ మాట్లాడుతూ తెలుగు భాష గొప్పదనం, ఉగాది ప్రత్యేకతలను విద్యార్థులకు తెలుపుతూ మన సంప్రదాయాలను సజీవంగా ఉంచాలని పేర్కొన్నారు. ఉగాది సందరరేగా పండుగ ప్రత్యేకతలు, భారతీయ సంస్కృతి, తెలుగు భాషా మహత్యం గురించి కవితలు, ప్రసంగాలు నిర్వహించారు. కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పండుగ సంబరాలను ఆస్వాదించారు. ఉగాది పచ్చడిని తయారు చేసి అందరికీ పంచిపెట్టారు. కళాశాల ఆవరణ ఉత్సాహ భరితంగా మారి, ఉగాది శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో లంకెల సంతోష్ రెడ్డి, సి.హెచ్.మైసయ్య, ఎం.డి.మున్నీ, గడిచెల రాజు, ఉడుత రవి, అల్వాల్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## చిన్న చౌక్ సీఐ ఓబులేసు గారికి అప్రిసియేషన్ సర్టిఫికెట్

### అభినందించిన జిల్లా ఈజీ అశోక్ కుమార్ గారు

కడప పల్లె వెలుగు: ప్రతినిధి మార్చి 29 కడప చిన్న చౌక్ సీఐ జి.ఓబులేసు గారికి కడప జిల్లా ఎస్పీ ఈజి అశోక్ కుమార్ గారి నుండి అభినందనలతో పాటు అప్రిసియేషన్ సర్టిఫికెట్ కూడా అందుకున్నారు,విధుల్లో తన ప్రతిభ చూపడంతో పాటు తన సిబ్బంది చేత ఉన్నతాధికారులు ఆదేశించిన ఆదేశాలను తూచా అమలు చేయడంలోను వాటిని సాధించి తీరడంలోనూ విధుల్లో తన ప్రతిభ చూపినందుకు కేసుల పరిష్కారానికి క ృషి చేసినందుకు గాను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా గుర్తించి ఈ గౌరవ పత్రాన్ని అందజేయడం జరిగింది, జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం జరిగిన నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ ఈ సర్టిఫికెట్ అందజేయడం జరిగింది, ఈ సందరరేగా సీఐ ఓబులేసు గారు మాట్లాడుతూ విధుల్లో తన క ృషిని గుర్తించినందుకు గాను జిల్లా ఎస్పీ ఈజి అశోక్ కుమార్ తో పాటు, కడప డిఎస్పీ వెంకటేశ్వర్లు, ఉన్నతాధికారులు అందరికీ క ృతజ్ఞతలు తెలియజేస్తున్నాని తెలిపారు,



# కేసముద్రం మున్సిపాలిటిలోని సమస్యలు పరిష్కరించాలి.

## ఎంఎల్ఏ కు వినతిపత్రం అందజేత.

కేసముద్రం, మార్చి 29 పల్లె వెలుగు: కేసముద్రం మున్సిపాలిటీ లో పూర్తి స్థాయి అధికారులు లేకపోవడం, ఉన్న అధికారులు అందుబాటులో లేకపోతుండడంతో మున్సిపాలిటీ పరిధిలోని విలీన గ్రామాలలో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటి పరిష్కారం కోరుతూ శనివారం కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి మహబూబాబాద్ శాసనసభ్యుడు మురళీ నాయక్ కు క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంబటి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కేసముద్రం మున్సిపాలిటి 25 జనవరి 2025 న ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ప్రకటించింది. నూతన మున్సిపాలిటిలో కేసముద్రం(విలేజ్), కేసముద్రం స్టేషన్, అమీనాపురం, ధన్నసరి, సబ్ స్టేషన్ తండ గ్రామపంచాయితీలను కలుపుతూ నూతన మున్సిపాలిటి ఏర్పాటు చేశారు. ఏర్పాటు అయిన 2 నెలల కాలంలో వరంగల్ కార్పోరేషన్ డిప్యూటి కమీషనర్ ప్రసన్నరాణిని తాత్కాలిక కేసముద్రం మున్సిపాలిటి కమీషనర్ గా నియమించారు. వారితో పాటు సింగని ప్రభాకర్ వార్డు ఆఫీసర్ గా, యండి.అన్సారీ బిల్ కలెక్టర్ గా నియమితులయ్యారు. పూర్తి స్థాయిలో మున్సిపాలిటిలో అన్ని విభాగాల అధికారులను నియమించి మున్సిపాలిటి పరిపాలన జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, మున్సిపాలిటి పరిధిలోని 5 గ్రామాలలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఉన్న అధికారులు కూడా అందుబాటులో ఉండటం లేదు. మున్సిపాలిటి పరిధిలో ఎన్ఆర్ఇజిఎస్ క్రింద కోటి యాభై లక్షల రూపాయలు మంజూరి అయితే మున్సిపాలిటిలో ఎన్ఆర్ఈజిఎస్ పనులు చేయరాదని కలెక్టర్ నిలుపుదల చేసినట్లు ఎంఎల్ఏ కు వివరించారు. మున్సిపాలిటి పరిధిలో 5 గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులను మంజూరి చేసి అభివృద్ధి చేసే విధంగా నిధులను మంజూరి చేయాలని ఎంఎల్ఏ ను కోరారు.



మున్సిపాలిటి పరిధిలో అమీనాపురం గ్రామంలో గత 4 సంవత్సరముల నుండి రేషన్ డీలర్ చేసిన అవకతవకల వలన గ్రామ ప్రజలందరు రేషన్ బియ్యం రాక ఇబ్బంది పడుతున్నారు. దీనిపై తగు చర్యలు తీసుకొని ఏప్రిల్ 1 నుండి సన్న బియ్యం పంపిణి కార్యక్రమం వరకు డీలర్ షిప్ తో ఉన్న సమస్యలను తొలగించి అమీనాపురం ప్రజలకు బియ్యం అందే విధంగా చూడాలని మహేందర్ రెడ్డి ఎంఎల్ఏ ను కోరారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ.

## మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే మురళీ నాయక్



కేసముద్రం, మార్చి 29 పల్లె వెలుగు: మహబూబాబాద్ నియోజకవర్గ పట్టణ కేంద్రంలోని మజీద్ వద్ద శనివారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే డా.మురళీ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నరెడ్డి భరత్ చంద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ ఒక పవిత్రమైన పండుగ అని, మానవ సేవ చేయాలన్న సందేశాన్ని మానవాళికి అందించే పండుగ అని తెలిపారు. రంజాన్ మాసంలో ఆచరించే ప్రార్థనలు, ఉపవాసం క్రమశిక్షణను, ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని, ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లింలు తమ పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని అల్లాను కోరారు. మైనారిటీ సంక్షేమంకు రూ.3,591 కోట్ల బడ్జెట్ ఇచ్చిన ఘనత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిది అన్నారు. ఈ సందర్భంగా ఉగాది, రంజాన్ శుభాకాంక్షలను తెలిపారు. అనంతరం ముస్లిం సోదరులు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో ఆఖరి శనివారం పూజలు.





కేసముద్రం, మార్చి 29(పల్లె వెలుగు కేసముద్రం మండలం లోని తాళ్లపూసపల్లి గ్రామంలోని స్వయంభూ శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆఖరి శనివారం పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ట్రస్ట్ సభ్యులు, ఆలయ పూజారులు గంప లక్ష్మణాచార్యులు, గంప శ్రావణ్ కుమార్, రాజగోపాల చారి, విజయ సారధి, రాఘవచారి, రత్నమాచార్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం స్వామీ వారికి తెలుగు నామ సంవత్సరం ఉగాదికి ముందు నాలుగు, ఐదు శనివారాలు బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు. కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామం నుండే కాకుండా మండలం చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి ప్రజలు తండోపతండాలుగా తరలి వచ్చి పూజలు నిర్వహిస్తారన్నారు. గతంలో ఇక్కడ స్వామీ వారి దేవాలయం చుట్టూ ఎడ్ల బండ్లు కూడ తిరిగేవని, నాలుగు వారాలు పండుగ వాతావరణం ఉండేదని, కోరిన కోర్కెలు తీర్చే దేవుడిగా ప్రజలు కొలుస్తారని అన్నారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేవని, పాలకులు దేవాలయానికి పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేయాలని కోరారు. శనివారం సందర్భంగా కేసముద్రం స్టేషన్ కు చెందిన సద్గురు సానిటర్స్ యజమానులు తాల్లపెల్లి రాజు శిరీష్ లు దేవాలయానికి రంగులు వేయించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కలకోట సుధాకర్ రాజమణి దంపతులు దేవుడికి 100 ఫోటోలు సమర్పించారని తెలిపారు. దాతలు నల్ల వీరన్న మహేశ్వరి దంపతులు, అందరికీ స్వామివారి అనుగ్రహం కలగాలని కోరుతూ ఆలయ అర్చకులు తెలిపారు.



# నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న మంత్రి సీతక్క్

## సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు దుర్గం నగేష్.



ములుగు జిల్లా బ్యూరో: మార్చి 29( పల్లె వెలుగు ) జబ ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రివర్యులు దానసరి అనసూయ (సీతక్క) కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమత ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల అనారోగ్యానికి గురై నిమ్స్ హైదరాబాద్ ఆసుపత్రిలో అడ్మిట్ అయిన ఏటూరు నాగారం మండలం రొయ్యూరు గ్రామానికి చెందిన తమ సమతా ఫౌండేషన్ సభ్యుడు కొండగొర్ల రాజేష్ భార్య కొండగట్ల చంటి కి రెండున్నర లక్షలు ఎల్ ఓ సి ఇప్పించి ఆపదలో ఆదుకున్నారని తెలిపారు. కొండగొర్ల చంటి కి శస్త్ర చికిత్స నిమిత్తం ఐదు లక్షల ఖర్చు అవుతాయని నిమ్స్ వైద్యులు వెల్లడించగా వెంటనే ఆ నిరుపేద కుటుంబానికి సహాయం చేయవలసిందిగా మంత్రి సీతక్కకు విన్నవించానని ఆయన తెలిపారు. వెంటనే మంత్రి సీతక్క స్పందించి రెండున్నర లక్షల ఎల్ ఓ సి ఇప్పించి నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్నారని అన్నారు,.. ఆపదలో స్పందించిన మంత్రి సీతక్కకు, మంత్రి పిఏ సతీష్ కు, సమతా ఫౌండేషన్ తరపున దుర్గం నగేష్ కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా కొండగుర్ల రాజేష్ మాట్లాడుతూ మంత్రి సీతక్క చేసిన సహాయానికి కృతజ్ఞుడనై ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు. తమ నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకోవడంలో సీతక్కకు ఎవరు సాటి లేరని దుర్గం నగేష్ పేర్కొన్నారు.

# శ్రీ సీతారామ కళ్యాణం ఆహ్వాన కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా.మురళీ నాయక్



కేసముద్రం, మార్చి 29 (పల్లె వెలుగు): మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం 67వ సీతారామ కళ్యాణ వసంత నవరాత్రి మహోత్సవ ఆహ్వాన కరపత్రాలను మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.భూక్యా మురళి నాయక్ ఆవిష్కరించారు. సీతారాముల కళ్యాణం ఉత్సవ కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ క్యాంప్ కార్యాలయంలో చర్చించారు. కమిటీ సభ్యులు తమ తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించి సీతారాముల కళ్యాణం విజయవంతం చేయాలని కమిటీ సభ్యులను కోరారు. ఈ నెల 30 నుంచి ఏప్రిల్ 6 వరకు జరిగే సీతారామ మహోత్సవ కార్యక్రమాలను మహబూబాబాద్ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## దివ్యాంగుల ఆత్మగౌరవమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం

## ఆత్మ విశ్వాసాన్ని నింపేందుకే సహాయ ఉపకరణాల పంపిణీ

## మంత్రి ధనసరి అనసూయ సీతక్క




ములుగు జిల్లా బ్యూరో: ,మార్చి 29( పల్లె వెలుగు): ఏటూర్ నాగారం దివ్యాంగుల ఆత్మగౌరవమే ప్రజా ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం అని, దివ్యాంగులలో ఆత్మ విశ్వాసాన్ని నింపేందుకే ఈ సహాయ ఉపకరణాల పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. శనివారం ఏటూరునాగారం మండల కేంద్రం లోని గిరిజన భవన్ లో జిల్లా సంక్షేమ అధికారిణి కూచన శిరీష అధ్యక్షతన దివ్యాంగులకు వివిధ రకాల సహాయ ఉపకరణాలు అందించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ దివ్యాంగులలో ఆత్మ విశ్వాసాన్ని నింపేందుకే ఈ సహాయ ఉపకరణాల పంపిణీ చేయడం జరుగుతుందని, వారిని ఆత్మగౌరవంతో జీవించేలా చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రథమ లక్ష్యం అని, అందులో భాగంగానే ములుగు జిల్లాలోని దివ్యాంగులకు గతం లో 4 చోట్ల ప్రత్యేకమైన శిబిరాలను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించి అర్హులను ఎంపిక చేయడం జరిగిందని, అర్హులైన దివ్యాంగులకు అలింకో సంస్థ సహకారంతో సహాయ ఉపకరణాలను అందించడం జరుగుతుందని అన్నారు. గతం లో అవకాశం రాని దివ్యా%శీ%గుల కోసం భవిష్యత్తులో ఈ శిబిరాలను జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాలలో నిర్వహించి వారికి కూడా సహాయ ఉపకరణాలు అందించడం జరుగుతుందని అన్నారు. ఆ దరఖాస్తుదారుల నుండి అర్హులైన 467 మంది లబ్దిదారులను గుర్తించి వారికి 63 లక్షల రూపాయలతో 857 పరికరాలను మంజూరీ చేయడం జరిగిందని తెలిపారు. ఏటూరునాగారం గిరిజన భవన్ లో గోవిందరావుపేట, ఎస్ ఎస్ తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం, మండలాలకు చెందిన లబ్ధిదారులకు నేడు ఇక్కడ సహాయ ఉపకరణాలను అందించడం కోసం ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ శిబిరం లో 297 మంది లబ్ది దారులకు గాను సుమారు 40 లక్షల రూపాయల విలువచేసే 525 ఉపకరణాలను అందించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా పైన తెలిపిన మండలాల నుండి అర్హులైన దివ్యా%శీ%గులకు రెట్రో ఫిట్టెడ్ ట్రై సైకిళ్ళు, చేతితో నడిపే ట్రై సైకిళ్ళు, వీల్ చైర్స్, వినికిడి యంత్రాలు, మూడు చక్రాల స్కూటర్లు, వివిధ రకాల చేతికర్రలు మొదలగునవి, అలీంకో సంస్థ – హైదరాబాద్ వారి సహకారం తో "సామాజిక అధికారితా శివిర్" లో భాగంగా అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మంత్రి అర్హులైన దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు అందచేశారు. మంత్రి, కలెక్టర్ దివ్యాంగులతో కలసి భోజనం చేశారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఏటూరునాగారం ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, ఆర్ డి ఓ వెంకటేష్, ఏటూరునాగారం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ ఏపీ ప్రేమలత, దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా %డ% మండల స్థాయి నాయకులు పూజారి మాణిక్యం, భాస్కర్, వివిధ సెక్టార్ల ఐసిడిఎస్ సూపర్వైజర్లు, డి డబ్ల్యు ఓ కార్యాలయ సీనియర్ %డ% జూనియర్ అసిస్టెంట్లు, దివ్యాంగుల శాఖ సీనియర్ అసిస్టెంట్ నాగేంద్ర, ఎఫ్ ఆర్ వో గణేష్, డి హెచ్ ఈ డబ్ల్యూ డి ఎం సి రమాదేవి, వివిధ అనుబంధ విభాగాలైన డి సి పి యు సిహెచ్ఎల్ (ఓ ఎస్ సి) డిహెచ్ఈ డబ్ల్యు సఖి ల సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, అలింకో సంస్థ ప్రతినిధులు సాయి, లబ్ధిదారులైన దివ్యాంగులు, పాల్గొన్నారు.



# ఒకే దేశం ఒకే ఎన్నికల తోనే శాశ్వత అభివృద్ధి సాధ్యం.

## బిజెపి మండల కమిటి సమావేశంలో వక్తలు.



కేసముద్రం, మార్చి 29 పల్లె వెలుగు):ఒకే దేశం ఒకే ఎన్నికపై బీజేపీ దృష్టి కోణం అంశంపై శనివారం కేసముద్రం మండల కేంద్రంలోని ఆంధ్ర మిల్లు ప్రాంగణంలో బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్ అధ్యక్షతన కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి జిల్లా సీనియర్ నాయకుడు, గూడూరు మాజీ ఎంపిపి చెల్పూరు వెంకన్న మాట్లాడుతూ అన్ని ఎన్నికలు దేశ వ్యాప్తంగా కొన్ని రోజుల వ్యవధిలో ఒకేసారి నిర్వహించడం ద్వారా ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆర్థిక భారం తగ్గి అభివృద్ధి చెందే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ విషయంపై బిజెపి కార్యకర్తలందరూ ప్రజలకు అవగాహన కల్పించాలని పిలిపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యవక్తగా విచ్చేసిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు, న్యాయవాది తుంపిళ్ళ శ్రీనివాస్ ఒకే దేశం ఒకే ఎన్నికపై బిజెపి దృష్టి కోణం కార్యశాల(వర్క్ షాప్)లో మాట్లాడుతూ ఒకే దేశం, ఒకే ఎన్నిక అనే భావన రాజకీయ, ఆర్థిక, పరిపాలనా సామర్థ్యాన్ని పెంపొందించడంలో కీలకంగా ఉంటుందని, ఆ భావన నుంచి ఉత్పన్నమైన ఆలోచనే ఒకే దేశం – ఒకే ఎన్నిక ప్రతిపాదనని అన్నారు. దేశవ్యాప్తంగా ఒకేసారి లోకసభ, రాష్ట్ర శాసనసభల ఎన్నికలు నిర్వహించడం ద్వారా సమర్థవంతమైన పాలనను అందించవచ్చని, జమిలి ఎన్నికల విధాన ప్రధాన లక్ష్యం ఎన్నికల నిర్వహణ ఖర్చులను గణనీయంగా తగ్గించడం. ప్రస్తుత ఎన్నికల వ్యవస్థలో పదేపదే ఎన్నికలు జరగడం వల్ల ప్రభుత్వ పాలనకు ఆటంకం ఏర్పడి అభివృద్ధి కుంటుపడుతున్నదన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ)అమలు సమయంలో అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోవడం, భద్రతా బలగాలు, ఎన్నికల సిబ్బందిపై మళ్లీ మళ్లీ భారం పడటం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని, ఒకే ఎన్నికల ద్వారా అభివృద్ధిపై దృష్టి పెట్టడం, సుస్థిర పాలన అందించడానికి పాలకులకు వీలవుతుందని అన్నారు. ప్రస్తుతం, ప్రతి రాష్ట్రం వేర్వేరు కాలాల్లో ఎన్నికలు నిర్వహించుకోవడంతో దేశం ఎప్పుడూ ఎన్నికల మోడ్ లోనే ఉంటుందన్నారు. జమిలి ఎన్నికలు సరికొత్త ప్రయోగమేమీ కాదని, అది గతం పునరావృతం మాత్రమే అని అభిప్రాయపడ్డారు. దేశంలో ప్రతి సంవత్సరం ఏదో ఒక రాష్ట్ర, ఏదో ఒక ఎన్నిక జరుగుతూనే ఉండటం వల్ల అభివృద్ధికి ఆటంకం కలుగుతుందన్నారు. ఆర్థికంగా కూడా అధిక భారంపడి ప్రజాధనం వృధా అయి, రాజకీయంగా కూడా అనిశ్చితి ఏర్పడుతుందన్నారు. అందుకే ప్రధాన మంత్రి నరేంద్ర మోది దూరదృష్టితో జమిలి ఎన్నికలపై మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవిద్ చైర్మన్ గా, హోంమంత్రి అమిత్ షా, గులాం నబీ ఆజాద్, కశ్యప్ ఇలా అన్ని వర్గాల వ్యక్తులతో కమిటీ వేయటం జరిగిందన్నారు. ఆ కమిటీ నివేదిక ప్రకారం దేశంలో ఒకేసారి రాష్ట్ర, కేంద్ర ఎన్నికలు నిర్వహించి మూడు నెలల వ్యవధిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి తర్వాత నాలుగున్నర సంవత్సరాల పాటు ఎన్నికలు లేకుండా కేవలం పాలన పై దృష్టి కేంద్రీకరించవచ్చని పేర్కొన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక విషయంలో కాంగ్రెస్ పార్టీతో పాటు వామపక్ష పార్టీలు, కొన్ని ప్రాంతీయ పార్టీలు కావాలనే రాద్ధాంతం చేసి ప్రజల్లో అభద్రతా భావాన్ని పెంపొందించాలని చూస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని కోరుతూ బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్, జిల్లా నాయకులు రడం వెంకన్న, ఆర్ వెంకటాచారి, మైనార్టి మోర్చా జిల్లా నాయకుడు ఖాసిం, కార్యక్రమ కన్వీనర్ బోనగిరి ఉపేందర్, కో కన్వీనర్ సింగంశెట్టి మధుకర్, మండల నాయకులు బోగోజు నాగేశ్వరచారి, జమ్ముల గోపాల్ రెడ్డి, బచ్చు లక్ష్మీనారాయణ, మంగిశెట్టి నాగయ్య, శక్తికేంద్ర ఇన్చార్జి కొండపల్లి మహేందర్ రెడ్డి, గొట్టే వెంకన్న, చంద్రకళ, లత, బెజ్జం సురేష్, పలస రవి, ఎలబోయిన కరుణాకర్, ప్రభాకర్, బొల్లోజు వీరాచారి, కంచు సురేందర్, వెంకన్న, సోమరాజు, మూడు అశోక్, పోలేపల్లి సంపత్ రెడ్డి, జాటోత్ నరేష్, సుమన్ పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



మల్కాజిగిరి పల్లె వెలుగు మార్చి 29: మల్కాజిగిరి నియోజకవర్గం, మౌలాలి లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన రాజు, స్థానిక ముస్లిం పెద్దలు కమర్ భాయ్ కలిసి శనివారం నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథిగా మల్కాజిగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ గంగా జమున తెహజీబ్ లాగే హిందూ ముస్లిం భాయ్ భాయ్ అనే విధంగా హిందూ ముస్లిం ఇద్దరు కలి సినిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమం అందరికీ ఆదర్శంగా నిలిచింది అని అన్నారు.తెలంగాణ హిందూ సోదరులకు ఉగాది శుభాకాంక్షలు, ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, బీ కే శ్రీనివాస్, ఆర్ ఎస్ ఎస్ ముస్లిం మంచ్ సౌత్ ఇండియా అధ్యక్షులు సత్తార్ భాయ్ , కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు వినోద్ యాదవ్, మైనారిటీ నాయకులు ఫరీద్ భాయ్, షకీల్, ఫరూక్, ఖుద్దూస్, వెంకటేశ్వరరావు,క్రాంతి, దాస్, ఇస్త్రారీ, గడ్డం నరేష్ , మనీ, పాల్గొన్నారు.

# ఎస్పీ ఆఫీస్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు : జిల్లా ఎస్పీ రత్న



పుట్టపర్తి సత్యసాయి జిల్లా మార్చ్ 28 పల్లె వెలుగు ఉగాది రంజాన్ పండుగను పురస్కరించుకొని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ రత్న శనివారం తెలియజేశారు. సోమవారం యాస్పీ కార్యాలయంలో జరగవలసిన కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం సోమవారం సెలవు దినంగా ప్రకటించినందున ఈ కార్యక్రమాన్ని రద్దు చేశారు

y of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499